శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —రెగ్యులేషన్స్ మార్చాలన్నా, అమలు చేయాలన్నా ఏమి ఇబ్బంది ఉన్నది? మనం మాట్లాడుకొన్న తర్వాత అవసరంవస్తే చేద్దాము మొదట—యీ దాక్కున్న పరిస్థితులు అవసరం లేదు మీరు ఏస్టు స్టెప్‌గా అక్కడ అండర్ గ్రౌండులో ఉండి గందరగోళం చేస్తున్నటువంటి లెఫ్ట్ కమ్యూనిస్టులను కొంచెం ప్లెయిన్‌కు రమ్మనమనండి

శ్రీ టి నాగిరెడ్డి —వారువస్తే వారిపైన ఎన్ని కేసులైనా పెట్టవచ్చును వారిపైన ఎన్ని నిర్బంధాలైనా ప్రయోగించవచ్చును వారుమాత్రం బయటకు రావాలా ముందు మనం ఇద్దరంకూర్చుదాం, చర్చిద్దాము తర్వాత వారు బయటకు రావాలో లేదో ఆలోచిద్దాము

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అదీవంతు ఏమైనా—బాధ్యత మాది ఊరికే వారి గుడ్ ఫెయిత్ ఎంతవరకు ఉన్నది, బోనఫైడీస్ ఎంతవరకు ఉన్నది అని అన్నానే గాని నాకు తెలుసును—వారు ఏమి యాటిట్యూడ్ అవలంబించబోతారో, అందుకని మీరు ఏమి చేసినా, ఏమి చేయకపోయినా మా ధర్మము ఏమిటంటే—అక్కడి ప్రశాంత మైన పరిస్థితులు ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేయటము, అందుకు వెనువెంటనే ఒక ఉద్యోగిని నియమించాము ఆ గిరిజనులకు ఏదైతే అన్యాయం జరుగుతున్నదో దానిని ఆరికట్టటానికి తీసుకొనవలసిన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది అని నేను మనవి చేస్తున్నాను

oe TAKING AWAY OF BULLS IN PARKAL TALUK BY REVENUE OFFICIALS WITHOUT ISSUING ATTACHMENT NOTICES

శ్రీ సి జంగారెడ్డి —అధ్యక్ష, వరంగల్ జిల్లాలో పరకాల తాలూకాలో ప్రభుత్వం రెవిన్యూ అధికారులకు జీపులిచ్చి పది, ఎన్నెండు సంవత్సరాలనుండి నిద్ర పోయి గవర్నమెంట్ ఇచ్చిన అప్పును ఇపుడు ప్రత్యేకంగా వసూలు చేయటానికి పూనుకొంటున్నది అయితే అందుకు వారు అవలంభించే పద్ధతులలో చాలాలోపాలు ఉన్నవి వరంగల్ జిల్లాలో, పరకాల తాలూకాలో చిన్నకారు రైతులపైన జప్తు నోటీసు లివ్వటం, జబర్దస్తీగా బండ్లు, ఎడ్లు, జప్తు చేయటం, వారి వ్యవసాయ సామానులు తీసుకుపెచ్చి తహశీల్ కచేరిలో పెట్టటం జరుగుతున్నది రాయపర్తి గ్రామములో, సివార్ నరసక్కపల్లె గ్రామంలో అసలు బాకీఉన్నది చిట్టిరెడ్డి కేశవరెడ్డి గారైతే అతని కొడుకు ఎడ్లు జబర్దస్తీ గా తీసుకువచ్చినారు ఆ తండ్రి కొడుకు లిద్దరు వాలుగు సంవత్సరాల క్రితం సెపరేట్ అయినారు ఇపుడు మంత్రిగారు తనకు వచ్చిన

రిపోర్టునుబట్టి చాలు సెపరేట్ కారెక్టర్ అని చెప్పవచ్చును మీరు వచ్చి ఎంక్వయిరీచేస్తే చాలదని మొదటి ప్రాపర్టీనో, సెపరేట్ ప్రాపర్టీనో బయటపడుతుంది కాని, ఎల్లాగు అధికారులు బక్కా రైతుల గరీబు రైతుల ఎడ్లను జప్తు చేస్తున్నారు వారి ఎగ్జామినేషన్ లో లక్కావి లోన్సు వసూలు చేస్తున్నాయి అదే గ్రామంలో ఆక్కడి సర్పంచ్ దాకీ ఎన్నాడు పెద్ద పీరన్న బాకీ ఉన్నాడు ఇంకా ఐదుమంది రైతులు బాకీఉన్నారు ఆ ఐదుమంది రైతుల ఇండ్లు జప్తుచేయకుండా, ఆ ఒక్కరి ఎడ్లు జప్తుచేయటానికి కారణం ఏమిటి? వారికి ఎడ్లులేవు, భూములులేవు అని కారణం చెబుతారు కాని వారికి ఎడ్లు ఉన్నవి, భూములు ఉన్నవి వ్యవసాయ సామానులు ఉన్నవి బాకీ ఒకరు ఉంటే, వసూలు మరొకరివద్దనుండి చేస్తున్నారు రేపాల అనే గ్రామంలో ఎల్లంకి కేషయ్యగారు బాకీ ఉంటే, చాకలి లింగయ్య ఎడ్లు, బాయి వోదిరెడ్డి ఎడ్లు పీకు కొటుకుపెచ్చి బలవర్తీగా వారినుండి డబ్బు వసూలుచేశారు ఆ ఎడ్లను పోలీసు హేండోవర్ చేస్తే, అవి బ్రతకవు, మేత సరిగా పెటరు అని తలచి, వారు బాకీ లేనప్పటికీకూడా, తాము స్వయంగా డబ్బు కట్టి ఎడ్లు విడిపించుకొన్నారు పెద్ద దుబ్బాక అనే గ్రామంలో ఎక్సైజు బకాయిలు ఉన్నవని ఎడ్లు తీసుకుపోయారు. జప్తు నోటీసు ఇచ్చినపుడు డబ్బు కట్టారు ఇక మా ఎడ్లు విడిచిపెట్టమంటే—నీవు మల్లయ్యతో పొత్తుఉండి కాంట్రాక్టుచేసిన బాపతు డబ్బుబకాయి ఉంది, ఆ డబ్బు చెల్లిస్తేగాని ఇవ్వము—అని ఎడ్లు ఉంచుకొన్న ఉదంతం ఉంది రాయపర్తి గ్రామంలో జరిగిన సంఘటన—ఆ ఎడ్లు ఇపుడు రాయపర్తి పోలీసుహేండోవర్‌లో ఉన్నవి మొన్నటివరకు విడిచిపెట్టలేదు మంత్రిగారు అక్కడి అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారం చేసుకొని ఇచ్చే సమాధానం మాకు సంతృప్తికరంగా ఉండదు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను అక్కడకు పంపించి అది ఎంక్వయిరీచేసి యీ విధంగా వసూలుచేసే పద్ధతి మానుకొంటారని ఆశిస్తున్నాను

శ్రీ వి. బి రాజు —ప్రభుత్వం ఎపుడూ అధికారవర్గంనుండి వచ్చిన రిపోర్టు మీద ఆధారపడి చెబుతుందిగాని, డైరెక్టుగా మంత్రి పోయి ఎంక్వయిరీ చేయరుకదా, అధ్యక్ష, ఇది ఒక ఇండివిడ్యువల్ కేసు ఒక రైతు నరసక్కపల్లి రాయపర్తి విలేజ్‌లో 801 రూ 39 పై బాకీఉంటే ఆస్తికి ఎటాచ్‌మెంట్ చేసినారు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ వెళ్ళి రాజయ్య అనే వ్యక్తియొక్క పశువులను 21-2-68 తేదిన జప్తు చేశారు తర్వాత రాజయ్య కుమారుడు సంజీవరెడ్డి అనే ఆయన వెళ్ళి బలవంతంగా-బై బోర్స్-ఎడ్లను కొట్టుకు వెళ్ళారు సంజీవరెడ్డిమీద పోలీసు కేసు పెట్టబడింది ఇది జరిగిన విషయము 801 రూ 31 పై దాకీ ఇవ్వవలసినమాట నిజము రాజయ్య పశువులు జప్తు చేసినమాట నిజము సంజీవరెడ్డి వచ్చి బలవంతంగా తీసుకు పోయినమాట నిజం పోలీసులు కేసు పెట్టినమాట నిజము దీనిమీద యీ విధముగా రిపోర్టు వచ్చింది ఇందులో ప్రభుత్వం ఏమి చేయగలుగుతుంది? అయినా దాకీ ఉన్న వారివి కాదు ఆ ఎడ్లు, ఆ ఎడ్లు ఇంకొకరివి అని అంటున్నారు రాజయ్య కొడుకు సంజీవరెడ్డి రాజయ్య ఎడ్లు కాదు, సంజీవరెడ్డి ఎడ్లు ఇవి ఎవరి ఎడ్లు—తండ్రి ఎడ్లులా, కొడుకు ఎడ్లులా—అన్నది అక్కడి లోకల్ ఎవిడెన్స్‌కు చెందిన

Destruction of about 300 huts belonging to fishermen of Dummulupeta of Kakinada Municipality, due to fire accident

విషయము. ఇండిపెండ్యువల్ కేసుగురించి ఇక్కడ వస్తే—దీనికి ట్రంక్ కాలిఫోన్, టెలిగ్రామ్—ఎంత ఖర్చు అయినదో చూడండి

శ్రీ పి సుబ్బయ్య —Bulls ను attach చేయడానికి వీలులేదు

శ్రీ వి బి రాజు —Individual cases వస్తేయివి Collector కు చెప్పాలి దీనికంతా ఎంత ఖర్చు అవుతుంది? జబర్దస్తీ ఏమి ఉన్నది అక్రమమైన చర్య చేయలేదు attachment చేసినారు బలవంతంగా చేస్తే పోలీసులో case పెట్టినారు అంతేగాని అక్రమ చర్య ఏమి లేదు ఏదైనాగాని కలెక్టరుకు వ్రాసినాము ఈ విషయం కూడ సరిగా పరిశీలించవలసిందని కలెక్టరుగారికి తెలియపరిచినాము Individual case చూస్తాము

శ్రీ సి జంగారెడ్డి —రేపాక విషయం చెప్పాను

శ్రీ వి బి రాజు —రేపాక విషయంలో It is reported there was no attachment on 2nd February అని telegram పంపించినారు

శ్రీ సి జంగారెడ్డి —రేపాక వాళ్ళది ఏమి లేదు అని చెపుతున్నారు 12 వ తారీఖు నాడే attachment చేసి ఎడ్లు ముట్టినట్లుగా రసీదులు యిచ్చినారు

శ్రీ వి బి రాజు —ఏదైన నాకు వ్రాసి పంపించినట్లయితే నేను Collector కు enquiry చేయమని పంపిస్తాను

శ్రీ సి జంగారెడ్డి —Report ప్రకారం రాయపర్తి గ్రామం నిజమే మిగతా వాళ్ళది ఎందుకు attach చేయలేదు? దయచేసి మీరు వ్రాయండి వాళ్ళు వేరైపోయినారు తండ్రి బాకీ ఉంటే చిన్న కొడుకు ఎడ్లు కొట్టుకు వచ్చినారు పెద్ద కొడుకు ఎడ్లు కొట్టుకుపోలేదు Revenue Act ప్రకారంగా ఒక జత ఎడ్లు ఉంటే కూడ attach చేయడానికి వీలులేదు భూమి ఏదైన ఉంటే దానిని attach చేయాలి ఎడ్లు, బండ్లు జబర్దస్తీగా తీసుకువచ్చి ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని నేను మనవిచేస్తున్నాను

re Destruction of about 300 huts belonging to Fishermen of Dummulupeta of Kakinada Municipality, due to fire accident

Sri B Rama Sabhapathi —Sir, on 4th of this month about 300 dwellings being the abode of nearly 2000 fishermen, women and children in Dummulupeta of Kakinada Municipality are gutted destroying all the belongings nets and other implements of fishing of the entire fishermen families rendering them homeless and foodless bringing in immense misery to the hardworking poor fishermen families and for urgent humanitarian considerations the Government should render immediate help in food clothing housing and supply implements of fishing for the rehabilitation of the suffering victims of fire in Dummulupeta of Kakinada Municipality and order investigation into the cause of fire" అధ్యక్ష, మా మిత్రుడు సి వి. కె రావుగారు

నేను కలిసి యిచ్చాము అ ఁదరువాత వారికి telephone మీద కొంత నిపయుం ఁనాది తెలిసినదని చెప్పిపోయారు ఇట్టి దహనం కావడానికి కొంత suspicion ఁనాది ఉన్నట్టు, foul play mischief జరిగినట్లు కూడా వారికి తెలిసినది ఆ వార్త నాకు చెప్పిపోయారు దీనిని తీవ్రంగా investigate చేసి యిందులో guilty persons ఎవరో వారిని కఠిన శిక్షలు చేయాల్సిన అవసరం ఉన్నది Fishermen విషయం తమకు తెలుసు వాళ్లు వాల ెరుపేదలు. అటువంటి పరిస్థితులలో, ఒకవేళ floods వచ్చినా, దొంగలు పడినా కొంత ఆయినా ఆగిపోతుందిగాని దహనం అయింది అంటే ఆఖరకు చిల్లిగవ్వ కూడ లేకుండా కాలిపోతుంది ధ్వంసం ఆయిపోతుంది నిరాశ్రయులై వాళ్లు బైట పడిపోయినారు అటువంటి వారికి భోజనము, గుడ్డలు మిగతా వ్యవహారాలు అవసరమైన వస్తువులు, తగువైన సౌకర్యాలు ప్రభుత్వంవారు కలిగించారా ? కలిగించక పోతే వెంటనే కలిగించాలని మనవి చేసుకుంటూ ఈ సందర్భంలో యింకొకటి కూడ వారికి మనవిచేస్తున్నాను Distressed loans అనే ఒక పద్ధతి ఉన్నదని యిదివరకు మంత్రిగారు అసెంబ్లీలోనే చెప్పారు ఇటువంటి పరిస్థితులలో వాళ్ళ కుటుంబానికి వెంటనే కాళ్ళ పృత్తికి కొనసాగించుకోడానికి అవసరమైన వస్తువులు కొనుక్కోడానికి ప్రభుత్వం వారు ఎంతసాధ్యం అయితే అంత బుణాలను supply చేయడానికి అవకాశాలను కలిగించాలని కోరుతూ, దీనికి సరైన సమాధానం చెప్పాలనికోరుతున్నాను

శ్రీ వి బి రాజు —అధ్యక్ష. 3–3–68న నడిరాత్రి సమయంలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది దుమ్ములపేట in Kakinada Municipality report ను బట్టి 297 గుడిసెలు తగులబడి పోయినాయి చేపలు పట్టేవారివి 395 కుటుంబాలు, గుడిసెలు తగలబడిపోవడంవల్ల యిళ్లలేకుండా వారు యిబ్బంది పడుతున్నారు. 50 fishing nets were destroyed Fisheries department వారు చేపలుపట్టే వారికి ఎంతనష్టం కలిగిందని విచారణ జరుపుతున్నారు ఒక Relief Committee కూడ ఏర్పాటుచేయడం జరిగింది మునిసిపల్ చైర్మన్ అధ్యక్షతక్రింద 8 బస్తాలు బియ్యం వెంటనే వారికి పంపకంచేశారు Further relief in cash and kind by raising donation is being actually given తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు 100 కుటుంబాలకు, కుటుంబానికి 30 రూపాయల చొప్పున వెంటనే వారికి cash grant యిచ్చినారు ఈ అగ్నిప్రమాదం ఎట్లా కలిగింది అనే విషయం పరిశీలన జరిపితే యిది accidental fire అని అనుకుంటూ ఉన్నారు కాని గౌరవసభ్యులు దీనిలో ఏదో అనుమానం ఉన్నదని చెపుతున్నారు ఈ విషయం కలెక్టరు గారికి వ్రాస్తాము దీనిని క్షుణ్ణంగా enquiry చేయవలసిందని చెపుతాము No loss of human life or cattle is reported. ఇళ్లు కాలిపోవడం వల్ల మొత్తం 82 వేల రూపాయలు నష్టం జరిగింది అని మొట్టమొదట అంచనావేసి పంపించారు తరువాత యింకా యితర details సేకరించి సమగ్రమైన report పంపిస్తున్నాము అన్నారు. వారి report రాగానే ప్రభుత్వం యింకా ఏమైనా సహాయం చేయడానికి వీలుఉన్నదా అవసరం ఉన్నదా అని ఆలోచించి వెంటనే చర్య తీసుకుంటుంది.

శ్రీ వి. రత్నసభాపతి —Distressed loans ఓ పట చెప్పుతారా ?

Sri V B Raju —I am waiting for the Collector's detailed report on the matter

శ్రీ కె ప్రభాకరరావు —Fishermen villages లో యిటువంటి fire accidents frequent గా జరుగుతున్నాయి. కాబట్టి వారికి fire proof asbestos material supply చేస్తే బాగా ఉంటుంది ప్రస్తుతం తాటాకు యిళ్ళు వేసుకోవడం జరుగుతున్నది Summer లో బాగా dehydrated అవడంవల్ల అది easy గా fire catch చేయడానికి అవకాశం ఉంటుంది Fire catch అయింది అంటే మాత్రం అన్నీకూడ eradicate అయిపోతాయి, కాబట్టి ప్రభుత్వం ఆలోచించి roofing కు free గా asbestos material supply చేయడం మంచిదని మేము ఆలోచిస్తున్నాము ఇటువంటి 30 రూపాయలు ఎన్ని యిచ్చినప్పటికీ సంవత్సర సంపత్సరానికి ఖర్చు హెచ్చు అవుతుందిగాని తగ్గదు కాబట్టి ఒక్కసారి fire proof material supply చేసినట్లయితే state exchequer కు కూడ కొంత ఖర్చు తగ్గుతుందని నేను అనుకుంటున్నాను కాబట్టి ఈ విషయాలు ఆలోచించమని కోరుతున్నాను

శ్రీ వి బి రాజు —గౌరవసభ్యులు చేసిన సూచన చాల మంచి సూచన అది ప్రభుత్వ ఆలోచనలో కూడ ఉన్నది గాని capital investment ఎక్కువ ఉంటుంది ప్రతి యింటికి asbestos sheets supply చేయాలి అన్నట్లయితే యిన్ని యిళ్ళకు కావాలి అనేటట్లయితే ఎక్కువ capital investment ఉంటుంది Natural calamities కు ప్రభుత్వ అధికారులతో, సీనియర్ అధికారులలో కమిటి ఏర్పాటుచేసి floods గాని, fire గాని, drought గాని public సహకారం తీసుకొని యిటువంటివి జరగకుండా చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. కొద్ది రోజులలో దీనికి ఒక స్వరూపం రావచ్చు

GOVERNMENT BILL

The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968

The Minister for Co-operation (Sri K Vijaya Bhaskara Reddy) —I beg to move

' That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill 1968

Mr Deputy Speaker —Motion moved.

శ్రీ వి రత్నసభాపతి —అధ్యక్ష, ఈ బిల్లును సాంప్రదాయానికి వ్యతిరేకంగా మూవ్ చేస్తున్నారు ఇది బడ్జెటు సమావేశంలో రావడానికి వీలులేదు

Mr Deputy Speaker — It is only for leave to introduce the Bill

శ్రీ వి రత్నసభాపతి —వచ్చే సెషన్‌లో డిస్కషన్‌కు వస్తుందా ? ఇప్పుడే డిస్కషన్‌కు వస్తుందా ? Because I have got serious objections.

ఓన్లర్ డెప్యూటీ స్పీకర్ ,—ఈ సెషన్‌లో డిస్కషన్‌కు రాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఎప్పుడు డిస్కషన్‌కు వస్తుంది ? దీనిలో చాలా సీరియస్ విషయాలు వున్నవి

ri B Ratnasabhapathy --Very serious objections we are go ng to take

Mr Deputy Speaker – The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1968"

The motion was adopted.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1968-69 VOTING OF DEMANDS FOR GRANTS

Demand No XXIV–Industries (including hand looms) Rs 1,38,65,800/–

Demand No XLVI– Capital outlay on Industrial and Economic Deve opment including Andhra Pradesh Road Transport Corporation Rs 3,29,71,000/–

Dem nd No XIV– Commerce and Export Promotion Department, Weights and Measures, etc , Rs 98,19,400/–

శ్రీ బి వి గురుమూర్తి —అధ్యక్ష, పరిశ్రమల పద్దుపై జరిగిన చర్చలో 22 మంది గౌరవసభ్యులు మాట్లాడారు అనేక సలహాలు, విమర్శలు విపులంగా చేశారు. సాధారణంగా టోన్ ఆఫ్ ది క్రిటిసిజమ్ గమనిక చూసినట్లయితే–ఇది సంతృప్తికరంగా లేదు, లోపభూయిష్టంగా నడుస్తున్నది, పరిశ్రమలు సక్రమ పద్ధతిలో నడవడానికి ప్రయత్నాలు తీవ్రంగా జరగలేదు అనే మాట ఒకటి వచ్చింది కొందరు దానిపై తమ యొక్క అభిప్రాయం కూడా వెలిబుచ్చారు నాగిరెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్ర ఫారిన్ మెటీరియల్ డంప్ చేసే ప్లేస్‌గా తయారైందన్నారు ఇది నిజమేనా ? అని మనం ఆలోచిస్తే —డెవలపింగ్ ఎకానమీలో, డెవలపింగ్ స్టేట్స్ ఎక్కడయినా, యితర దేశాలయొక్క సహాయం లేకుండా తమయొక్క ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం సాధ్యంకాదు రష్యా కూడా ప్రథమదశలో యితర దేశాలనుంచి టెక్నీషియన్స్‌ను, ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించి, పెద్ద పెద్ద వేతనాలు యిచ్చి, వారి సహాయంతో తమయొక్క పరిశ్రమలను, తమయొక్క ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం జరిగింది చైనా కూడా అదే విధంగా చేసుకున్నది రష్యన్ టెక్నాలజిస్ట్సును నొహౌను పిలిపించుకుని వారి సహాయంతో ముందుకు వెళ్లడానికి ప్రయత్నించడం జరిగింది ఇండియా మొట్టమొదటి దశలో వున్నది పారిశ్రామికాభివృద్ధి దశలో వున్నది అటువంటప్పుడు, ఫారిన్ కాపిటల్‌ను పూర్తిగా నిషేధించడంగాని, టెక్నీషియన్స్‌ను పూర్తిగా రావద్దని చెప్పడంగాని సరియైన మాటకాదు వారి సహాయంతో మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నించడంలో తప్పు ఏమీలేదని మనవిజేస్తున్నాను అయితే వారు ఒక విషయం చెప్పారు అమెరికన్ కొలాబరేషన్ జరుగుతున్నదని, సరిగా జరగడంలేదనే విషయంగా చెప్పారు ఒక్క అమెరికన్, జపాన్‌యొక్క కొలాబరేషన్‌తోనేకాదు, అనేక దేశాల కొలాబరేషన్‌తో మనం యిక్కడ పరిశ్రమ

ను అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నించడం జరుగుతున్నది ఎవ్వన్ కొలాబరేషన్‌తో సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, జెక్ కొలాబరేషన్‌తో హెవీ ఎలక్ట్రికల్స్, యుగోస్లోవేకియా కొలాబరేషన్‌తో రబ్బర్ ఇండస్ట్రీ అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రయత్నం చేయడం జరిగింది ఏ దేశం నుండి సహకారం లభ్యమైనప్పటికీ, దానిని సంతోషంగా వినియోగించుకుని మన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలనే అదుర్దా ప్రభుత్వానికి వున్నది ఈ విషయాన్ని పెద్దలందరూ సహకార భావంతో ముందుకుపోవాలనే అభిప్రాయం అంగీకరిస్తున్నట్లు అంటిదే మొన్న జనవరి 26 న కొసిగిన్‌గారు, మన ప్రధానమంత్రి, ఉప ప్రధానమంత్రి గార్లతో మాట్లాడుతూ ఒక సలహా యిచ్చినట్లు పత్రికలలో తమరు చూసివుంటారు ఎకానమీ కల్ స్టెబిలిటీ పొలిటికల్ స్టెబిలిటీకి దోహదం చేస్తుందని వారు చెప్పినట్లుగా మనం విన్నాం అందుకనే, మన ఏకానమీని స్ట్రెంతెన్ చేయాలనే ఉద్దేశంలోనే, బహుశా, రష్యావారు మొన్న పదిడేల వాగన్స్‌కు ఆర్డర్ చేశారు ఇంకా కోట్ల రూపాయిలు ఖరీదుచేసే సరుకులను దిగుమతి చేసుకొనడానికిగాను ఒప్పందం చేసుకున్నట్లు కూడా మనం పేపర్స్‌ద్వారా తెలుసుకున్నాము ఎటోగారు పెచ్చిసాయ్‌డు లాడా వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా మీకు తెలుసు అందువలన, పెనుబడిన దేశాలు పరస్పర సహకారముతో తమ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలి తప్ప వేరే మార్గములేదు అందులో మనం ఇంకొక విధముగా ఆలోచించవలసిన అవసరము లేదని మనవిజేస్తున్నాను

రెండవది—బద్రీవిషాల్‌గారు కూడా ఒక ఎనాలసిస్ యిచ్చారు వారి ఎనాలసిస్‌తో డెస్‌పూట్ లేదు, కొంతవరకు వారు ఎనివిది శాతం ఎకానమీ, మనకు ఇండస్ట్రియల్ ఫీల్డ్ నుండి జనరల్ ఎకానమీకి పస్తున్నది అన్నారు నేను ఫిగర్సు చెరిపై చేశాను అది సరియైన మాటే, అయితే వారు బిర్లా మొదలైన ఇండియన్ మొనాపొలిస్ట్సుకు మొత్తం పదిలేశామని అన్నారు నాగిరెడ్డిగారు ఫారిన్ మొనాపొలిస్ట్స్ అంటే, బద్రివిషాల్‌గారు ఇండియన్ మొనాపొలిస్ట్స్ అన్నారు మన రాష్ట్రంలోని వారు కూడా ముందుకువచ్చి, పరిశ్రమలు పెట్టామంటే ఏ విధమైన ఆటంకమూ వుండదని, అన్ని రకాలైన సదుపాయాలూ, సహకారమూ యివ్వడం జరుగుతుందని మనవిజేస్తున్నాను వారు 'మనం కూర్చొని మాట్లాడదాం' అన్నారు చాలా సంతోషం వారు స్వేచ్ఛతో గలవారు పరిశ్రమలను అభివృద్ధి చేసుకొనడంలో వారు తోడ్పడవచ్చును పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలను కూర్చొని పరస్పరం మనం మాట్లాడుకోవచ్చునని మనవి జేస్తున్నాను

చివరిలో, సత్యనారాయణగారనుకుంటాను, అసలు ఈ ప్రభుత్వానికి ఇండస్ట్రియల్ మైండ్ లేదన్నారు ఒక్కసారి గనుక వారు ఇండస్ట్రియల్ ఏరియాకు వెళ్ళి చూస్తే అక్కడ ఎన్ని పరిశ్రమలు వున్నవో, ఎంత మంది వాటిలో పని చేస్తున్నారో తెలుస్తుంది కొన్ని పందల కోట్ల రూపాయలు వీటిలో పెచ్చించడం జరిగింది రెండున్నర లక్షల మంది ప్రజలు పని చేయడం జరుగుతున్నది. వారు, కేవలం విమర్శ చేయవలయుననే ఉద్దేశంతో ఆ విధంగా అన్నారని నేను అనుకోక తప్పదు ముఖ్యమంత్రిగారు తమ స్పీచ్‌లో వివరాలన్నీ యిచ్చారు. నేను

సమీక్షిస్తూ చెప్పాను ఆర్థికరంగంలో సంక్షోభం వున్నప్పటికిని, యితర ఆర్థిక యిబ్బందులు వున్నప్పటికిని, ఒక పైపై ప్రోగ్రెస్‌ను మెయిన్‌టెయిన్ చేయడానికి యీ రాష్ట్రం ప్రయత్నం చేసినది పారిశ్రామిక రంగంలో ఫలితాలు సంతృప్తికరంగానే లభించినవని మనవిజేస్తున్నాను వారు లాసెస్, లాసెస్ అన్నారు అది సరైనమాట కాదు అది లెక్కలవల్ల, మేము యిచ్చిన నోటు ఎల్లా స్పష్టమవుతుంది దాని గురించి తరువాత నేను ప్రస్తావిస్తాను ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి చేయడానికి, ఆర్థిక స్థోమతను పెంపొందించడానికీ ఏమి చర్యలు తీసుకుంది అనేమాట వస్తే—పెద్ద ట్రాక్స్ ఆఫ్ లాండ్ హైదరాబాదు చుట్టుముటు తీసుకోవడం జరిగింది పెద్ద పరిశ్రమలకు, సుధ్యతరగతి పరిశ్రమలకు అదే విధంగా విశాఖ పట్టణంలో కూడ పెద్ద లాండ్‌ను తీసుకోవడం జరిగింది, పెడ్డిమ్తున విజయవాడలో కూడ అదే విధంగా లార్జ్ ట్రాక్ ఆఫ్ లాండ్ తీసుకోబడింది ఆక్కడ ఆటోనగర్ ఫంక్షనల్ ఎస్టేటు ఎస్టాబిష్ చేయడానికి సంకల్పించాము చాలవరకు పని మరుకుగా సాగిపోతున్నది అంతేగాదు 18 ఇండస్ట్రియల్ ఎస్టేట్సు వున్నవి 15 అసిస్టెడ్ ప్రయివేట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ వున్నాయి రెండు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, మూడు రూరల్ ఇండస్ట్రీస్ ప్రాజెక్సు వున్నాయి ఒక కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేటు వున్నది ఇవన్నీ స్థాపించి—వాటికి బాటను, రోడ్సు, ఎలక్ట్రిసిటీ—ఇటు వంటి ఫెసిలిటీస్ యివ్వబడినాయి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో పెడ్డ్స్ సౌకర్యాలు కూడ యివ్వబడ్డాయి పరిశ్రమ సౌకర్యాలకు—ఇండస్ట్రియల్ ఫినాన్స్ కార్పొరేషను వున్నది ఆది చిన్న తరగతి పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేస్తుంది. పెద్ద తరగతి వాటికి యిస్తుంది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను వుంది వారు పెద్ద స్థాయిలో యూ క్వీటీ కాపిటల్ కంట్రిబ్యూట్ చేస్తారు, స్పాన్సర్ చేస్తారు, అండర్‌రైట్ చేస్తారు, ఈ విధంగా ఆ సంస్థ కూడ వ్యవహరిస్తున్నది. మొట్టమొదట అది కూడ లోన్సు యిచ్చే బద్ధిలి వుండె ఫినాన్స్ కార్పొరేషను యిస్తున్నప్పుడు యీ రెండు ఏజన్సీలు ఎందుకు యివ్వాలనే ప్రశ్నతో ఆ పని ఆపేసి రా మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషను - సుమారు 21 యిండస్ట్రియల్ యూనిట్స్‌నడపడం ఆ వ్యవస్థకు అప్పజెప్పి బడింది దానివల్ల కూడ సంతృప్తికరమైన ఫలితాలు వస్తున్నాయి ఇంతే కాదు, లోకనాధన్ కమిటి వారు చెక్కొ-ఎకనామిక్ రిపోర్టు యిచ్చారు అగ్రో ఇండస్ట్రీస్‌ను స్థాపన చేయాలని, రిసోర్స్‌బేస్డ్ ఇండస్ట్రీస్ రాష్ట్రంలో పెట్టితే దాగుంటుందనే ప్రాధాన్యమైన రికమెండేషనును ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని అగ్రో—ఇండస్ట్రియల్ కార్పొరేషను కూడ స్థాపించాలనే నిర్ణయం తీసుకుంది ముఖ్యమంత్రిగారు 60 లక్షలు మాత్రమే కాకుండా—రెండు కోట్ల వరకు కూడ మొట్టమొదటే పెంచాలి, పెద్దఎత్తున దానిపైని కొనసాగించాలనే వుద్దేశం వెలిబుచ్చారు కేవలం ట్రాక్టర్స్, మెషీన్సు మాత్రమే కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలి అనే వుద్దేశం కూడ వున్నది ఫుడ్ ప్రాసెసింగు-డిహైడ్రేట్ జేస్తే అంటే మనకు అగ్రికల్చరల్ ఎకానమీ వున్నది కనుక ఫ్రూట్స్‌కు సంబంధించి కానింగ్ ఇండస్ట్రీడెవలప్ చేయవచ్చు వీట్ వున్నది దానికి సంబంధించి కూడ చేయవచ్చు. దానిపైనే బాగా కేంద్రీకరించాలని లోకనాధన్ కమిటీ శిఫార్సు చేశారు అది దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతోంది.

ఫిషరీసుకు యానిమల్ హస్బాండరీకి సంబంధించిన సిఫార్సులు కూడ వున్నాయి అరిక లలాన్ని బట్టి – డబ్బు వుండే పరిస్థితులను దృష్టిలో వుంచుకొని వీలయినంత వరకు కేటాయించాలి. పరిశ్రమలు అభివృద్ధి చేయాలనే సంకల్పం తప్ప నిర్లక్ష్య భావంతో చూడాలి, నెగ్లెక్ట్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ కూడ లేదని మనవిచేస్తున్నాను. ఎక్స్‌పోర్ట్స్ కూడ అభివృద్ధి చేయాలని చెప్పారు దానిని గురించి మిత్రులు నారాయణరెడ్డిగారు చెబుతారు. ఇప్పుడు 45 కోట్ల వరకె మన ఎక్స్‌పోర్ట్స్ వున్నాయి. అది 90 కోట్ల వరకు పెరిగిడానికి అవకాశం వున్నది, 70–71 లో అని వారిచ్చిన రిపోర్టునుబట్టి వున్నది, మొట్టమొదట ఐదయిబట్టణాలలో నిరుద్యోగ నివారణ గురించి కొన్ని పథకాలు అమలు చేయబడుతున్నాయి ఇక్కడ పాలపట్టణంలో నిరుద్యోగం ఎక్కువ వున్నది దానిని గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నివరాలవారు చెప్పడం చేత అక్కడ ఒక పథకం అమలు చేయడం జరిగింది ఈనాడు కూడ చాల సంతృప్తికరంగా అది జరుగుతున్నది 843 మంది కి ఉద్యోగాలు యిస్తున్నారు 1632 మంది ట్రెయినింగు పొందుతున్నారు 2,474 మంది ఆస్కిము క్రింద లాభపడుతున్నారు, అందులో వికలరాళ్ళు ఎక్కువ సంఖ్యలో ఆ పథకాలలో–ఆ కేంద్రాలలో పని చేస్తున్నారు పోస్ట్ మాస్టర్–జనరల్‌తో మాట్లాడడం జరిగింది మొట్టమొదటి సారిగా—ఇదివరకు వారు యిచ్చినది—యీ సంవత్సరం 25 వేలవరకు వారు ఆర్డర్సు యిచ్చారు

(Mr Speaker in the Chair)

60 వేల రూపాయిలకు యింకా యిస్తామని వారు వాగ్దానం చేశారు ఆయితే, సౌత్ సెంట్రల్ రైల్వేవారు మాత్రం అంత సంతృప్తికరంగా చిన్న పరిశ్రమకు కూడ సహాయం చేయడం లేదు వారు మాట్లాడుతూ యినాలసిస్ యిస్తూ ఇండస్ట్రియల్ గ్రోత్ ఎందుకు పెంపొ యాక్సిలరేట్ కావడం లేదని, అనేక సలహాలిచ్చారు కాని ఒక్క విషయం మాత్రం మరచిపోయారు ఎక్స్‌పోర్టు సంగతి కూడ కొందరు చెప్పారు మార్కెటింగు గురించి ఎవరుకూడ ఆలోచించడం లేదు మార్కెటింగు ఫెసిలిటీస్ లేకపోతే ఉత్పత్తి అయిన వస్తువులను అమ్మడానికి సదుపాయాలు సమకూర్చుకోనంతవరకు, ఇండస్ట్రీస్ వచ్చినప్పటికీ, పొగిటషిను పెరిగినప్పటికీకూడ ఆమ్మకం కాకపోతే అది కుంటుపడుతుంది మన రాష్ట్రంలో రెండు–మూడు పెద్ద ఏజెన్సీస్ వున్నాయి ఒకటి, సౌత్ సెంట్రల్ రైల్వే. కనీసం 5 కోట్ల రూపాయలు అయినా ఇతర రాష్ట్రాల నుంచి వారి అవసరాల గురించి ఖరీదు చేస్తారని తెలియవస్తున్నది. పోస్ట్ మాస్టర్–జనరల్ వున్నారు మెడికల్ సర్వీసెస్ వున్నాయి కేంద్రానికి సంబంధించిన ఒక ఆఫీసు వున్నది వారు అన్ని చోట్లనుంచి కూడ తెప్పించుకుంటారు అయితే మన రాష్ట్రం నుండే తీవాలనే నిర్బంధం వారిపైన పెట్టడానికి సాధ్యం కాకుండా వున్నది మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఒక జి ఓ యిస్యూ చేశాము. ప్రొడ్యూసింగ్ యూనిట్స్–స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషను—గవర్నమెంటల్ యూనిట్స్—వాటిలో తయారయ్యే అన్ని వస్తువులను పర్చేసింగ్ ఆఫీసర్స్‌కు అందజేసే డిపార్టుమెంట్సు మాత్రం

ఎప్పనిసరిగా కొనిలీరాలి, అది అక్కడ దొరకకపోతేనే బయట వ్యాపార సంస్థల దగ్గర కొనాలి ఆస్సందువల్ల చాల సత్ఫలితాలు లభించాయని మనవిచేస్తున్నాను ఆంధ్ర ప్రదేశ్ స్మాల్ స్కేల్ డెవలప్మెంటు కార్పొరేషను ఫలితాలు చూచినట్లయితే యీ సంవత్సరం యాం సిపేట్ చేసినదాని ప్రకారం కొన్ని లక్షలు వస్తుంది, నష్టాలన్నీకూడ పోతాయని స్పష్టమవుతోంది ఇందులో 13 లక్షలని చెప్పారు కాని మార్చి వెరిఫై చేస్తే మేనేజింగు డైరెక్టరుగారు బహుశః అంత కాపోవచ్చు, కొన్నిటిలో ధరలు పడిపోయాయి అయిన్నప్పటికీ, మొట్టమొదటిసారిగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంటు కార్పొరేషను కొన్ని లక్షలు లాభం సంపాదించగలుగుతుందనే మాట చెప్పారు దానికి సెల్లింగ్ ఏజెంట్సు ఇదివరకు లేదుముందే పున్నారు ఈ సారి యింకా చిష్టం చేసి, 49 మందిని ఏర్పాటు చేయడం జరిగింది వారింతా ఆ 45 లక్షల సుమారు తయారయ్యే వస్తువులను ఆన్నిటినీకూడ ఆల్ ఇండియా మార్కెట్సుకో అమ్మడానికి ఇతర కేంద్రాల నుంచి వచ్చారు వారు విక్రయం చేస్తే వచ్చే సంవత్సరం నుంచి ఇంకా ఫలితాలు బాగుంటాయి, ఇంకా సంతృప్తికరంగా పుంటుందని చెప్పారు బాక్‌లాగ్ ఆఫ్ 17 టన్స్ ఆఫ్ సేల్ వచ్చేది వున్నది. అది ఇంత వరకు రాకుండా వున్నది ఇప్పుడు వుండే మానేజింగు డైరెక్టరుగారు సంప్రదించారు, అదికూడ వచ్చేటట్లుగా వున్నది మనం ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ బాగు చేయడానికి, కొంత రా మెటీరియల్ ఎక్కువ స్థాయిలో యివ్వడానికి వీలుంటుందనేమాట చెప్పారు అయితే ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు గురించి కూడ చెప్పవలసి వుంటుంది కొందరు మిత్రులు మనకు యీ ఖాదీబోర్డు—యీ లక్షరి ఎందుకు అని విమర్శ చేశారు కొందరికి luxury కావచ్చును, అది ఒక convention కావచ్చును It is a matter of opinion కాని అభివృద్ధి చెందాలని దానివల్ల పేద ప్రజానీకానికి ఉద్యోగాలు లభిస్తాయని నమ్మే వారిలో మేము ఒక్కరము ఆ సంస్థ ఏ విధంగా నడుస్తోంది అనే మాట తెలుసు కోవలసి ఉంది, క్రొత్తగా వచ్చిన chairman చాలా energetic youngman, వారు ఎన్నో చర్యలు తీసుకున్నారు దాని ఫలితంగా ఈ సంవత్సరం 10 నెలలు sales పోయిన సంవత్సరం వాటితో మాస్తే పోయిన సంవత్సరం 38 లక్షలు ఉంటే ఈ సంవత్సరం 55 లక్షలు ఉన్నది Blacklog-unsold cloth చాలావరకు clear off చేయగలిగారు, ఎన్ని కేసులున్నాయో మొత్తం కేటలాగు గౌరవసభ్యులు ఆడిగితే చూపించాను, ఎవరిపైన కూడా చర్య తీసుకోకుండా ఊరుకోలేదు, Follow up కూడా చాలా తీవ్రంగా తీసుకుంటున్నారు. ఖాదీబోర్డు నకు managerial assistance తప్ప డైరక్టర్లలోన్సు, గ్రాంట్సు కేంద్రం ఇస్తోంది, ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టరును పెట్టి బకాయిలు వసూలు చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరిగాయి, 1965-66 లో మాస్తే రు 51,62,871 లు, 1966-67 లో రు 62,64,000 లు, 1967-68 లో రు. 90,61,000 లు ఈ విధంగా బాగా సంతృప్తి కరంగానే సంస్థ పని చేస్తోంది ఇంకా కొన్ని ఆలోచనలు అధ్యక్షులవారికి ఉన్నాయి వారు ఎన్నో విధాలుగా staff ను contented గా పెట్టడానికి ప్రభుత్వోద్యోగులకు ఏ వేతనాలు ఇస్తున్నారో ఆ వేతనాలనే అక్కడ introduce చేసారు Disgruntled element ఉండకుండా ప్రేమ చేత అభిమానం చేత పని చేస్తున్నారు, రామగుండంలో ఒక township వస్తోంది

ఒక refugee colony, ఒక spinning mill వస్తోంది, ఎన్నో భారీ పరిశ్రమలు పెట్టడానికి వీలున్నది Handicrafts కూడా సక్రమంగానే జరుగుతున్నాయి, ఇక్కడ ఒక ఎంపోరియం బాగా నడిపిస్తోంది. ఢిల్లీలో కూడా ఒక handicrafts emporium స్థాపించడం జరిగింది నేను పోయినప్పుడు చూచాను రోజూ సుమారు 600 లు అమ్మే పద్ధతి అక్కడ ఏర్పడింది, దానివల్ల మన వద్ద ఉన్న handicrafts ఢిల్లీ మార్కెటులో ఢిల్లీ ప్రజలకు అందుబాటులో ఉండడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది Tool room ఒకటి United Nations Aid లో హైదరాబాదుకు ఇవ్వబడుతోంది 130 లక్షల బరీదు ఉంటుంది 70 లక్షలు యునైటెడ్ నేషన్స్ వాడు ఇస్తే 60 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది అటుగురు యునైటెడ్ నేషన్స్ experts ఇక్కడకు వస్తారు బలానగర్‌కు ఎదురుగా జే ఇన్‌డస్ట్రీస్ వారి నుండి 15 ఎకరాలు మాని తీసుకుని tool room equipment కు ఇవ్వాలని అనుకున్నాము ఈ మధ్యనే భాను ప్రకాశ్ సింగ్‌గారు వచ్చి అక్కడ అంతా బాగా ఉన్నదని అన్నారు. 130 లక్షలు విలువ చేసే tool room మనకు వస్తే ట్రయినింగ్ విషయంలోను, advisory services లోను standardised components విషయంలోను ఏ విధంగా చేయాలి, but of the industrial activity ఆక్కడ locate చేయబడుతుంది. అందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —కోట్లు ఎగగొట్టి 60 లక్షలు ఇస్తే సంతోషిస్తున్నాము, ఎంత అల్ప సంతోషులము

శ్రీ వి వి గురుమూర్తి —వారు విశాఖపట్నం స్టీలుప్లాంటును దృష్టిలో పెట్టుకొన వచ్చును కాని ఈ మధ్య బాగానే ఉన్నది, leather industry చాలా ముఖ్యమైనది, మాస్టర్ ప్లాన్ ఒకటి తయారు చేయాలని చెప్పారు నాయుడమ్మగారి అధ్యక్షతన ఒకటి తయారైనది అది సరిగ్గా అమలు చేయడం లేదు అన్నారు. ధనాభావంచేత చురుకుగా జరగడంలేదు కాని హైదరాబాదు టానరీస్‌కు sophisticated industry గా డెవలప్ చేయాలని ఉద్దేశం ఉంది, Industrial estates లో functional estates, large scale industries పేరుగా స్థానాలు ఏర్పాటు చేయాలని ఉద్దేసంతో విజయవాడలో ఆటోనగర్ ఏర్పాటు చేసాము హైదరాబాదు టానరీలను leather industry complex గా డెవలప్ చేయాలని ఉద్దేశం ఉంది యుగోస్లావియా collaboration తో మెషినరీ సాధించాలని ఉద్దేశం, మొన్ననే నన్ను కలిసిపోయారు ప్రాజెక్టు రిపోర్టు పంపుతాము అన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి రెడ్డిగారు వచ్చినపుడు కూడా చెప్పడం జరిగింది త్వరగా పూర్తి చేస్తే ఇన్‌డస్ట్రీ దాగుండడానికి అవకాశం ఉంది. మనదు తొమ్మిది కోట్ల విలువ గలిగిన hides and skins ఉన్నాయి, సక్రమంగా టానింగ్ జరగడంలేదు ప్రవేటు రంగంలో 15 లక్షల వరకు చేస్తున్నారు, హైదరాబాదు టానరీలను బాగా అభివృద్ధి చేస్తే ఎక్కువ మెషినరీ కలిసితే కోటి రూపాయిల వరకు పోదానికి సాధ్యం అవుతుంది ఆ విషయమై యుగోస్లావియా సభ్యుడితో మాట్లాడాను, వారు సహకరించడానికి ఒప్పుకున్నారు యుటిలిటి లెదర్ వర్క్సును ఈ మధ్య Small Scale Industries Development Corporation కు ఈ మధ్య ఇచ్చాము, ప్రభుత్వ పరంగా నడిపే పరిశ్రమలలో తయారయే వస్తువులను

ఉపయోగించడం గురించి ఇచ్చిన జి వో. ప్రకారంగా fire services, R T C వాళ్ళందరు దాని ద్వారా ఖరీదు చేస్తున్నారు. అది కూడా లాభ సాటిగా ఉన్నది టానరీలకు ఎక్కువ ప్రోవిజన్ చేయాలని అన్నారు డబ్బు లేనందువల్ల ఆ పని చురుగ్గా సాగడం లేదు లెదర్ ఇన్‌డస్ట్రీ ముఖ్యమైనది లెదర్ బోర్డు ఉన్నది వీలున్నంత వరకు సహాయం చేయాలనే ఉద్దేశమే తప్ప ప్రభుత్వానికి మరొకటి లేదు. అన్ని విధాలుగాను సౌకర్యాలు చేకూర్చాలని ఉన్నదని మనవిచేస్తున్నాను గోపాల కృష్ణయ్యగారు ఇప్పుడు మాట్లాడుతూ కొన్ని లక్షలు ఇచ్చారు, కోట్లు ఎగగొట్టారు అని చెప్పారు కేంద్ర రంగంలో ఎన్నో ప్రాజెక్టులు మనకు రావాలని పదే పదే చెప్పడం జరుగుతోంది. ముఖ్య మంత్రిగారు ఒక సూత్రాన్ని ప్రవేశ పెట్టారు, అది కేంద్ర ప్రభుత్వం వారు ఒప్పుకుంటే అసలు ఏ విధమైన విమర్శలు లేకుండా పోతాయని అనుకుంటాను Population basis మీద aid జరగాలని అప్పుడే regional imbalances పోతాయని చెప్పారు. దానిని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటే అందరికీ న్యాయం జరుగుతుంది. లేకపోతే సంపన్న రాష్ట్రాలకే తిరిగి సహాయం వస్తూంటుంది. Economic viability బాగుంటుంది కాబట్టి వారికే matching grants దొరుకుతూంటాయి అది సరియైనది కాదు కాబట్టి ఈ సూత్రాన్ని ఒప్పుకోవాలని అన్నారు వారు ఒప్పుకొనకపోయినా ఈ మధ్య కొంతవరకు సహాయం బాగానే చేస్తూ వచ్చారు. Central scetor కు సంబంధించి కొన్ని figures మనవిచేస్తాను. ఈ విధముగా టోటలు యిన్వెస్టిమెంటు సెంట్రలు ప్రాజెక్టుది యిన్వెస్టుమెంటు చెబుతూన్నాను లోస్సు చెప్పడం లేదు రిపబ్లిక్కు థోర్టి రెండున్నర కోట్లు యిచ్చిన మాట తమకు తెలుసును. మొత్తం దేశంలో సెంట్రలు గవర్నమెంటు యిన్వెస్టిమెంటు 2500 కోట్లలో 117 84 ఉంది అంటే అది కూడా తక్కువనే మాట ఒప్పుకుంటాము అయినా యిదివరకుకంటె యెక్కువ స్థాయిలో సహాయం లభ్యం అవుతోందనే మాట మనవి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —దీనిలో ఒరిస్సాలో, మహారాష్ట్రలో ఆ స్టేటులో ఉన్నటువంటి పెర్సానిలే అధికారంలో ఉంటే తప్పితే భూమి గాని యెలా చేయము అని చెప్పారు మన స్టేటులో ఉన్న పెర్సనల్‌లో టెక్నికలు పెర్సనల్‌లు గాని క్రింద ఉన్నవారుగాని యే పర్సంటేజీ ఆంధ్రులు ఉన్నారో చెప్పగలరా ?

శ్రీ బి వి గురుమూర్తి —ఆ లెక్కలు ముఖ్యమంత్రిగారు తెప్పించారు బహుశా ఆఖరులో చెబుతారు అది కూడా కొంత లేకూనా ఉంది ఏ విధముగా భర్తీ చేయాలని ఆలోచనలో ఉంది ఆ లెక్కలు వారు చెబుతారు పోతే ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ, విశాఖలో ఫిప్టు స్టీలు ప్లాంటు గురించి చెప్పారు ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ. చరిత్ర ప్రతి సంవత్సరం చూస్తున్నాము రెండు ప్రయివేటు రంగంలో అనుకున్నాము ఒకటి కోరమాండలు ఫ్యాక్టరీ వచ్చింది కొత్తగూడెం రాలేదు ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి నచ్చ చెప్పారు వారు ఎక్స్‌పర్టు టీము ఒకటి పంపారు ఫెర్టిలైజరు కార్పొరేషను ఆఫ్ ఇండియా పక్షాన కెమిస్టియన్ను వచ్చారు కోలు బేస్టు ఫెర్టిలైజరు ప్లాంటు రావాలి, వస్తే ఫీజబిలిటీ బాగుంది అనే మాట అనుకున్నారు Efforts are being made Sir, to pursue and get these in the public sector ప్రయివేటు రంగంలో కూడా యింకా ఒకరిద్దరు యింటరెస్టు చూపించినారు.

వారిని కూడా విశాఖలోకి తీసుకుని వెళ్లి డైరక్టరుగారు తదితరులు ప్రయత్నం చేసి పెట్టించాలని అనుకుంటున్నారు విశాఖలో స్టీలు ప్లాంటు అన్నారు అధ్యక్ష ఆ స్టీలు ప్లాంటు కావాలనే వాంఛ యిప్పటికి కూడా ఉంది. విరమించుకోలేదు అది యెప్పుడు మెటీరియలైజు అవుతుందో అది మాత్రం చెప్పడానికి సాధ్యం కాదు డెవెలప్మెంటు కార్పొరేషనువారు కూడా చురుకుగా పని సాగిస్తున్నారు Ball bearing factory Glass Project, Insulators, Electrical Motors, Power cables, Pig iron, Soda ash, Switch-gear, Agro and implements, Republic Forge ఇవన్నీ కూడా వారు కొన్ని డైరెక్టుగా నిర్వహిస్తున్నారు. కొన్ని సహాయం చేస్తున్నారు 79 మేజరు యిండస్ట్రీసును యిక్కడ స్థాపించడానికి తోడ్పడ్డారు. అధ్యక్ష 27 మేజరు యిండస్ట్రీసుకు వారు అప్పులు యిచ్చారు స్టేటు ఫైనాన్సు కార్పొరేషను కూడా 21 మేజరు గ్రూప్సుకు సహాయం చేశారు అది నేను యిచ్చిగుటుపంటి రిపోర్టులో కూడా ఉంది అయితే కోలీసు సంబంధించినంతవరకు కొన్ని పరిశ్రమలు కావాలని అన్నారు. కోల్ బేస్డ్ ఫెర్టిలైజరు యిండస్ట్రీస్, సింతరెక్కు గాస్ అవుటాఫ్ కోల్ ఎవెయిలబుల్ ఇది రీజియనలు రిసెర్చి లేబొరేటరీలో యెక్కువపరమెంటు బొతోంది పూర్తయిన తరువాత దాని గురించి యేమయినా ఆలోచనలు జరుపబడతాయి ఫారెస్టు బేస్డు యిండస్ట్రీస్‌లేవన్నారు లేకపోవడ మేమిటి 1 సిర్పూరు పేపరు మిల్సు ఉంది, 2 రాజమండ్రి పేపరు మిల్సు ఉంది, ఇంకొకటి బెగాస్‌తో న్యూసుప్రింటు తయారుచేయాలని లైసెన్సు యిచ్చి ఉన్నాము. కాని డీవాల్యూయేషను వల్ల తదితర కొన్ని కష్టాలవల్ల అది మెటీరియలైజ్ కాలేదు. స్టార్చిబోర్డు ఫ్యాక్టరీసు కొంతవరకు పని చేస్తున్నాయి అవికూడా ఫారెస్టు మెటీరియలు బేస్డు యిండస్ట్రీస్ అవన్నీకూడా ఉన్నాయి పోతే అన్నీ నష్టాలే జరుగుతున్నాయి, ఏదీకూడా సంతృప్తికరంగా లేదని వారన్నారు నేను యిచ్చినటువంటి రిపోర్టునుబట్టి నేను మనవిచేస్తున్నాను పవరు ఆల్కహాలు ఫ్యాక్టరీ యీ సంవత్సరం సంతృప్తికరంగా పనిచేసినది కొంత వారికి మొలాసెస్ దొరకనప్పటికి 6 లక్షల రూపాయలైనా లాభాన్ని సంపాదించడానికి అవకాశం ఉంది. అధ్యక్ష సీరానుక్కు ఫ్యాక్టరీ గూడూరులో 30 వేల రూపాయలు ఈ సంవత్సరం ఆదాయం రావడానికి వీలుందని ఆశించబడుతోంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పవరు ఆల్కహాలు ధర పెంచారా? పాత లెక్కప్రకారం యిస్తున్నారా? ఇదివరకు తాకట్టు అయినాము ఆ తాకట్టు అట్లానే ఉందా? ధర పెంచారా?

శ్రీ వి వి గురుమూర్తి —ఒకేధర. ధర రోజుకు యెక్కువ తక్కువ అనేది యేమీలేదు ప్లక్స్యూయేటు అయిన ధరలు యేమీలేదు క్వాంటిటీమాత్రం ఒక లక్షమాత్రం మనం ఉంచుకోవాలి మిగతాది సిరోన్కికి యివ్వాలని అగ్రిమెంటు పాతది ఉంది చీఫ్ జస్టిసు మహాజన్‌ను నియమించినాము, ఆయన అవార్డు యిచ్చినాడు అంతకుమించి సాధించడానికి సాధ్యము కాదు అయినా నెగోషియేషన్సువల్ల యెక్కువ తీసుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను ఇప్పుడే ఎక్సయిజు మంత్రిగారు చెబుతున్నారు, చాలా సంతోషం 2 లక్షలు ఉంచుకోవాలని అగ్రిమెంటు ప్రకారం ఉండె 5 లక్షలు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ సంవత్సరంనుండి 3

లక్షలు యెక్కువ యిండస్ట్రీస్‌కుగాని యితర రంగాలకుగాని ఉపయోగించుకోవడానికి సాధ్యమవుతుంది ఇదికూడా ఒక ఎడ్వాంటేజి అని మనవిచేస్తున్నాను హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సుకు 4 లక్షల రూపాయలు నికర లాభం యీ సంవత్సరం ఇచ్చింది నష్టం యేమైనా జరుగుతుంటే సింగరేణి కాలరీస్ కోల్‌కు డిమాండు లేనందువల్ల కాంపెటీషన్ ప్రయివేటు కంపెనీతో ఉండడంవల్ల అది జరుగుతున్నది అనుకున్నరీత్యా కోల్‌బేస్డ్ ఫెర్టిలైజరు ఎస్టే బాగా మనమే కన్‌స్యూము చేయడానికి వీలుంటుంది ధర్మలు స్టేషన్సు చాలవరకు కన్‌స్యూము చేస్తున్నారు చాలా స్టాక్సు నిలువ ఉన్నాయి మార్కెటింగు చేసేది ఒక పనిగా ఉంది, ఒక ప్రాబ్లంగా ఉంది నిజాం సుగర్ ఫ్యాక్టరీ 20–30 సంవత్సరాలనుంచి ఎని చేసినప్పటికి యెప్పుడూ నష్టం అనేది లేకుండా పోయిన సంవత్సరం నష్టం జరిగింది ఈ సంవత్సరం కనీసం ఒక కోటి రూపాయలు యెక్కువగా లాభం సంపాదించడానికి వీలుంది అని యిక్కడ పచ్చిన భోగట్టావల్ల స్పష్టం అవుతోంది నేను డెవలప్మెంటు కార్పోరేషనుగురించి మనవిచేశాను. సంతృప్తికరంగా అది పనిచేసినదనేటటువంటి మాటను మనవిచేశాను రిపబ్లిక్ పోర్జి ఎచ్చే నెలలో ప్రొడక్షను లోకిపోవచ్చును క్లీవెటిక్కు యూనిట్ ప్రాజెక్టు హైద్రాబాదుకు డిసక్లర్షనుకంపెనీది పాలిది ఉండె, ఆదికూడా వారు తీసుకుని నడుపుతు ఉన్నారు దానికికూడా మొత్తం కన్‌స్యూము చేయడానికి మనకు వస్తుంది గంగప్ప కేబిల్సు, కుమార్ కెమికల్సుయొక్క సహాయంవల్ల నడుపబడుతున్నది మానేజింగు డైరెక్టరు ఆటో యాన్సిలరీసుకు సంబంధించిన ప్రాజెక్టు తయారుచేశారు మేజరు ఇండస్ట్రీసు ఉన్నాయి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఉన్నాయి రెండింటికిమధ్య యాన్సిలరీస్ ఉండాలి పెద్దపెద్దమేజరు ఇండస్ట్రీసుకు కావలసినవి ఎన్నో ఇంటర్మీడియరీస్ ఉన్నాయి అవన్నీ బయటి రాష్ట్రాలనుంచి వస్తున్నాయి దానికి చేయాలి పింఛటిక్కు ప్రొడక్టు ఆక్కడ ఫార్మాక్యూటికల్సు కాంప్లెక్సు యేర్పాటుచేయాలి డ్రగ్ ఇండస్ట్రీస్‌కు సంబంధించినటువంటి, ఆటోమోబైలు సంబంధించి మనం విజయవాడలో పెట్టుకున్నాం లెదరు కాంప్లెక్సు యీ విధముగా ఫంక్షనలు ఎస్టేట్సును రాష్ట్రంలో మూడు యేర్పాటు చేసుకుని దానిద్వారా యాన్సిలరీసు పెట్టుకుని మేజరు యిండస్ట్రీసుకి కావలసిన వసతులను అవసరాలను అన్నిటిని తీర్చేటట్లుగా యాన్సిలరీసును డెవలప్ చేయాలని ఉద్దేశ్యము కార్పొరేషనువారికి ఉంది స్మాలుస్కేలు డెవలెప్మెంటు కార్పోరేషనుగురించి మొదలే మనవిచేశాను ఈ సంవత్సరం చాలా లాభదాయకంగా పని చేస్తున్నది వచ్చే సంవత్సరం యింకా యెక్కువ లాభాలు సంపాదించడానికి వీలుంది మైనింగు కార్పోరేషను 9 యూనిట్సు నడుపుతున్నది ఇప్పుడు లక్ష టన్నులు బరను ఓరుమైను చేస్తున్నది సిద్దాపురంలో అనే మాట చెప్పాను ఎక్స్‌పోర్టు కోటికిపైగా చేస్తున్నది క్రొత్తగా క్లేవాషింగుప్లాంటు ద్వారాతిరుమలలో స్థాపించింది క్వార్ట్జ్‌మైను అండ్ గ్లాసు సాండు మేకింగు యూనిటు నడపబడుతున్నదని నా రిపోర్టులో యిచ్చాను Handloom industry చాల ముఖ్యమైన ఇండస్ట్రీ దాన్నిగురించి ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకొనడము లేదు అంత సహాయము చేయడములేదు ఏరీతిన చేయాలో ఆ విధంగా సహాయము చేయడములెదు అనే మాట అన్నారు రిబేటును ఆపివేయడమువల్ల చాల నష్టము జరుగుతోందనే విమర్శ చాల లీవ్రముగా చేయడము జరిగింది రిబేటు ఇవ్వడానికి వీలులేని పరిస్థితులు వుండడముచేత 1–7–67 నుంచి

abeyance లో పెట్టడం జరిగింది అయితే కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తూ పోతున్నాము ఈ రిబేటు మొత్తము కెంద్రప్రభుత్వమునుంచి వస్తుంది కనుక out side the plan scheme లో పెట్టి ఇవ్వాలంటే వారు ఒప్పుకొనడము లేదు ప్రతి సంవత్సరము plan amounts తక్కువ అవుతూ వస్తున్నవికనుక కొంతవరకు రిబేటు ఆపివేయడం జరిగింది అయితే పూర్తిగా ఆపివేశారా ఏమాత్రము రిబేటు ఈ సంవత్సరము యివ్వలేదా అనే మాట కనక వస్తే అది సరికాదని నేను లెక్కలతో బుజువు చేస్తాను అనేక సందర్భాలలో రిబేటు అమలుచేయడం జరిగింది ఏవిధంగా సహాయపడినది మనవిచేస్తాను. Dasara at 10 paise per rupee rebate was given Handloom Week Celebrations from 3rd March to 10th March is there ఈ వారము పూర్తికావడానికి ఇంకా 20 రోజులు వుంది ఈ వారమువరకే 14 లక్షల రిబేటు ఇవ్వడము జరిగింది అంటే 1-10-67 నుంచి నిలిపివేసినప్పటికి 24 లక్షల 10 వేల రూపాయలు రిబేటు యిచ్చడం జరిగింది, అయితే మొత్తము రిబేటు 1-6-66 వరకు 66 లక్షల 20 వేలువుండె paid during 1967-68 27 34 లక్షలు బడ్జెటులో వుంది ఆ మొత్తము ఇవ్వడం జరిగింది 1 20 లక్షలు proposed diversion from savings Savings నుంచి కూడ ఇవ్వాలని అనుకొంటున్నాము 28 74 లక్షలు యిచ్చినట్లయితే ఈ సంవత్సరము మిగిలేది 37 16 లక్షలు ఈ సంవత్సరము 24 లక్షల 10 వేలు ఇచ్చామని యిప్పుడే చదివాను అది కలిపితే total claim 61 లక్ష 56 వేలు అవుతుంది అందులో next year provision 35 లక్షలు అయితే ఆ సంవత్సరము ఆఖరుకు 26 లక్షల 56 వేలు ఇవ్వవలసివస్తుంది కాబట్టి రిబేటు ఆసలు యివ్వడములేదు అనేమాట సరికాదు ధనాభావముచేతనేమి, యితర కారణాలవలననేమి మొత్తము amount ఇవ్వకున్నా 24 లక్షల 10 వేలు ఈ సంవత్సరము యివ్వడము జరిగిందని మనవిచేస్తున్నాను. Hawk yarn ఎక్కువ వాడుకలో వుంది. దానికి excise duty మినహాయించాలని చెబితే ప్రభుత్వము 3% నుంచి 2% కి తగ్గించడము జరిగింది Sales tax ఆసలు లేదు. Handloom weavers direct గా manufacturers నుంచి కొనుక్కొన్నట్లయితే ఆసలు sales tax లేదు. బజారులో తీసుకొనడానికి 3% నుంచి 2% కి reduce చేయడము జరిగింది. ప్రభుత్వము ఏమీ సహాయము చేయలేదనే విమర్శ వచ్చినది ప్రభుత్వ డిపార్టుమెంట్సు అవసరాలు ఏవైతే వున్నవో వాటిని తీర్చడానికి 80% Apex Weavers Society నుంచి handloom cloth తీసుకోవాలని నిర్ణయము చేయబడినది దానిపల్ల సుమారు 7, 8 లక్షల రూపాయల handloom cloth ఆ సొసైటీ నుంచి తీసుకొనడం జరుగుతోంది Dyes and Chemicals worth about 24 lakhs have been alloted to weavers. ఆ allotment కూడ జరిగింది ప్రభుత్వము గారంటీ ఇవ్వడము చేత concessional rate పైన Reserve Bank సుమారు కోటి రూపాయలు వారికి అప్పు ఇవ్వడము జరిగింది Excise duty మినహాయింపు కూడ ఏవిధంగా జరిగినదీ పత్రికలలో చూసే వుంటారు ముఖ్యమంత్రిగారికి ఈ పరిశ్రమను ప్రత్యేకముగా పోషించాలని వున్నది మీద ప్రజలు ఎందరో ఇందులో పనిచేసేవారున్నారు వారికి సహాయకారిగా వుండాలనే దృక్పథము తప్ప ప్రభుత్వానికి వేరే ఏమీ ఉద్దేశ్యము లేదు ఈ మధ్య బెంగుళూరులో జరిగిన

సమావేశానికి మన ముఖ్యమంత్రిగారు హాజరయినారు నిజలింగప్పగారు హాజరయినారు. ఇతర రాష్ట్రాలనుంచి పెద్దలు వచ్చారు 40 కౌంట్సుకి తక్కువవున్న వస్త్రాలమీద excise duty మినహాయించాలని ముఖ్యమంత్రిగారు తీసుకొన్న initiative వల్లనే అది సాధ్యమయినదని మనవి చేస్తున్నాను Cooperative spinning mills లో కావలసిన block loans లేవు సహాయము చేయాలని చెప్పడము జరిగింది కనీసము ఈ సంవత్సరము ఒక spinning mill కి అయినా సహాయపడండని, మిగిలిన రెండింటికి వచ్చే సంవత్సరము ఇవ్వండని 3 spinning mills మన రాష్ట్రములో పైకి రాకుండా వున్నవనే మాట చెబితే వారు సానుభూతిగా విన్నారని తెలుస్తున్నది Imported cotton లో premium వున్నది దానిని handloom sector కి ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు అక్కడ చెప్పారు అదికూడ వారి పరిశీలనలో వుంది ఎప్పుడైతే 40 కౌంట్సుకు తక్కువవున్న వస్త్రాలమీద excise duty మినహాయించారో మిగతా విషయాలు కూడ సానుభూతితో పరిశీలిస్తారనే ఆశ వుంది మిత్రులు కోటయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శించారు నా పైన చార్జెస్ పెట్టారు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ 'ఆర్థము చేసుకొని common-sense కూడ ఈ ప్రభుత్వానికి లేకుండా ఏదో చేస్తున్నామని అనుకొంటున్నారు'' అన్నారు అధ్యక్ష, ప్రజాస్వామ్యములో పొరపాట్లు వుంటాయి పార్టీలు ఏ విధంగా వ్యవహరించాలో, ఏ బాధ్యతతో ఏ క్రమశిక్షణతో వ్యవహరించాలో పెద్దలైన వారికి ముఖ్యముగా కోటయ్యగారికి తెలిసి వుంటుందనుకొంటాను Kotaiahgaru is a sen or member of the Congress party అని పత్రికలలో వచ్చినది అది నిజము కూడ. అటువంటి బాధ్యతారహితముగా విషయాలు తెలుసుకోకుండా, ప్రభుత్వాన్ని నిందించడమేకాకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం సమంజసముకాదని నేనుమనవిచేసినప్పు వారు ''నేను తప్పనిసరిగా prove చేస్తాను మీరు ముఖ్యమంత్రిగారికి files చూపించాలి దీనికి సంబంధించినవి'' అనే మాట అన్నారు. నేను ఒప్పుకొన్నాను. వెంటనే సమాధానము చెప్పాలి అంటే అప్పుడు చైర్‌లో నాయక్‌గారు వున్నారు ''మీరు వినండి ఇప్పుడే చెప్పవద్దు ఆఖరున సమాధానము చెప్పండి'' అన్నారు Merits of the case పోకుండా వెంటనే files తీసుకుని వెళ్ళి ముఖ్యమంత్రిగారికి యిచ్చాను. వారి పర్యవేక్షణలో వున్నవి వారి ఆధీనములో వున్నవి. వారు ఏ విధంగా ఆలోచించి సమాధానము చెబుతారో వారే చేస్తారు ఒక పెంబరు ప్రభుత్వ పక్షానికి చెంది వుండి పార్టీ వుండగా, పార్టీ నాయకుడు వుండగా on the floor of the House తెలుసుకోక అన్నారా ఆవేశముతో అన్నారా, ఉక్రోషముతో అన్నారా ఎందుకు అన్నారో నాకు తెలియడము లేదు. ఆయితే నేను ఆలోచించాను personal గా ఏమి వుంది అని. Power looms గురించి నాకు, కొండా లక్ష్మణ్ గారికి difference of opinion వచ్చింది ఒక చోట అని వారు power looms గురించి మాట్లాడుతూ ఈ మంత్రిగారికి capitalists పైననే అభిమానము వుంది Power looms పైన అభిమానము వుంది అన్నారు. అశోక మెహతా కమిటీ వారు 4 వ ప్రణాళికలో మన దేశములో లక్ష పవరులూమ్స్ ప్రవేశ పెట్టాలని అన్నారు. అందులో మన రాష్ట్రానికి

12,400 ప్రవేశపెట్టాలని allocate చేశారు. In principle ఒప్పుకొన్నాము కాని cooperative sector కి అప్పగించాలనేది కాబినెట్ నిర్ణయము అని మనవి చేస్తున్నాను ఈ నిర్ణయము నేను తీసుకొన్నది కాదు లేకపోతే surrender చేసుకోవలసి వస్తుంది అయినా ఈ రోజువరకు cold storage లో వున్నది కాని దానిని ప్రవేశపెట్టి, వున్న వీవర్సును displace చేయాలనే ఉద్దేశ్యము లేదు హైకో వారునన్ను తీసుకుని వెళ్ళారు వారికి చెప్పాను. వారు కూడ ఆంధ్ర ఎపెక్స్ సొసైటీతో సమానముగా రావాలని చెప్పాను Apex Society కి కోటి రూపాయలకు పైగా రిజర్వ్ బ్యాంకు అప్పు ఇస్తున్నది కాబట్టి హైకో వారు కూడ కట్టుదిట్టముగా నడపాలని చెబితే అక్కడ వున్న శ్రీరాములు చాల ఎట్టుదలతో పనిచేస్తూ ఇదివరకు 60 బ్రాంచీలు వుంటే ఇంకొక 15 ఎక్కువ చేసి 75 బ్రాంచీల వరకు చేశారు నేను 5 రోజులు వరసగా handloom కొంకు campaign చేశాను వారు చెప్పారు పత్రికలలో ఆ విధంగా వచ్చింది Agriculture labour తరువాత handloom weavers సంఖ్య మన రాష్ట్రములో పెద్ద సంఖ్యగా వుండనే మాట ఒప్పుకోకి తప్పదు వారి మంచి గురించి, వారి క్షేమం గురించి ఆలోచించే దృష్టి తప్ప వారిని దెబ్బ తీయాలి, వారు ఆర్థికంగా చెడిపోవాలి అని లేదు ప్రత్యామ్నాయంగా వారికి ఉద్యోగాలు లభించేవరకు వారిని డిస్‌ప్లేస్ చేయాలనే ఉద్దేశం లేదు టర్నోవర్ ఇంచుమించు ఇదివరకు 5 కోట్లు వుంటే ఈ రోజు పదికోట్ల వరకు పోయిందంటే ఏ విధంగా పోయింది? ఎవరి సహాయం లేకుండా ప్రభుత్వ నిర్లక్ష్య దృష్టితో వుంటేనే పోయిందా? ప్రభుత్వం వారిని చిన్న చూపు చూడటంవల్లనేనా? అన్ని విధాలా సహాయపడుతున్నామంటున్నాను ఇన్‌క్లియర్ కాన్‌షస్ ప్రభుత్వం చేసింది కాని ఇంకా వేరే కాదని చెబుతున్నాను ఆ డిమైర్స్ అన్నీ పయిల్‌లో వున్నాయి ముఖ్యమంత్రిగారు పరిశీలిస్తున్నారు వారే దానికి సమాధానం చెప్పగలరు అయితే అది నిజమే అయితే నేను మంత్రిగా వుండటానికి వీలులేదని అన్నారు నేను ఆ మాట ఒప్పుకొంటున్నాను. ఏ మాత్రం దురుద్దేశంతోనైనా, తిల్మషంతోనైనా నేను ఏదైనా నిర్ణయం తీసుకొని వుంటే నిజంగా నేను మంత్రిగా వుండటానికి నాకు అర్హత లేదు వుండకూడదు కాని అది నిజంగాకపోతే వారు ఏమి చేస్తారో ఆలోచించాలి I seek your protection Otherwise, charges can be alleged against each other That should not be done Sir కంటెంప్ట్ ఆఫ్ కోర్టు అని వుంది వేరేచోట్ల ఇంకోటి వుంది ఇక్కడ ఏమి చెప్పినా, let us have a healthy discussion

శ్రీ ప్రగడ కోటయ్య ---చేనేత పరిశ్రమను రక్షించాలనే వాదాన్ని మంత్రిగారు బలపరుస్తూ చేమగ్గాలను భక్షించే పవర్ మగ్గాలను తీసుకువచ్చి రుద్దటం చేనేత పరిశ్రమను సంరక్షించడం అవుతుందా? యుక్తివాదంతో ఆమాయకులైన వారిని నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తున్నారని సరాసరి చెబుతున్నాను ఆర్టీసిల్క్ డిస్ట్రిబ్యూషన్ వ్యవహారం లోపాలు జరుగుతున్నాయనే అభిప్రాయం నాకు వున్నది అవన్నీ నిన్న నా ప్రసంగంలో స్పష్టంగా చెప్పాను వాటిని ముఖ్యమంత్రిగారిని పరిశీలన చేయమనండి ఎవరెవరికి ఇచ్చారో ఆ పేర్లు చెబితే వారు జెన్యూన్ కన్‌స్యూమర్స్ అవునో కాదో దానంతట అదే తేలిపోతుంది.

శ్రీ బి రత్నసభాపతి —ప్రగడ కోటయ్యగారు చేసిన ఎలిగేషన్ చాలా సీరియస్ అయినవి ప్రత్యేకించి కడప జిల్లాలో జరుగుతున్న వ్యవహారం గురించి వారు చెప్పారు ఆ విషయాలు చాలా పరకు మాకు తెలుసు ఏ రోజు ఆంధ్ర దేశంలో ఆర్ట్ సిల్క్ అడుగు పెట్టిందో ఆ రోజు నుండి గ్రోత్ ఆఫ్ ఎసోసియేషన్స్ కడప జిల్లాలో వచ్చినవి నిజమే వారు నిన్న వాటి గురించి వివరముగా చెప్పారు వారు చేసిన ఎలిగేషన్స్‌కు మంత్రిగారు ప్రతి ఒక్కదానికి రిప్లయి ఇస్తే బాగుంటుంది ఆ ఫయిల్స్ మాకు అందజేస్తే మాకు ఇంకా క్లియర్‌గా అర్థం అవుతుంది

శ్రీ బి వి గురుమూర్తి —ప్రభుత్వ ఫయిల్స్ అందరికి ఇవ్వటం సాధ్యం కాదు ముఖ్యమంత్రిగారికి నన్ను అవగతుండా ఫయిల్స్ తెప్పించుకొని చూసే అధికారం వుంది ఏవైనా కంప్లయింట్స్ వుంటే వారికి ఇవ్వండి ఎవరెవరిని కన్సల్ట్ చేయాలనేది వారికి వదిలిపెట్టండి ఎవరైతే బ్లాక్‌లిస్ట్ అయివున్నారో వారికి మాత్రం ఒక్కటీ ఇవ్వలేదు. పోలీస్ ఎంక్వయిరిలో వున్నవారికి ఇవ్వలేదు ఎలిజిబిలిటి ఎన్‌టైటిల్‌మెంట్ వున్నవారికి

శ్రీ ప్రగడ కోటయ్య —బ్లాక్‌లిస్ట్‌లో వున్నారా లేరా అనేది కాదు జెన్యూన్ కన్‌స్యూమర్స్ ఆఫ్ ఆర్ట్ సిల్క్ కాని వారికి కడపలో 26 మందికి కరీంనగర్‌లో 52 మందికి ఆంధ్రదేశంలో 20 జిల్లాలో 5 లక్షల మగ్గాలు విస్తృతంగా పరచబడి వున్నాయి

Sri K Brahmananda Reddy —I will answer, Sir

మిస్టర్ స్పీకర్ —''కోటయ్యగారూ, మొన్న మీరు మాట్లాడుతూ చాలా సీరియస్ ఎలిగేషన్స్ చేశారు కడపలో 22 మంది దొంగలకు, కరీంనగర్‌లో 52 మంది దొంగలకు ఏదో ఇచ్చారట '' మీరు వాడిన పదాలనే నేను చెబుతున్నాను You have made very serious allegations against the Minister వారికి సమాధానం చెప్పుకొనే అవకాశం ఇవ్వండి మధ్యలో అడ్డు తగిలితే ఎట్లా ?

శ్రీ ప్రగడ కోటయ్య —వారు ఆస్తి విషయం చెప్పినప్పుడు మధ్యలో చెబితేనే ఉపయోగంగా వుంటుంది అందుకే చెప్పాను తప్ప వారిని అభ్యంతర పెట్టాలని నా ఉద్దేశం కాదు.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పిన తరువాత అడగండి. మీరు మినిష్టరుపైన గాని, మెంబర్‌పైన కాని, ప్రభుత్వంపైన కాని ఒకటి రెండు మూడు అని ఎలిగేషన్ చేస్తే దానిగురించి ముఖ్యమంత్రిగారు కాని, ప్రివిలేజెస్ కమిటి కాని ఎంక్వయిరి చేయవచ్చు వైల్డ్ ఎలిగేషన్స్ చేసి హైకోర్టు జడ్జినో సుప్రింకోర్టు జడ్జినో ఎప్పాయింట్ చేయమంటే దానికి లిమిట్ వున్నదా ? When you make allegations, make some definite and specific allegations ఎవరు దొంగలు, ఎవరు దొంగలు కారు ? సొసైటీలో అంతా పెరఫెక్ట్‌గా వుండని మనం ఒప్పుకొంటున్నామా ? ఆంధ్రదేశంలో లేదా భారతదేశంలో అంతా సక్రమంగా జరుగుతున్నాయా ? సొసైటీల్లో దొంగలూ వున్నారు, మంచివారూ వున్నారు

శ్రీ బి వి గురుమూర్తి — రత్నసభాపతిగారు మాట్లాడుతూ ఏవో ఎసోసియేషన్స్ వచ్చాయన్నారు ఏది వచ్చినా డిపార్టుమెంటులో ఏదీ వున్నదో ఆ భోగట్టా

బట్టి చేయటమేకాని ఒక ఎసోసియేషన్ కాని, ఇండివిడ్యువల్స్ పెట్టుకొని చేయడంకాదు ఒక ప్రిన్సిపల్‌పైన చేయడం జరిగింది 16 లక్షలు కేటాయిస్తే స్మాల్ స్కేల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 6 లక్షలు పెడితే ఎవరికైతే ఎలాట్ చేశామో వారు ఇప్పటికి లక్ష రూపాయలకంటె ఎక్కువ తీసుకోలేదు నాలుగున్నర లక్షలకు పైన ఎవైలబుల్‌గా వుంది మేనేజింగ్ డైరెక్టరు మొన్న వచ్చి ఎవరూ లిఫ్ట్ చేయడంలేదు సర్, ఓపెన్ మార్కెట్‌లో అమ్మాలా అంటే మల్లీ ఎస్ టి సి ని అడగాలయ్యా అన్నాము వైట్ మార్కెట్‌లో పోవడంలేదు బ్లాక్ మార్కెట్‌లో అమ్మే కమ్మోడిటి కాదు నాలుగున్నర లక్షల పర్చేసు వుంది ఎవెక్స్ సొసైటీలు తీసుకోలేదు, ఇవి కూడా లెక్కలు వున్నాయి

ఇటపోతే రెండవభాగం గురించి ఆర్డర్ షేరన్నారు, సత్ఫలితాలు వచ్చాయా, ఏమైనది ? అది ఆసిడేషారని అన్నారు ఎందుకు ఆపడం జరిగింది, అందుపల్ల ప్రభుత్వానికి కాని, స్పిన్నింగ్ మిల్స్‌కు కాని లాభం వున్నదా నష్టం వున్నదా అనే వాటి కన్నిటికి లెక్కలు వున్నాయి, వాటిని చూసుకోవచ్చు అయితే ఇంత అనుభవం కలవారు, ఇంత బాధ్యత గలవారు ఈ విధంగా ఇర్రాటిక్‌గా మాట్లాడటం ఎందుకో నాకు అర్థం కావడంలేదు ఎవరు ఇండస్ట్రీస్ మినిష్టరుగా వున్నా వారిని తూలనాడటం మొదటినుండి వారికి సాంప్రదాయంగా వుంది అదే అలవాటులో చెప్పివుంటారు వారు అన్నారు, డైరెక్టరును 12 సార్లు మీరు పిలచి ప్రెషరైజ్ చేశారు, అని నేను డైరెక్టరును పిలచి నువ్వు ఎన్నిసార్లు వచ్చావు అని అడిగాను నా అంతట నేను ఒకసారి వచ్చాను, ఆఫీసర్స్ మీటింగుకు రెండుసార్లు వచ్చాను అన్నారు కన్సర్న్డ్ మినిష్టరు దగ్గరకు కన్సర్న్డ్ ఆఫీసర్ పోకపోతే ఎవరు పోతారు వారు అన్నారు, వారికి అట్లాగే చెప్పే అలవాటు వుంది అక్కడ స్పీచ్ ఇచ్చిన తరువాత నిన్ననే వచ్చారు, సి హెచ్ ఎన్ ఆంజనేయులు, భుంటసాల, కృష్ణాజిల్లా చైపిస్టుగా నువ్వు వేయాలి అంటూ నన్ను ప్రెషరైజ్ చేసి వెళ్లారు అని డైరెక్టరుగారు చెప్పారు

Sri Pragada Kotiah —I have not given any pressure You (to the Minister) have to withdraw that

Sri B V Gurumurthy — That is what I was told, and it is in writing

Sri Pragada Kotiah — I have not given any pressure to any officer After all, I made a representation and it is up to the Director of Handlooms whether he can provide a job to a particular boy or not

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ గొడవలో మమ్ములనుకూడా ఇరికిస్తే ఎటా

Mr Speaker – M L A is generally in a different position. When he approaches a Minister as Member, whether it amounts to a representation or pressure is again a matter to be decided If a Government Party Member goes, it amounts to pressurization, if an Opposition Party Member goes, it amounts to representation (Laughter)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు చెప్పింది ఒప్పుకొన్నామండి ఆ contest లో మమ్ములను మాత్రం యిరికించవద్దండి.

Mr Speaker – Personally I feel that every Member of the Legislature, not only legislator but every representative of the public, has got a right to go and approach either Minister or any person in authority, if any injustice is being done, you can go and tell any officer that injustice is being done, please see that it is set right' The question of pressurization comes if you want a particular officer to do a thing against the rules, you are trying to bring some pressure upon that oficer-you want a favour I might also ask another thing I do not know where any democracy is free from all these things These are the evils of democracy, evils which obtain in a pepole's representative government

Sri K Brahamanda Reddy —Not evils of democracy, they are compulsions in democracy

శ్రీ పి సుబ్బారెడ్డి – అసలు ఎవరూ ఎక్కడికీ పోకుండా సక్రమంగా administration జరిగేదానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాము. They are neither compulsions nor evils

Mr Speaker —That is what we see Is there any country even including England, where democracy is free from all these things Party Governments naturally try to do something for their own party, even in America, everywhere in the world

శ్రీ బి వి గురుమూర్తి —అదేవిధంగా ఒక 8 రోజులక్రితం వారు కలిశారు

Sri K Brahamhanda Reddy —Our defect is, we are not able to do anything in the party, for the party That is our defect That is a Congress Party defect in the entire county, Sir

శ్రీ టి నాగిరెడ్డి — ఇది కొత్తదండి, మాకు తెలియదు He is trying to put certain things into record

Mr Speaker —They (the Congress) say they are not capable of finding their own defects also (Laughter) That is why they want to make everything public and then correct themselves if possible (To Mr B V Gurumurthi) Better you don't refer to all these things

Sri B V Gurumurthi —I would like to know the provacations for him to say such things and also know what exactly is in his mind I do not want to say anythings more 10 రోజుల ప్రితం అందరు కలిశారు ఇ ప్పుడనే

Mr Speaker —Don't refer to all those things

శ్రీ బి వి గురుమూర్తి —బి రామమోహన రావు, B. Sc , నా దగ్గర చుట్టము. Junior chemist Synthetic Drugs లో ఎట్టయినా గాని నీవు పెట్టించాలి అని చెప్పారు నేను sincere గా చెప్పాను. అది అయిందో కాలేదో కాకపోతే ఏదైనా నామీద కోపము ఉన్నదేమో

Sri Pragada Kotaiah —It is not a crime on my part to make a request to the Industries Minister to use his influence, if there is anything for him to provide a job to an unemployed fellow It is not a crime on my part

Sri K Brahmananda Reddy –Whether it is crime or otherwise, let us put a stop to this . If there is anything, let us see

Sri Vavilala Gopalakrishnaiah — Now we have come to an interesting point

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —కోటయ్యగారు చెప్పేదే గౌరవ సభ్యులందరూ చెపుతూ ఉంటారు

శ్రీ టి నాగిరెడ్డి —పొడబాటండి ముఖ్యమంత్రిగారు అందరు అంటున్నారు "Generalగా అందరు" అంటే ఏమైనా అర్థము ఉన్నదేమోగాని, You must also make some exceptions

Sri B V Gurumurthi —There can always be some exceptions అధ్యక్ష, అయితే, వారు ఈ విధంగా wild allegation, అదే పార్టీ సభ్యుడు అయి ఉండి కూడ, ఈ విధంగా చేయడం, మరి ఇదేదైనా political frustrations తో నేను అనుకొంటే, నేను పోతే, ఆయనకు ఏదో వస్తుందా అని అనుకొంటే, అదేమీ సాధ్యం కాదు నేను పోయినాగాని ఆయనకు ఎస్తుందో రాదో అది దేవుడెరుగు

Sri Pragada Kotiah —Sir, I rise on a point of Order

Mr Speaker —No point of Order arises when there is breach of party discipline here in this House, A point of Order arises if something is done in violation of the Assembly Rules

Sri Pragada Kotiah —It is not a party forum. If you (to the Minister) have raised that issue in the party, I will submit my reply there Here he will have to speak as Minister and I am speaking as legislator

Sri B V Gurumurthi —Why should he use this forum for this ?

Mr Speaker —Both of you are correct

Sri Pragada Kotiah —You bring it before the party and I will speak

Sri B V Gurumurthi —You should have done it

Mr Speaker —You (to Sri Pragada Kotiah) have done one mistake and he (the Minister) is doing the same mistake again Any way, there is no point of order here, so far as this matter is concerned

శ్రీ ఎస్ వేమయ్య —Point of order మీదనే నేను చెప్పుతున్నానండి ఇప్పుడు ఒక విషయం అసెంబ్లీలోకి వచ్చిన తరువాత ఏ పార్టీ అయినా కూడా, అది పార్టీ సంబంధం, పార్టీని అడగండని చెప్పడం అంటే, అసెంబ్లీలోకి news వచ్చిన తరువాత అది అందరి సభ్యులకు సంబంధించింది అవుతుంది Publicకు సంబంధించింది అవుతుంది దానికి సరియైనటువంటి సంజాయిషీ చెప్పడం అవసరం కాదా ? అటువంటప్పుడు అది పార్టీ సమస్య, అక్కడే అడిగి తెలుసుకోవచ్చునని చెప్పడం బాగుంటుందా అని మీద్వారా అడుగుతున్నాను

శ్రీ టి సత్యనారాయణ :—మంత్రిగారు సమాధానం చెప్పుతూ, కోటయ్యగారు పదేపదే ఈ Houseను use చేసుకొంటున్నారు, allegations పెడుతున్నారు అంటే, కాంగ్రెసు సభ్యులు కాంగ్రెస్ మంత్రిగారి మీద allegations పెట్టకూడదు ఏమీ

అడగకూడదు అనా ' ఆ విధంగా ఓగతా సభ్యులు కూడా విమర్శించకుండా వారిని భయపెట్టడం కాదా అని నేను అడుగుతున్నాను

ఓన్లర్ స్పీకర్ .—ఏదో వాళ్ళ బాధలు వాళ్ళు ఎడుస్తుంటారు మీ కెందుకు

శ్రీ బి వి గురుమూర్తి — Road Transport Corporation గురించి మాట్లాడుతూ కొందరు సభ్యులు కొన్ని points చెప్పారు (1) Idle buses ఎక్కువగా ఉన్నాయి, బస్సులు పోతే ఒకే bunch లో పోతాయి, stages లో ఆంబడిపు, return on capital negligible, amenities సవ్యంగా లేవు అనేటటు ఏంటి మాట అన్నారు, అధ్యక్ష, లెక్కలను బట్టి చూస్తే స్పష్టమవుతుంది 29-2-68 తేదీన, latest figures అధ్యక్ష, 2091 buses డిపోలో ఉన్నాయి off the road 163, నేను 5 సంవత్సరాలు R T C మంత్రిగా కూడా ఉన్నాను ఎప్పుడూకూడా 60, 70 ఉంటూఉండెను. ఇప్పుడు 92 percent ఉన్నపుడే, comparative గా off the road చాలాతక్కువగా ఉన్నాయి, idle buses చాలాతక్కువగా ఉన్నాయి వాటి performance బాగా ఉన్నదని స్పష్టమవుతుంది. Depots managers వల్ల నష్టము, వాళ్ల employees ను చాలా హింసిస్తున్నారు ఆ depots ఉండకూడదనే మాట అన్నారు అది సరియైనది కాదు లెక్కలవల్ల, Depot Managers ను పెట్టి, Depot system introduce చేసిన తరువాత gross earnings కూడా పెరిగినాయి లెక్కలనుబట్టి చూస్తే 1961-65 లో gross earning లూ 1062-93, earnings per kilo meter 101-58 ఉంటుంది 1965-66 gross earnings 469-13 & 110-50 ఉంటుంది 1966-68 లో 1489-09 & 112-66 ఉంటుంది 1967-68 లో, 1.4.67 నుంచి 31-1-68 వరకే లెక్కలు వచ్చినాయి దానినిబట్టి 1359-23 & 116-62 వచ్చినట్లు తెలుస్తుంది. మరి దాన్ని బట్టి working of this corporation is much better, Sir.

శ్రీ వావిలాంగోపాల కృష్ణయ్య —వారు ఇచ్చిన లెక్కలు మహారాష్ట్రకు పోల్చిచూస్తే ;

శ్రీ బి. వి గురుమూర్తి --ఆధ్యక్ష, మిరి మనము ప్రతిదానికి పోల్చుకొంటూ ' ' చె

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —తప్పకుండాను

శ్రీ బి వి. గురుమూర్తి .—పోల్చుకోవచ్చు, దానికేమి ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ---వాళ్లకు, మనకు తేడా ఉన్నదల్లా వాళ్ళు ఏమైనా 1/3 లో ఉన్నారు మనము ఇంకా advance లో ఉన్నాము. 2/3 advance లో ఉన్నాము

శ్రీ బి వి గురుమూర్తి —అన్నీ ఒకేసారి జరగడం సాధ్యం కాదు. అధ్యక్ష, ఒక స్థాయినుండి మనము ముందుకు పోతున్నామా, వెనుకకు పోతున్నామా, సరియైన దశలో నడుస్తున్నామా లేదా అని చూస్తు, R T C కూడా carnings point of view లో చూచినా, వేరే విధంగా చూచినా, R.T C. చాలా సక్రమంగా

నడుస్తున్నది డిపోసిస్టడ్‌వల్ల ఎక్కువ ఎఫిషియన్సీ వచ్చింది. అది లాభ సాటిగా ఉన్నది కొందరు ఓట్రులు యివన్నీ ఆక్షన్ వేస్తే డబ్బు పెస్తానని చెప్పినాయి అయితే ఒక పోలీసు స్టేషన్, సబ్‌ఇన్స్‌పెక్టరును ఆక్షన్‌చేస్తే ఎంత డబ్బురావచ్చును కనుక అది మంచిది కాదు వీటిలో 16 వేలు పనిచేసేవాళ్ళు ఉన్నారు హ్యూమన్ ఫ్యాక్టైమ్స్, సోషల్ ఫ్యాక్టర్స్ ఉన్నాని ఎక్కువ ప్రజోపయోగంగా ఉండుటకు వేషనలైజేషన్‌చేయుట జరిగింది ఇది ఇంకా చక్కగా, వేగిష్టంగా నడిపించాలని ఉన్నది ఓట్ర్ల సలహాలు దృష్టిలో ఉంచుకొని యింకా మోర్ ఎఫిషియంట్‌గా నడిపించుటకు సిద్ధముగా ఉన్నామని మనవిచేస్తున్నాను

శ్రీ కె. వి నారాయణరెడ్డి —అధ్యక్షా, వాణిజ్యానికి సంబంధించి, ఎగుమతులను సంబంధించి విషయాలన్నీ యీ డిమాండును ప్రవేశపెట్టినప్పుడు గౌరవ సభ్యులకు అందజేసినాను ఇది మన దేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించినది కాబట్టి కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను ఈ దేశంలో ఒక విచిత్రమైన ఆర్థిక సంక్షోభం బయలుదేరింది ఒక వైపు ఆర్థిక ఇన్‌ఫ్లేషన్, ఒకవైపు రిసెషన్ Our ecoromy presents a perplexing picture of existence of inflation along with recession in certain sectors of production ఇది విచిత్రముగా కనబడుటకు కారణాలున్నవి గత రెండు సంవత్సరములనుంచి వర్షాభావంవల్ల గాని లేక 1965 లో పాకిస్తాన్‌లో యుద్ధం సంభవించినందువల్ల అధికంగా డబ్బు దేశరక్షణ కార్యక్రమాల కొరకు ఖర్చుపెట్టడంవల్లగాని, యుద్ధం ఆరంభంలో స్టాపిన్ ఎయిడ్ తాత్కాలికంగా ఆగిపోవడంవల్లగాని దేశానికి వునాది అయిన చేసిక్ ఇండస్ట్రీ అగ్రికల్చర్ దెబ్బతిన్నది దానివల్ల యీ పరిస్థితులు వచ్చినవని ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు సహజంగానే డెవలపింగ్ కంట్రీస్‌కు అనేక ఆటంకాలు ఉంటాయి ఉత్పత్తి ఎక్కువ చేయాలంటే, ఉత్పత్తి ఖర్చులు తక్కువపెరావాలి, పనిదనం కావాలి ఆటంకాలు ఎన్నో ఉన్నవి ప్రణాళికా బద్ధంగా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకుందామని మూడు ప్రణాళికలు వేసుకొని పోతాము, మన ఎగుమతులు అభివృద్ధి చేయాలనుకున్నాము, రెండవ ప్రణాళికా కాలంలోచూస్తే అంత అభివృద్ధి చెందలేదు మూడవ ప్రణాళికలో కొద్దిగా అభివృద్ధి చెందింది. ఎగుమతులు పెరిగితే దిగుమతులు పెరిగిలే లాభంలేదు ఎగుమతులు చాల ముఖ్యం During the fifteen years of the first three plan periods, we imported Rs 4,821 crores worth of goods, in other words, our exports were sufficient only for financing 67 2 per cent out of imports during that period The balance was financed partly by drawing on our sterling balances, but mostly by foreign aid, foreign aid during the period amounted to Rs 5,843 crores ఫస్టు ప్లాన్ పిరియడ్‌లో ఎగుమతులు, దిగుమతులలో తేడా 117 కోట్లు, రెండవ ప్రణాళికలో 357 కోట్లు, మూడవ ప్రణాళికలో 480 కోట్లు— నగటున ప్రతిసంవత్సరం 321 కోట్లు — 15 సంవత్సరములలో— adverse balance of trade ను అపుచున్నాము ఈ మాదిరి యూడవర్స్ బేలన్స్ ఆఫ్ ట్రేడ్ ఉండటం, ఇంపోర్ట్సు అధికంకావడం, యిది డెవలపింగ్ కంట్రీస్‌కు సహజం. ఇంపోర్ట్సుకు పైసాను చేయాలంటే ఎక్సుపోర్ట్సులో చేయాలి. లేటపోతే ఇన్‌ఫేషన్ అపుతుంది కేంద్రప్రభుత్వంవారు ఎక్సుపోర్ట్సు

ప్రమోషన్ ఎక్కువకావాలని అదేశించారు ఈ రాష్ట్రంలో ఎక్సుపోర్టు ప్రమోషన్ డిపార్టుమెంటు ఎక్సుపోర్టు ప్రమోషన్ బోర్డు, కమొడిటీస్ వారు ఈ అన్నీ నిర్ణయించే ఎక్సుపోర్టు కార్యక్రమం అంతా చూస్తారు ఆ విషయాలు నేను మనవి చేశాను ఎక్సుపోర్టు కార్యక్రమాల్లో ఎగుమతి అభివృద్ధి విషయాల్లో అనేక ఇబ్బందులను గురిఅవుతున్నాము కారణం ఉప్పు ఓవ్వటం ఎక్కువకావడం, చేంలో పిల్లలకు దిమ్మాందు ఎక్కువఅయింది ఇంకా చెప్పినవే సైకాన్సు అండ్ ఇన్‌ప్లాషనరీ ప్రెషర్సు మన ఉత్పత్తికి దిమ్మాందు ఉన్నవి నాణ్యంలేకుండా సరుకు ఎగుమతిచేస్తే కాంపిటీషనులో ఎదుర్కొనలేకపోతున్నాము కేంద్రప్రభుత్వం ఇచ్చే క్రెడిటరో ప్రాజెక్టును చేసి ఎగుమతులు అభివృద్ధిచేయాలని 10 సంవత్సరాలు మించిన ఎగుమతుల ద్రవ్యంలో దిగుమతులు పైనాన్సు చేయాలని గైడ్ లైన్సు చూపించారు ఇంపోర్టు లభించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది డివేల్యూయేషను లేదనుకొంటే 1966-67 లో 142 కోట్లు తగ్గిపోయినాయని చెప్పాడు రీ డిస్కౌంటింగ్ స్టార్టు అవుతుంది మొరారీభాయి కొంత బడ్జెటులో చాలా కన్సెషన్స్ యిచారు— మన రాష్ట్రం ఎగుమతులకుకూడ ఇబ్బందిగా ఉంటుంది. 68 ఫిబ్రవరి 7వ తేది ఎక్సుపోర్టు డ్యూటీలు లగ్గించడంవలన క్యాష్ ఇవ్వలేదు. ఎక్సుపోర్టుపైన యిచ్చారు పారిన్ ఎక్స్‌చేంజి రిలీజ్ చేస్తున్నాడు బ్యాంకు రేటు 6 పర్సెంటు నుంచి 5 పర్సెంటుకు లగ్గించారు కేంద్ర పైనాన్సు మినిస్టరుగారు అనేకాన్ని చేశారు. ఇన్సెంటివ్స్ యింకా ఉన్నవి

(i) to extend the concession of development rebate at a higher rate of 35 per cent of the cost of new equipment in the manufacture of vegetable oils, oil cakes etc

(ii) to give a small relief in respect of export market development expenditure,

(iii) to exempt from taxation export products for know how ఇలాంటివి కన్సెషన్సు యిస్తున్నారు ఉత్పత్తిచేసినదంతా ఎగుమతి సులభసాధ్యం కాదు ఎన్ని క్యాష్ ఇన్సెంటివ్స్ యిచ్చినా రాత్కాలిక అనుకూల మాత్రమే ఎక్సుపోర్టు ఎక్కువచేయాలంటే కాస్టు రిడక్షన్ చాలఅవసరం ఇతరదేశాలలో ఆటో మేషన్ ప్రవేశపెట్టారు ఆమాట చెప్పితే ఇక్కడ తప్పుఅర్థం చేసుకోవద్దు టెక్నికల్‌గా పెరఫక్షన్ చేసుకోవాలంటే కాస్టు రిడక్షన్ చాల కాంప్లికేటెడ్ అవుతుంది దీనిని సాను చేసుకోవచ్చును— through joint approach of Government, Labour and Industry అన్నీకలిస్తే సాధ్యంఅవుతుంది భవిష్యత్తులో ఎక్సుపోర్టు ప్రమోషను చేయాలంటే—

శ్రీ టి నాగిరెడ్డి —కాస్టు రిడక్షన్ అనేటటువంటిది మన ఇండస్ట్రీలో ఎందుకు లగ్గటం లేదంటే—are industries are so based that almost all the raw-materials are imported and by people who are owners of the industry itself, and the import itself is a profit motive for them because they are international importers and international financiers of industries అందువల్లనే మన దేశంలో కాస్టు ఇంప్రూవ్ అవుతున్నది అనే అభిప్రాయం ఉన్నది Has the Government taken note of it to see that such a thing does

not happen It is so, so far as I can understand with our cycles, it is so, so far as I can understand a number of engineering goods in our country

శ్రీ కె వి నారాయణరెడ్డి —అది కూడ ఒక కారణము కాస్టు రిడక్షన్ కొరకు చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి నూతన ఒడ్డతులపైన కార్యక్రమం చేయటమే కాకుండా ఓల్డ్ ఇండస్ట్రీస్ కూడ రీవ్యాంప్ చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి భవిష్యత్తులో ఇలాంటి ఎలాస్టిసిటీస్ ఉండాలంటే, ఎక్స్‌పోర్ట్సుకు కాస్టు తగ్గించాలంటే ఇతర మార్కెట్ మనం బాహాటంగా ఎక్స్‌పోర్టు చేసుకోవాలంటే ఫారన్ ఎయిడ్‌తో నిమిత్తం లేకుండానే ఎక్స్‌పోర్ట్సు నుండి వచ్చే ఆదాయంలో రిసోర్సెస్ ఫండ్‌గా ఒకటి పెట్టుకొని దానికి 4 ప్రణాళికలో కాకపోయినా, 5 ప ప్రణాళిక కాలం నుండి అయినా చేయటానికి అవకాశం ఉంటుంది ఇంపోర్ట్సును ఫైనాన్స్ చేయటానికి ఎక్స్‌పోర్టు అధికం చేయాలి ఇంపోర్ట్సు ఎక్కువ అవుతుంటే దానికి తగిన ఫైనాన్స్ కావలసి ఉంటుంది దానికి ఫారెన్ ఎయిడ్ తెచ్చుకోవలసి వస్తుంది లోన్స్ తీసుకోవలసి వస్తుంది ఫారెను ఇన్‌వెస్టుమెంట్సు మన దేశంలో పెట్టవలసి వస్తుంది వీటన్నింటి రూపంగా బయట దేశాలకు మనం ప్రాఫిట్ పంపవలసి వస్తుంది కేపిటల్ ఇవ్వవలసి వస్తుంది. ఇంటరెస్టు రిపే చేయవలసి వస్తుంది ఇంటరెస్టు రేట్సయేగాని లోన్స్ ఏ గాని, రిషెడ్యూల్ చేయటంలో మనకు లాభం రాదు మనం ఎక్స్‌పోర్ట్సు ప్రమోషన్ చేయటం చాలా అవసరము అదే మార్గము దీనికొరకు మూడు ప్లానులలో వచ్చిన డిఫరెన్స్ ఇపుడే మనవి చేశాను మొదటి ప్లానులో 117 కోట్లు, రెండవ ప్లానులో 367 కోట్లు డిఫరెన్సు మూడవ ప్లానులో 480 కోట్లు డిఫరెన్స్ ఉన్నది ఇంత ఎడ్వర్స్ బేలన్స్ ఆఫ్ ట్రేడ్‌తో మనం ఆర్థికంగా అభివృద్ధి చెందలేము ఎక్స్‌పోర్టు ఎక్కువ కాలేదు. వచ్చే ప్రణాళికా కాలంలో 60 శాతం ఎక్స్‌పోర్టులో అధికం చేయాలనే ఉద్దేశ్యంతో ఇపుడు నేను మనవిచేసిన ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడుతున్నాయి ఎక్స్‌పోర్ట్సు ఆదాయంతో ఇంపోర్ట్సు నిలిచిపోతాయి అనుకోవటం బొరపాటు అభివృద్ధి చెందిన దేశాలలో ఇంపోర్ట్సు చాలా అవసరము, ఏ దేశం కూడ సెల్ఫ్ సఫిషియంట్ కాదు 2 శాతం 3 శాతం ఇంపోర్టు చేసుకొన్నా, నాలుగవ ప్రణాళిక నుండి పదేళ్లలో 20 నుండి 30 శాతం వరకు పెరిగిపోతుంది Indian share in the world export market is only one percent అందుకు దేశవ్యాప్తంగా ఎక్స్‌పోర్టు ప్రమోషన్ అధికం చేయాలని దానికొరకు ఇన్‌సెంటివ్స్ ఇచ్చి చేస్తున్నారు ఎగుమతుల అవకాశం పరిశీలించి ఏ విధంగా జరుగుతున్నదనే దానికి యీ డిపార్టుమెంటు ఏమి పని చేస్తున్నది అనేది వివరంగా చెప్పాను వచ్చే పది సంవత్సరాలలో ఎలా అభివృద్ధి చెందాలనే దానికొరకు ప్రయత్నాలు చేస్తున్నాము ఒక లైసెన్సింగ్ ఆఫీసు ఇక్కడ పెట్టాలని ఆలోచించుకొన్నాము మనకు పోర్టు ఫెసిలిటీస్ లేకపోవటంవల్ల, డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు అండ్ ఎక్స్‌పోర్ట్సు కార్యాలయం ఇక్కడ లేకపోవడం వల్ల ఇన్నాళ్లనుండి మనం చేసిన ఎక్స్‌పోర్టు చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ వారిని మన ఎగుమతి అవకాశాలు ఏమి ఉన్నవో పరిశీలించమని అదేశించటం జరిగింది వారు పరిశీలించి

895 పేజీల రిపోర్టు సమర్పించారు 2 వాల్యూమ్స్ ఉన్నవి వారు సమగ్రంగా పరిశీలనచేసి రిపోర్టు ఇచ్చినారు దానిని గూడ మధ్యనే యూనియన్ కామర్స్ మినిస్టర్ గారు రిలీజ్ చేశారు ఆ రిపోర్టును 100 పేజీలకు సమ్మరీ చేసి సభ్యులకు అందజేశాము ఎగ్రికల్చర్ ప్రొడక్షన్, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్, హ్యాండ్లూమ్స్, మైనింగ్ బేసిస్, ఇండస్ట్రీస్ అని ఐదు భాగాలుగా చేసి దానిలో చక్కని సలహాలు చేశారు ఆది ఒక బైబిల్‌గా మనం వచ్చే పదేండ్లవరకు చేయటానికి దాగా ఉంటుంది గౌ సభ్యులు చక్కని సలహాలు ఇచ్చారు అవన్నీ సమగ్రంగా పరిశీలించి వాటిపైన యాక్షన్ తీసుకొంటాము మనకు పోర్టు లేకపోవటంవల్ల ఎక్స్‌పోర్టులకు చాలా బాధకరంగా ఉంది రేపు నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద 20 లక్షల టన్నుల ధాన్యం ప్రొడ్యూస్ అయితే దానిని మన రాష్ట్రం నుండి ఇతర లోటు రాష్ట్రాలకు ఎక్స్‌పోర్టు చేయాలంటే—మనకు పోర్టు అవసరం ఉంటుంది. బైలడిల్లా నుండి వచ్చే ఐరన్‌ఓర్, మన దగ్గర ఉన్న ఐరన్‌ఓర్ ఎగుమతి చేయాలంటే—ఇపుడు 4.5 మిలియన్ టన్నుల కంటె ఎక్కువ కెపాసిటీ విశాఖకు లేదు ఈమధ్యనే జపనీస్ నిపుణులు ఢిల్లీ వచ్చారు వారు సర్వేచేసి విశాఖలోనే ఆల్టర్‌నేటివ్‌గా ఒక పోర్టు చేయాలని, పది లక్షల టన్నులకన్నా కెపాసిటీ పెంచటానికి ప్రయత్నం చేస్తున్నారు మనకు 600 మైళ్ళ కోస్టల్‌లైన్ ఉంది దానికి ఫిష్ ప్రొడక్ట్స్ బాగా చేయాలని సూచించారు పోర్టు డెవలప్‌మెంట్‌కు కేంద్ర ప్రభుత్వం వారికి రిప్రజెంటేషన్ చేయబడింది. కాకినాడలో పోర్టు డెవలప్‌మెంట్ కొరకు డ్రెడ్జింగ్ చేయటానికి 2 కోట్ల రుపాయలు కావాలని కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులు చేయబడినవి కోటీ రులతో మచలీపట్నం పోర్టు డెవలప్ చేయాలని అనుకొంటున్నాము గుంటూరు నుండి ఫారెన్ ఎక్స్‌చేంజ్ ఎరనింగ్ చాలా వస్తుంది కాబట్టి ఓడరేవును డెవలప్ చేయాలని దానికి ఒక పథకం సిద్ధంగా ఉంది పోర్టు పొసిబిలిటీస్ ఎంత ముఖ్యమో సభ్యులకు తెలుసు కృష్ణపట్టణం, ఇతర పోర్టును డెవలప్ చేయాలని అనుకొంటున్నాము పోర్టును డెవలప్ అయితే ప్రాస్పరిటీ వస్తుంది ఎక్స్‌పోర్టు డెవలప్ అవుతుంది అపుడు మొత్తం అన్ని జిల్లాలు భాగ్యవంతమవుతాయి. ఈ మధ్య ఫ్రీక్రెడ్ జోన్ విశాఖలో పెడితే బాగుంటుందని దానికి అనుకూలంగా ఉన్నదని, వెస్ట్‌కోస్ట్‌లో ఫాండ్లా పోర్టు ఉన్నది, ఆ ఫాండ్లా పోర్టు అనాలజీపైననే తూర్పు కోస్తాలో ఒకటి ఉండాలనే పద్ధతిలో—ఇతర ప్రభుత్వాలకంటె ముందు మనం దానికి కావలసిన ఇన్‌ఫర్మేషన్ సేకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపించబడింది విశాఖలో ఫ్రీ క్రెడ్ జోన్ ఏర్పడితే డెవలప్‌మెంట్‌కు చాలా అవకాశం ఉంటుంది, ఎక్స్‌పోర్టు ప్రమోషన్ చాలా జరుగుతుంది అని మనవిచేస్తున్నాను. కాఫీ, పిప్పర్, రబ్బర్ ప్లాంటేషన్స్ మన దగ్గర చాలా జరుగుతున్నది దాని ఎక్స్‌పోర్టుకు చాలా స్కోప్ ఉన్నది ఎక్స్‌పోర్టు ప్రమోషన్‌వారు ఆ రిపోర్టులో చెప్పారు హైదరాబాద్‌లో గ్రేప్ చాలా ఉంది. 3 వేల నుండి 6 వేల ఎకరాల వరకు రాష్ట్రంలో ఉంది. గ్రేప్స్‌కు ఒక కార్పొరేషన్ చేయాలని అనుకొంటున్నాము యూరప్‌లో ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్, మే మాసాలలో గ్రేప్స్ ఎవైలబుల్ కాదు కాబట్టి ఎక్స్‌పోర్టు చేయాలని, ఇక్కడ వైన్ మానిఫేక్చర్ చేస్తే బాగుంటుందని, కొన్ని లైసెన్సులు

కూడ ఇవ్వబడినవి కొందరు మోసేక్చర్ చేస్తున్నారు నాగయ్యగారు నుంచి సూచన చేశారు గుంటూరు మార్కెటింగ్ ఎంటీ చెవీ గారు తీసుకొవచని అన్నారు అది నేను పరిశీలిస్తాను ఎగ్రికల్చర్ మినిస్టర్‌తో నేను డిస్కస్ చేసి ఏమీ యాక్షన్ తీసుకోవాలో అది తీసుకొంటాము నాగేశ్వరరావుగారు చాలా చక్కని సలహా ఇచ్చారు అవన్నీ పాటిస్తామని చెబుతున్నాను జి వెంకట రెడ్డిగారు మంచి సలహా ఇచ్చారు చక్రవర్తిగారు డిపార్టుమెంట్ బాగా పని చేస్తున్నదని కాంప్లిమెంట్ ఇచ్చారు వారికి నా అభివందనములు తెలుపుతున్నాను బొగ్గుకోళ్ళ ధరలు దిగిపోయాయని చెబుతున్నారు ఈ సంవత్సరం బొగ్గుకోళ్ళ 2,21,610 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయినది బొగ్గుకోళ్ళకు గత సంవత్సరం ప్రొడక్షన్, ఈ సంవత్సరం ప్రొడక్షన్ కంపేర్ చేసి చూస్తే—గ్రేడ్ 1 బొగ్గుకోళ్ళ గత సంవత్సరం క్వింటల్ 330 రు నుండి 520 రు లవరకు ఉంది ఈ సంవత్సరం 320 రు నుండి 460 రు ల వరకు ఉంది గ్రేడ్ 1 లో కాస్త తగ్గింది గ్రేడ్ 2 గత సంవత్సరం 150 నుండి 340 ఉంటే యీ సంవత్సరం 150 నుండి 350 ఉంది గ్రేడ్ 3 గతసంవత్సరం 150 నుండి 200 ఉంటే యీ సంవత్సరం 150 నుండి 250 ఉంది గ్రేడ్ 5 గత సంవత్సరం 60 నుండి 185 ఉంటే యీ సం 80 నుండి 220 రు ఉంది Grade VI 20 రూపాయల నుండి 100 రూపాయలు ఉంటే 10 రూపాయల నుండి 120 రూపాయలు ఉన్నాయి Grade VII 5 రూపాయల నుంచి 90 ఉంటే, 15 నుంచి 100 రూపాయల వరకు ఉన్నాయి. అన్ని grades బాగానేఉన్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Grade లెక్కలు maximum, minimum చెపుతున్నారు. Maximum rate లో ఎన్ని percent కొన్నారు. 1% 2% కన్నా ఎక్కువ కొన్నారా ? 50% మించి commodity కొన్నారా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి —ఇప్పటివరకు బాగానే వస్తున్నాయి Maximum, minimum చెప్పాను అంతేగాని particular గా ఒక్కొక్కరోజు ఎట్లా ఎట్లా ఉంటుందో ఆ ధరలు చెప్పాలంటే చాలకష్టం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇదంతా అమ్ముడు పోయేందుకు మార్కెట్టులో ఒక పెద్దధర పెడతారు ఒక క్వింటాలో రెండు క్వింటాల్లో కొంటారు. తక్కినదంతా lower rate లోనే కొంటారు. అదీ అక్కడ జరుగుతున్నది. దూరంగా చూసేవారు చాల maximum ఉన్నది అనుకుంటారు. అందుచేత అమ్మకం ఎంత percentage అయిందో తెలిస్తే benefitఅవుపడుతుంది. లేకపోతే inflated గా ఆపుపడుతున్నది.

శ్రీ కె వి. నారాయణరెడ్డి —కొన్ని అవకతవకలు, deviation of pound, sterling వల్ల జరిగినాయి దానికి యిప్పుడు S T C వారు ప్రయత్నం చేస్తున్నారు Tobacco రష్యాలోకాకుండా యింకా యితర దేశాలలో ఎక్కడ పెట్టాలని చూస్తున్నారు అప్పుడు ధరలు సరిగానే వస్తాయని మనవిచేస్తున్నాను. Chillies, coriander మిగతావి Food Corporation of India వారు పెట

market చూస్తున్నాడు. STC వాడుకూడ పైట market చూస్తూనే ఉన్నారు. ఇవన్నీ సక్రమంగా జరుగుతున్నాయని మనవిచేస్తూ యింతటితో ముగిస్తాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అధ్యక్ష, నేను కొద్ది విషయాల గురించిమాత్రమే మనవిచేస్తాను. గౌరవమంత్రులు యిద్దరు గురుమూర్తిగారు, నారాయణరెడ్డి గారు వారివారి శాఖలలోని అభివృద్ధిని గురించి, యిబ్బందులను గురించి, లోట్లను గురించి చెప్పిఉన్నారు మనం మొట్టమొదటనుంచి చెపుతున్నటువంటి విషయమే, ఈ రాష్ట్రంలో industrial activity కొరళగా ఉన్నదని, అందులో Central Government వారు పెట్టవలసినటువంటి projects ఈ రాష్ట్రంలో సరైనమోతాదులో పెట్టనందువల్ల imbalance ఏర్పడ్డదని, ఆ imbalance అనేకరూపాలలో మనకు అర్థంఅవుతూ ఉన్నది Employment opportunities లో గాని, sales tax లో గాని, central sales tax లో గాని అనేక రూపాలలో ఈ యిబ్బందులు మనకు బాగా విశదం అవుతున్నాయి. మూడవ ప్రణాళికలో కొంత మోతాదులో ఈ రాష్ట్రంలో కొన్ని public sector undertakings పెట్టినప్పటికినీ, మొదటి రెండు ప్రణాళికలలో అనేక కారణాలవల్ల central sector activity చాల లోపించింది. మొదటి ప్రణాళికలో మనం కర్మాలు రావడం అక్కడ మన రాజకీయాలలో క్రొత్త head quarters ను ఏర్పరచుకోవడంలో ఉన్న యిబ్బందులు. రెండవ ప్రణాళిక మొదలు అయ్యేటప్పటికీ ఆంధ్రప్రదేశ్ రావడం, ఆది సరిదిద్దుకోవడం, అప్పుడు ప్రణాళికలు తయారుచేయడంలో యిబ్బంది. మొత్తంపైన మొదటిరెండు ప్రణాళికల కంటె మూడవ ప్రణాళికలో బ్రహ్మాండంగా ఉన్నదని మనవిచేయడంలేదు మూడవ ప్రణాళికలో కొంత శ్రద్ధవహించడం జరిగింది అని మనవిచేస్తున్నాను. Historical గా చూసుకున్నా తెలంగాణప్రాంతం feudal economy లో ఉండడం, ఆంధ్రప్రాంతం చూసుకొన్నప్పటికీ, industrial activity గాని, electricity production గాని ఎంత imbalance కు లోను అయిందనే విషయాన్ని మనస్సులో పెట్టుకున్నప్పుడు మనకు యిప్పుడు ఉన్న యిబ్బందులు బాగా విశదం అవుతాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు అవకాశం వచ్చినా సమావేశాల అవకాశం వచ్చినా, ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపవలసివచ్చినా, యిక్కడికి వచ్చినప్పుడు అనేక రూపాలలో, అనేక సందర్భాలలో వారికి నచ్చచెప్పడం జరుగుతున్నది. అనేక units గురించి, ఒక్క steel plant విషయమేకాదు ఏదో recession వచ్చింది, కేంద్రప్రభుత్వం పెట్టబడులు తక్కువైనాయి అందుకని మనం ఆ ప్రశ్నను యిప్పుడు చెప్పడంలేదు గాని 4వ పంచవర్ష ప్రణాళికలో ఆటువంటిది ఏర్పాటుచేయాలి. ఏర్పాటుచేసినప్పుడు విశాఖపట్టణంలో ఏర్పాటుచేయాలనే వాదాన్ని మళ్ళి రాష్ట్రప్రభుత్వం బలపరుస్తుంది. అట్లాగే electronics విషయం. ఒకటి బెంగుళూరులో ఉన్నది. రెండవ unit పెట్టే విషయం. సిమెంటు factories తాండూరు, ఎట్టగుంట, బహుశః తాండూరులో factory కొద్దిరోజులలో వస్తుందనే ఆశ ఉన్నది. Public sector లో fertilizer plant విషయం. Zinc smeltoer ను revise చేయవలసిన అవసరం ఉన్నదని చెప్పడం, మంత్రిగారితో స్వయంగా చెప్పడం యివన్నీ జరుగుతూనే ఉన్నాయి. కేవలం ప్రభుత్వం ఏదో నిర్లక్ష్యభావంతో ఉన్నదని, లేక నిద్రపోతున్నారు

అనేమాటకు అవకాశంలేకుండా, correspondence చూసినట్లయితే మేము వ్రాసే ఉత్తరాలు చూసినట్లయితే మేము చెప్పే విషయాలు చూసినట్లయితే ఇప్పటికప్పుడే ఒకసారికాదు, రెండసార్లు కాదు ఈ మాటను హెచ్చరిస్తూనే వస్తున్నాము ముందు రోజులలో ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోగలదని, continue చేయగలదని, కేంద్రప్రభుత్వం కూడ తగిన న్యాయాన్ని చేకూర్చగలదని నేను అనుకుంటున్నాను. నేను యిదివరకు సమావేశంలో మనవిచేసినట్లు, ప్లైమ్ మినిస్టర్‌గారితో నేను, డిప్యూటి ప్లైమ్ మినిస్టర్‌గారితో నేను, అసలు ఈ దేశంలో ప్రణాళికలు మొదలు పెట్టిన తరువాత 1951 సంవత్సరంలో ఏ తీరున పెట్టుబడులు పెట్టబడ్డాయి, ఏ విధంగా loaning programme జరిగింది ఏ విధంగా grant programme జరిగింది, ఏ ఏ రాష్ట్రాలకు ఏ విధంగా ఫలితాలు వచ్చినాయి అని ఒక question raise, there are about 25 questions seeking information so that on the basis of the information, a fourth five year plan can be based అందుకని ఈ information,correct గా అన్ని రాష్ట్రాలకు, మన ఒక్క రాష్ట్రానికే కాదు దేశం మొత్తంపైన చూసినప్పుడు ఏవిధంగా ఎట్లా జరుగుతున్నది, ఏ ఏ రాష్ట్రంలో ఏ విధంగా పోతున్నది దీనిని correct చేయవలసిన అవసరం ఎంతవరకు ఉన్నది ఏ ఏ రంగాలలో ఏ ఏ స్థాయిలో correct చేయాలనేదానికికూడ చెప్పినాను డిప్యూటీ ప్లైవి నిస్టరుగారుకూడ తప్పకుండా యిది కావలసినటువంటి విషయ సేకరణ అని చెప్పినారు ఆ విషయసేకరణ వచ్చినతరువాత యింకా మనకు ఉన్న ఇబ్బందులు ఎంతవరకు వచ్చినదో, ఎంతవరకు రాలేదో, ఎంతవరకు correct చేసుకోడానికి అవకాశం ఉన్నదో యివన్నీ తెలుస్తాయని నేను మనవిచేస్తున్నాను Public sector లో Fertilizer plant గురించి అనేకసార్లు వ్రాయడం జరిగింది. ఈమధ్యలోకూడా మళ్ళీ, ప్రధానమంత్రిగారికైతేనేమి, యితరులకైతేనేమి యిది ఫెర్టిలైజర్ ఎక్కువగా వాడే రాష్ట్రం, ఎగ్రిక్ సెక్టర్‌లో ఫెర్టిలైజర్ ప్లాంట్ ఇక్కడ స్థాపించవలసిన అవసరం వున్నదని యింకొకరు చెప్పవలసిన అగత్యం వున్నదా? ఇక్కడ తప్పకుండా పెట్టిలీరాలి, అనే మాట చెబుతున్నాం దానికి సంబంధించి చర్చలు కూడా జరుగుతున్నాయి ఫెర్టిలైజర్ కార్పోరేషన్‌వారు మన అధికారులతో చర్చలు చేస్తున్నారు అసలు కొత్తగూడెంలో ఒక కాంప్లెక్సు రావాలని మేము మనవి చేస్తున్నాం దానికి నేను నైవేలీతో కంపేర్ చేయను, నైవేలీ కొద్దిగా దండగ వ్యాపారం కావచ్చు కొత్తగూడెం అటువంటిది కాదు ఇదికోల్ బేస్డు ఫ్యాక్టరీ నెప్తాగాని, యింకొకటిగాని దేశంలో ఏ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పెట్టకూడదని నేను వాదించను అవి పెట్టండి, నాకు ఆక్షేపణ లేదు కాని, యిక్కడి రిసోర్ సెస్‌ను బేస్ చేసుకొని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పెట్టవలసిన అగత్యం ఎంతయినా వున్నది ఒకటి కాదు, రెండు మూడు పెట్టడానికి యీ రాష్ట్రంలో అవకాశమున్నదని నేను మనవి చేస్తున్నాను ఇదే కేంద్రానికి నచ్చజెబుతున్నాం నేనేమీ నెప్తా చేస్తుఫ్యాక్టరీకి వ్యతిరేకం కాదు ఇంటర్‌నేషనల్ ఓర్ వారుగాని, యితరులుగాని వస్తున్నారు, తప్పకుండా రావలసిందే చాలా సంతోషం కాని మనకు వున్న కోల్ రిసోర్సెస్‌ను బేస్ చేసుకుని ఈ ఫ్యాక్టరీనిగనుక ఏర్పాటు చేసుకున్నట్లయితే దానివలన మనకు చాలా వుపయోగాలున్నాయి. ఆ వివరాలలోనికి నేనిప్పుడు వెళ్ళవలసిన అగత్యం లేదు

ఆ వివరాలన్నీ నావద్ద వున్నవి కేంద్రప్రభుత్వానికి ఈ విషయమై సచ్చజెప్పడానికి మేము ప్రయత్నం చెస్తున్నాం ప్రొడక్షనుకు ఖరీదు ఎక్కువ అవుతుందనే ఆబ్జెక్షెంటు వుంటే పుండవచ్చు. అటువంటి దురభిప్రాయం ఒకటి యేర్పాటు చేస్తున్నారు కాని, ఒక రూపాయి అర్థరూపాయిలు ప్రత్యాసం వున్నప్పటికికూడా మొత్తంమైన చూరిదృష్టితో ఆలోచిస్తే మనకున్న రిసోర్సెస్‌ను ఉపయోగించి ఫెర్టిలైజర్ ప్రొడక్షన్‌కు ప్రారంభిస్తే దానివలన చాలా ఉపయోగాలున్నాయని మనవిజేస్తున్నాను ఈరోజున సింగరేణి కాలరీస్ తీసుకోండి —కావలసినంత ప్రొడక్షన్, రొట్లపైనుండి వున్నది-కోల్ కొన్ని కోట్లరూపాయల కోల్ అక్కడ వున్నది మేము మద్రాసు ప్రభుత్వానికి కూడా వ్రాశాము, మీరు ఎన్నాళ్ళలో పెట్టబోయే ఫ్యాక్టరీకి బీహార్‌నుంచి తెచ్చుకోవలసిన అవసరంలేదు. యిక్కడనుండే లక్షణంగా రవుకోపెచ్చునని అందువలన, యిక్కడ వున్నటువంటి కోల్‌ను వుపయోగించి, బేస్ చేసుకుని ఫెర్టిలైజర్ ప్లాంట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. అంతేకాదు. ఇంకొక విషయం కూడా యీ సందర్భంలో గుర్తుంచుకొనవలసి వున్నది సాధారణంగా, ఏదయినా సెంట్రల్ అండర్‌టెకింగ్ మన రాష్ట్రంలో పెట్టమని ఎంటకు కోరడం జరుగుతుంది? ఇక్కడి రిసోర్‌సెస్ వుపయోగంలోకి వస్తాయని, ఇక్కడి వారికి ఉద్యోగాలు దొరుకుతాయని, తద్వారా యితర వుపయోగాలు యీ రాష్ట్రానికి చేకూరుతాయని ఆ విధంగా కోరడం జరుగుతుంది. అలాగే ట్రేడింగ్ యాక్టివిటీ, సేల్స్‌టాక్సు వగైరాలు రాష్ట్రానికి పెరుగుతాయని కోరడం జరుగుతుంది మన రాష్ట్రాన్ని కొన్ని రాష్ట్రాల ఆదాయంతో కంపేర్ చేస్తే— కొద్ది కొద్ది అంశాలలో కొన్ని చిన్న మార్పులు వుండవచ్చు —ముఖ్యంగా ఒక్క-సెంట్రల్ సేల్సుటాక్సు విషయాన్నే తీసుకుని మద్రాసుతోను, మహారాష్ట్రతోను మన రాష్ట్రాన్ని కంపేర్ చేసి చూస్తే మన రాష్ట్రంలో హార్డ్‌లీ రెండు కోట్లు వుంటే అక్కడ 13, 14 కోట్లవరకు వుంది ఈ ఒక్క ఐటెమ్‌లోనే 11, 12 కోట్ల డిఫరెన్స్ కనబడుతున్నది. ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. ఇంక పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో ఎంప్లాయ్‌మెంట్ పొజిషన్ ఎట్లా వుంది? ప్రశ్నోత్తరాల సమయంలో నైతేనేం, యితరత్రా నైతేనేమి సభ్యులు అనేకసార్లు ఆ విషయం జరిగింది దానికి సంబంధించి మేము సమాచారం సేకరించడం కూడా జరిగింది. ఈ సందర్భంలోనే యీ మధ్య చీఫ్ సెక్రెటరీగారు, మేనేజింగ్ డైరెక్టర్సును పిలిచి యిది ఎందుకు ఇంప్రూవ్ కావడం లేదు? అనే విషయం చర్చించడం కూడా జరిగినది. దానికి సంబంధించిన ఫిగర్సు కూడా నెను మీకు యిస్తాను. అయితే ముఖ్యమైన కారణం ఒకటి వున్నది. టాప్‌జాబ్స్‌కు సంబంధించి ఢిల్లీలోనే, ఆలిండియా లెవెల్‌లో రిక్రూట్ చేస్తున్నారు. అటువంటిది వుండవచ్చు, నేను కాదనడం లేదు, ఎబ్లిక్ సెక్టరీ ప్రాజెక్టు కాబట్టి, మొదటినుంచి చివరివరకూ ఆంధ్రదేశంలో వుండేవారికే యివ్వాలని నేను వాదించడం లేదు అయితే యీ అవకాశాలు యితరరాష్ట్రాలలోని వారికి ఎట్లా అయితే దొరుకుతున్నవో అట్లాగే ఆంధ్రులకు కూడా మైసూరుశోగాని, బెంగుళూరులోగాని, మద్రాసులోగాని, యితరచోట్లగాని దొరకవలసిన అవసరమున్నదని కోరడం సహజం ఇంక, క్లాస్-3, క్లాస్-4కు సంబంధించి పూర్తిగా ఆ రాష్ట్రంలోని వారినే తీసుకోవాలనే సెంట్రల్ గవర్నమెంటు పాలసీ కూడా వున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మహారాష్ట్ర, ఒరిస్సావారు మొదటినుండి చివరివరకూ తమ వారినే తీసుకుంటామని, అందుకు ఒప్పుకుంటేనే దీనితో ఒప్పుకుంటామని షరతుపెట్టి, ఆ విధంగా తీసుకుని ఆదేవిధంగా అడ్వర్ టైజ్ చేయడం కూడా జరిగింది. అందుకు అనుగుణంగానే వారు కూడా ఒప్పుకున్నారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మేము వూరుకోలేదు, కేంద్రానికి చెప్పాము. అనలు మేనేజింగ్ డైరెక్టర్సు ఏ రాష్ట్రానికి సంబంధించిన వారు ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులో గనుక వున్నట్లయితే ఎంప్లాయ్‌మెంటేగాదు, యితరత్రా ఎంతో వుపయోగంగా వుంటుంది. ఏ యిబ్బంది వచ్చినా స్టేట్ సహాయపడడానికి, సూచనలు చేయడానికి యితరత్రా అనేక రకాలైన వుపయోగాలుంటాయి. ఇంక రిక్రూటింగ్ బోర్డులో తప్పకుండా రాష్ట్ర ప్రతినిధులు వుండి తీరాలని కూడా మనవి జేస్తున్నాను అధ్యక్ష, నేను ఫిగర్సు కొన్ని తెప్పించాను ఉదాహరణకు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వున్నదనుకోండి—దాంట్లో 179 మంది క్లాస్—వన్ ఆఫీసర్స్ వుంటే 75 మంది మాత్రం యీ రాష్ట్రానికి చెందినవారు. క్లాస్—టు—88 మంది వుంటే 45 మంది మాత్రం యీ రాష్ట్రానికి చెందినవారు క్లాస్-త్రి—1334 వుంటే 1007 మంది యీ రాష్ట్రానికి చెందినవారు క్లాస్-త్రి-నాన్-టెక్నికల్—374 మంది వుంటే యీ రాష్ట్రానికి చెందినవారు 321. క్లాస్-ఫోర్ 225 మంది వుంటే 192 మంది యీ రాష్ట్రం వారు. హిందూస్థాన్ ఎయిరొనాటిక్స్ వున్నది క్లాస్ 3, క్లాస్ 4 కు వచ్చినప్పుడు 86 పర్సంటు, 75 పర్సంటు, 81 పర్సంటు అని వున్నప్పటికీ టాప్‌కు వచ్చేటప్పటికి 38 పర్సంటు, 25 పర్సంటు దిగజారింది అట్లాగే సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీలో టాప్ క్లాసు 12.5 వుంటే ఆంధ్ర 61. ఫరవాలేదు, 2,404 టోటల్ స్టాఫ్ వుంటే అందులో 2,198 మంది ఆంధ్ర రాష్ట్రంవారున్నారు హిందూస్థాన్ మెషిన్ టూల్స్‌లో పొజిషను కొంచెం బెటరు పర్సనెల్ మేనేజరు వగైరా మన రాష్ట్రంవారు కాబట్టి I need not waste your time by going to other details But I can say one thing that this position requires improvement

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మన స్టేటునుంచి పంపించిన ఆఫీసర్సును కూడ తిరిగి పంపించి ఇతర స్టేట్సునుంచి తెచ్చుకున్న సంగతిఇదివరకు ముఖ్య మంత్రిగారి దృష్టికి తెచ్చాను మనస్టేటునుంచి మనం పంపించిన ఆఫీసర్సును వెనక్కు పంపించి ఆ పోస్టులో మలదారు రాష్ట్రంనుంచి తెప్పించి వేశారని ఒక లిస్టు యిచ్చాను నేను క్రిందటిసారి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నాకు జ్ఞాపకం లేదు కాని, ఉదాహరణకు హెవీ వెసెల్స్ ప్రాజెక్టు వున్నది, విశాఖపట్టణంలో The Head Office is at Delhi. Recently, I think I have answered this quesion Recently, when the General Manager came to see me, I asked him about the position He said that as the Office is at Delhi he has naturally to recruit some peons and clerks there Therefore we told them that it is absolutely necessary to immediately shift the Office to Visakha patnam Therefore, my submission is that in some categories, the position is fairly satisfactory But in several top classes and other

classes or in certain categories from where promotions go up, it is not very satisfactory and I want to assure the House, that whatever steps that are possible to be taken by this Government to impress upon the Centre to redress these things, we will certainly take them Sir తరువాత షుగర్ ఫ్యాక్టరీల సంగతి చెప్పారు The position this year is much better than what it was last year ఆ కనెక్షనులో ఒక నిజాం షుగర్ ఫాక్టరీ సంగతి తెచ్చారు క్రితం సంవత్సరం రఫ్‌గా 1.7 లక్షల టన్నులు క్రష్ చేస్తే యీ సంవత్సరం ఇప్పటికి ఇంచుమించు 2.9 లక్షల టన్నులు క్రష్ చేశారు Last year, roughly about 1 7 lakh tones were crushed After the establishment of Nizamsugar Factory, it is only last year that the Company incurred loss of about Rs 31 lakhs or so roughly Sir We are hoping that this year, the Nizam Sugar Factory will not only recoup last year s loss but also I am hoping that it may atleast make a profit of over one Crore of rupees

శ్రీ జి లచ్చన్న (సోంపేట) —షుగర్ ఫాక్టరీ పొజిషను యీ ఏడాది బాగుంటుందని కోఆపరేటివ్‌శాఖ మంత్రిగారు కూడ చెప్పారు. దానికి కారణం 450 రు.ల బస్తాదరేనా లేక యింకా ఏమైనా కారణాలున్నాయా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —450 ఎక్కడా లేదు ఇప్పుడు 450 కి బస్తా లీసుకున్నట్లయితే ఇప్పుడు వారికి కొన్ని వేల టన్నులు యిస్తాము

శ్రీ జి లచ్చన్న — తీసుకున్నవారికి యిస్తున్నారు కదా

Sri K Brahmananda Reddy —I do not like these questions in which he tries to mislead, Sir

శ్రీ జి లచ్చన్న —వారు ప్రశ్న లైక్ చేయకపోవచ్చు అది వేరు సంగతి. ఇటీవల యీ ఫ్యాక్టరీవారు 450 అమ్మారు దానివల్ల ఫ్యాక్టరీ పొజిషన్ ఇంప్రూవ్ అవుతుందా, ఇంకా ఏమైనా కారణాలు వున్నాయా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఏమి వున్నాయో—ఒక్కటి మట్టుకు నాకు తెలుసు, క్రషింగ్ ఎక్కువ అయింది Recovery is also much, so far Take Nizam Sugar Factory, recovery till now is 9 9% It is fairly satisfactory Last year it was 7 11% ఇంకా, కొన్ని యిబ్బందులోవున్న ఫ్యాక్టరీలు వున్నాయి లచ్చన్నగారు—ఆమదాలవలస, బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి కేన్ లెదు. For Amadalavalasa loss has been I think it is somewhere Rs 45,000 or so కొన్ని యిబ్బందులు వున్నాయి. Palakol has done fairly well Chittoor has done fairly well, though not to the capacity దెల్లం ధర ఎట్లా వుందో—దానివల్ల షుగర్ ఫ్యాక్టరీలకు రావలసిన కేన్ లోపం అవ్వడం లేదు తమకు తెలుసు ఏమైనప్పటికీ—I just wanted to tell the House that the position of the Sugar Factory either in co-operative sector or in our own Nizam Sugar Factory is much better than what it was last year because of several reasons—one amongst them mainly being the increase in crushing పీవర్స్ సంగతి చెప్పారు కోటయ్యగారు సహజంగా పీవర్సుకు యిబ్బంది వచ్చినప్పుడు యిట్ యీజ్ ఎ లార్జ్ చంక్ ఆఫ్ అవర్ పాపులేషన్ పీరు సెల్ఫ్ ఎంప్లాయిడ్ పీపుల్ మనం వారిపైన సానుభూతి

పెంచవలసిన అవసరం వుంది తప్పకుండా ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు సహాయ పడవలసిన బాధ్యతకూడ వున్నది ప్రభుత్వానికి, సంఘం మొత్తంమైన కూడ వున్నది. దానికి సాధ్యమైనంతవరకు మనం ప్రయత్నం చేస్తున్నాము ఆ మధ్య వీవర్స్ సొసైటీల పెద్దలంతా నాతో చెప్పినప్పుడు మన రాష్ట్రంలోనే అనేక డిపార్టుమెంటులకు ఆ హాండ్లూమ్ క్లాత్ కొనాలనే నిబంధన పెట్టి స్ట్రిక్ట్‌గా ఎన్‌ఫోర్స్ అయ్యేటట్లు చేస్తున్నాము దాంవల్ల 8 లక్షల రూ ల విలువగల క్లాత్ సేల్ అయింది ఇప్పుడే ఇంకా ఇంప్రూవ్ చేయడానికి అవకాశం వుంటే తప్పకుండా మేము వారి పొజిషను ఇంప్రూవ్ చేయడానికి ఆలోచించడానికి సిద్ధంగా వున్నాము. నేనే రెండు డిపాలు డెప్యూటీ ప్రైమ్ మినిష్టరుగారికి ఉత్తరాలు వ్రాశాను ఈ హాండ్లూమ్ వీవర్స్ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, మదరాసు రాష్ట్రంలో, మైసూరులో కూడ వున్నారు, కేరళలోను, ఇంకా ఇతర రాష్ట్రాలలోను కూడ వున్నారు కాని, ఎక్కువ సంఖ్యలో యీ రాష్ట్రంలో వున్నారు అనేక యిబ్బందులకు గురవుతున్నారు ముఖ్యంగా బ్లీడింగ్ మద్రాస్ యు యస్ ఎ కు ఎక్స్‌పోర్టు అయ్యేవి ఇప్పుడు జపానువారు కాంపిటీషనుకు వచ్చిన దానివల్ల యీ సేల్సు పడిపోవడంవల్ల ఆ యిబ్బందులు వున్నాయి ఇంకా, ఇతర కారణాలు కూడ అనేకం వున్నాయి ప్రత్యేకమైన సమావేశానికి వారు దియరో ఆంగీకరించారు, అది బెంగుళూరులో జరిగింది. చాల సంతృప్తికరంగా జరిగింది ఉన్ని నూలుగు విషయాలు కూడ రాష్ట్ర ప్రభుత్వాల తరపున వెళ్ళిన మేమే కాకుండా, చేనేతకు సంబంధించిన స్నేహితులు, పెద్దలు, అందులో అనుభవం వున్నవారు—మన రాష్ట్రం నుంచి మరీ ఎక్కువగా కూడ వెళ్ళారు ఇతర రాష్ట్రాలనుంచి వెళ్ళారు, అన్ని సంగతులు వారికి చెప్పడం జరిగింది. డైస్ అండ్ కెమికల్స్ విషయం, ఎక్సయిజ్ డ్యూటీ విషయం. కో-ఆపరేటివ్ సెక్టయిల్స్ ఫ్యాక్టరీస్ విషయం, సేల్సుటాక్సు విషయం యింకా అవుట్ సైడ్ మార్కెటును ఏ ప్పటికప్పుడు కనిపెట్టుటనే విషయం కాకుండా, వారి రుచులకు అనుగుణంగా మనం క్లాత్ తయారు చేయడమే కాకుండా వారికి శేంపుల్స్ కూడ క్రియేట్ చేయడం—అన్ని సందర్భాలు కూడ చర్చించడం జరిగింది ఋణ్ణంగా చర్చించాము. శారీస్ హాండ్లూమ్‌కే రిజర్వు చేయాలి ప్రత్యేకంగా ఒనేమోట కూడ చెప్పడం జరిగింది. చాల ఋణ్ణంగా, సంతృప్తికరంగా జరిగిందని మనవిచేస్తున్నాను ఈ అన్ని విషయాలు డెప్యూటీ ప్రైమ్ మినిష్టరుగారు ఒక్కరే కాకుండా ఆ శాఖలకు సంబంధించిన అందరి అధికారులు—సెక్రటరీస్ కమిషనరు దగ్గరనుంచి, రిజర్వుబ్యాంకు రిప్రజెంటేటివ్‌దగ్గరనుంచి, దానికి సంబంధించిన ఉన్నతాధికారులను ఏడెనిమిదిమందిని కూడతెచ్చారు. సూచనగా ఒకసల్పలిఖితంకూడ ఏర్పడిందను కుంటున్నాను. కాస్త 40 counts and below కు excise duty తీసివేసారు దీనివల్ల 14,15 లక్షలువరకు ఇబ్బంది లేకుండాపోవచ్చును,ఇప్పుడేగురుమూర్తిగారు కూడా 3% నుండి 2% వరకు సేల్సుటాక్సు చేసామని చెప్పారు మద్రాసులో కూడా 2% ఉంది. ఆంధ్ర హాండ్లూమ్ వీవర్సుకు మరొక ఇబ్బంది ఉన్నది, వారికి కావలసిన yarn మన రాష్ట్రంలో ఉత్పత్తి కావడంలేదు. అయిదు లక్షల పై చిలుకు కావలసి ఉంటే లక్ష

పైగా మాత్రమే yarn ఉత్పత్తి అవుతోంది అనేక జిల్లాలో కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు పెట్టుకోవాలనుకున్నాము, కాని అది సాధ్యపడని కారణంచేత రాజమండ్రి, నెల్లూరు, పేరంబగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు I F C వారు సహాయం చేయాలని అన్నాము మహారాష్ట్రలోను, మద్రాసులోను ఉన్న కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు ఆ మాదిరిగా సహాయం చేసారనేమాట దృష్టికి తెచ్చాము ఏప్రిలు 1 నుంచి పచ్చే సంవత్సరంలో కొన్ని ఫ్యాక్టరీలకు అయినా సహాయం జరుగుతుందనే ఆశ ఉన్నదని మనవిచేస్తున్నాను, వీవర్సుగా ఉండేవారు బహుసంఖ్యలో ఉన్నారు కాబట్టి వారిని ఏ ప్రభుత్వమైనా neglect చేసే సంగతి arise కానేకాదు, నిర్లక్ష్యంచేస్తారని అసలే అనడానికి వీలులేదు, నేను చెప్పడం కూడా జరిగింది, అసలే employment లేకుండా ఉండే పరిస్థితులలో వారిని కూడా unemployed గా చేస్తే చాలా విపరీతమైన పరిస్థితులకు దారితీస్తుందని సంఘానికి కూడా ప్రమాదం అని నచ్చ చెప్పడం జరిగింది. కోటయ్యగారు కాని మరొకరు కాని Weavers పట్ల కాని వారి కార్యక్రమాల పట్ల కాని అశ్రద్ధ కాని నిర్లక్ష్యం కాని మరొక భావంకాని ప్రభుత్వానికో ప్రభుత్వంలో ఉండే పురోహ్యక్తికో ఉందని అనుకోవడం పొంపాటు అని మనవిచేస్తున్నాను, వారికి తగినంత సహాయం చేయకపోతే అది వేరే విషయం, ఈ సందర్భంలో వారు మాట్లాడిన పుడు నేను ఇక్కడ లేను, కొంతవరకు గదిలో విన్నాను ఉపన్యాసం చూచినట్లయితే దుర్వాస మహాముని వేషము వేసినట్లుగా కనబడుతుంది, అంత ఉద్రేకానికి కోపానికి అవకాశమేలేదు, ఏదైనా అనుమానం ఉంటే సంక్షిప్తంగా నాతో చెప్పి ఉండవచ్చును నేను తప్పకుండా చూస్తాను, చూడవలసిన అవసరం ఉంటుంది ఏమైనప్పటికి పాపం డిప్యూటీ స్పీకర్ అటు మొగం పెడితే వినండి అధ్యక్ష అని బ్రహ్మాండమైన ప్రళయం జరిగినట్లు ఆకాశం ఊడిపడ్డట్లు చెప్పడంవల్ల ఎవరైనా ఆ మాదిరిగా చెబితే cause advance అవుతుందని అనుకుంటారేమో కాని అది పొరపాటు అని మనవిచేస్తున్నాను They will be the people who will harm the cause by unnecessarily making allegations That is not a proper thing, Sir

శ్రీ జి అచ్చన్న —గట్టిగా మాట్లాడుతూ చెప్పిన సంగతులు చేయము అని అన్నమా ? కోపంతో మాట్లాడిన వారిసనులు చూడము అని అర్థం చేసుకోవచ్చునా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నేను చెప్పింది అర్థం చేసుకోండి, అసందర్భంగా అనవసరమైన ఉద్రేకి ఆవేశాలతో ఉపన్యాసాలు జేస్తే వారి మనస్సులో ఏది అనుకున్నారో దానికి వారే ఇబ్బంది కలుగచేస్తున్నారని నేను అంటున్నాను, నేను చేయను అనికాదు కోపంతో చెప్పినా చేస్తాను, నెమ్మదిగా చెప్పినా చేస్తాను, రెంటికి పర్యవసానం ఒకటే వారు తాత్కాలికంగా వచ్చిన ఉద్రేకంలో మాట్లాడి ఉంటారని అనుకుంటాను, ఏమైనప్పటికి—పవర్ లూమ్సు విషయమే తీసుకొనండి, మాకు ఏమైనా హోండ్లూం వీవర్సుపై పవర్ లూమ్సు తెచ్చి రుద్ది వీవర్సుకు వృత్తి పోగొట్టి ఏదో చేయాలని కాని మరొక మహానుభావుడికి ఏ vested interests కో సహాయం చేయాలని కాని కోరికలేదు, అసలుపరిస్థితి ఏమిటి? ప్రక్క రాష్ట్రాలలోనున్న పవర్ లూమ్సును పెట్టి వాటివల్ల produce అయ్యే yarn ను మన రాష్ట్రంలోనికి తక్కువ ధరలకనై

వేస్తుంటే ఏమి అవుతుందనేది ఆలోచించాలి దానికి నిరోధించే శక్తి సామర్థ్యం ఉంటే కాని కేంద్ర ప్రభుత్వానికే పవర్ లూమ్సు వద్దనే భావం వస్తే కాని మాకేమీ ఆక్షేపణలేదు మాకు ఎప్పుడు వారి employment తీసివేయాలనే కోరిక ఉండదు నేను చాలా రోజులక్రితం నారాయణపేట వెళ్ళాను అక్కడ వారందరు పవర్ లూమ్సు కావాలి అన్నారు ఎందుకు అన్నారు ? అభిమానం చేతకాదు ప్రక్క-ఉన్న మహారాష్ట్రలో పవర్ లూమ్సుపై produce చేసి dump చేస్తున్నారు. వారు suffer అవుతున్నారు ఆ సందర్భంలో ఏమిచేయాలనేది ఆలోచించాలి మనకు ఏది సాధ్యమయితే అది చేయాలి గురుమూర్తిగారికో లక్ష్మణ్‌గారికో నాకో పవర్ లూమ్సు ఉంటేనేకాని దేశం బాగుపడదనే అభిప్రాయంలేదు. What is it that you have to do under a particular circumstance and situation? When there are compelling reasons, when you are not able to avoid and if you avoid in later year your State will be at a disadvantage, then it is necessary for us to consider. Therefore it is only from that angle and not because some of us are attached to X, Y, Z అధ్యక్ష, సాధారణంగా వారు ఇంత తీవ్రమైన విమర్శచేయకపోతే నేను ignore చేసేవాణ్ని. విమర్శచేసినపుడు అనవసరంగా మంత్రిగారిపై నిందవేసినప్పుడు పత్రికలలో వస్తుంది మంత్రిగారిపై నిందపడింది ఇదేమి అన్యాయం అని సగం మంది అనుకుంటారు, కాని అది ఎంత damage కలిగిస్తుంది ? అన్యాయం, అక్రమం ఏదైనాఉంటే తప్పకుండా ఖండించవలసిందే నేను ఒకటి మనవిచేస్తున్నాను, వినండి, అధ్యక్ష రెండు విషయాలు చెప్పారు ఒకటి_purchase of machinery for spinning mills at Nellore and Rajahmundry నేను చదవడంలేదు రికార్డులనుంచి చెబుతున్నాను నేను చెప్పే విషయాలు they are borne by records, naturally మేము ఎప్పుడు సమాధానం చెప్పినా borne by record, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు ఎట్లా పని చేస్తున్నాయో, వారి plans గురించి purchases గురించి advise చేయడానికి state level లో ఒక కమిటీ ఉంది ఎవరెవరు అందులో ఉన్నవారు ? Secretary, Industries Department, Director of Handlooms, మూడు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సుయొక్క ముగురు Chairman, Chief Engineer, Electricity Board, Chief Engineer, D B R Mills, Chief Engineer, Telangana Spinning Mills, Chief Engineer, Azamjahi Mills etc వారు కొంత equipment కు 10 లక్షలకో, 11 లక్షలకో tender పిలిచారు రెండర్లు వచ్చిన తరువాత ఆ కమిటీవారు కూర్చుని 14 అగస్టు 1967న మంచి offers తెచ్చుకోవాలంటే ఏ firms కు బాగా పేరు ప్రతిష్టలు ఉన్నవో ఆ firms తో negotiate చేసి standard quality equipment కొనాలని ఆ కమిటీవారు నిర్ణయించారు. అందులోనే సీమన్సు, క్రాంప్టన్సు, జి ఈ సి కంపెనీలతో నెగోషియేటు చేయవలసినదని వారు నిర్ణయించుకున్నారు వారితో నెగోషియేటు చేసిన తరువాత లోయస్టు ఆఫరుకి దానిని సప్లయి ఎరక్షను చేసేటట్లుగా వారు నిర్ణయించుకున్నారు. ఒకవేళ అందరూ ఒకటే రేటు గనుక యిచ్చినట్లయితే యీ ఆర్డరులోనే ప్రిఫరెన్సు ఆ మాదిరిగా మాజు చేయవలసినదని నిర్ణయించుకున్నారు. దీనికి ఒక సబ్‌కమిటీ యేర్పాటు చేసినారు

చీఫ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ ఆపరేషను, డైరెక్టర్ ఆఫ్ హాండులూము అందు మెంబర్లయిన్, చైర్మను, రాజమండ్రి కోఆపరేటివు స్పిన్నింగు మిల్లు, మానేజింగు డైరెక్టరు, నెల్లూరు కోఆపరేటివు స్పిన్నింగు మిల్లు, ఎలక్ట్రికలు యింజనీరు, డిఐఆర్ మిల్లు వారితో సబ్‌కమిటీ యేర్పాటుచేసి నెగోషియేటు చేయమన్నారు అధ్యక్షా, వారుమళ్ళా ఒక 15 రోజులలోనే మీటయి నేను చెప్పినటువంటి 3 ధర్మాని నెగోషియేషన్సుని పిలిచినారు వారు యేమని ప్రొసీడింగ్సు చేసినారంటే సర్టన్ పాయింట్సు యేవో క్లారిఫై చేయమన్నారు ఇటువంటివి క్లారిఫై చేయడం, ఒక సీలు కవరులో వారియొక్క ఆపర్సును పంపడం, తరువాత నెక్స్టుడే వీళ్ళు అన్నీ ఓపెను చేసి దానిని డిసైడుచేయడం అనేటటువంటి మాట చేసినారు సర్, ఈ కంపెనీస్ చూసిన తరువాత యీ మాదిరిగా వారు వచ్చినారండి. అధ్యక్షా మనం సీమన్సు జి ఈ సీ, క్రాంప్టన్సు, యిండులో సీమన్సువారు యిచ్చినటువంటి రిపైజ్డు ఆఫరు ప్రకారం లోయస్టు అని, దాని తరువాత నేచురల్ కదండీ రిప్రజెంటేషన్సు ఫ్రం అదర్ కంపెనీస్ వచ్చింది వారు రిప్రజెంటు చేసినారు రిజెన్ రిప్రజెంటేషను, ఏమని? అయ్యా, సీమన్సు కంపెనీవారికి ఒక క్రెడిట్ యిండియను సబ్‌స్టిట్యూటుచేసే అవకాశం యిచ్చినారు మా కంపెనీసును కొన్ని ఐటెమ్సుకు మాత్రమే మమ్మలను క్లారిఫై చేయమన్నారు ఈ ది అన్‌ప్లెజెంట్ ఎక్సాంపేజి టు వన్ పార్టీ అని మినిస్టరుగారికి రిప్రజెంటు చేసినారు దానిని మినిస్టరుగారు యీక్వలు ఆపర్ట్యునిటీస్ అందరికి యివ్వవలసినదని వారు వ్రాసినారు వ్రాసిన తరువాత పైలు నా దగ్గరికి కూడా వచ్చింది నేను కూడా చెప్పినాను నేను అప్పుడు మళ్ళా స్పెషలు శక్రటరీగా ఉన్నటువంటి వి కె రావు, ఐ సి యస్ వారిని పిలిపించి మాట్లాడి క్లియరు స్పెసిఫికేషనుతో యీచ్ ఐటంపైన ఒక 15 రోజులకు తక్కువ కాకుండా టైము యిచ్చి టెండర్సు పిలవవలసినదని చెప్పినాము దీనిలో మంత్రిగారు చేసిన పొరపాటు యేమిటి టెండర్సు రీవు అయినవి, ఎగ్జామినేషను చేస్తున్నారు బహుశా వారు యిచ్చిన కొటేషన్సు కొదమ స్పెసిఫికేషన్సుకి కథక సరిపోతే యిప్పుడు బాల్లు ఫిగర్సునుబట్టి లక్ష రూపాయలు ప్రభుత్వానికి లాభం వస్తుంది దీనిలో మంత్రిగారు చేసినటువంటి పొరపాటు యేమిటని అడుగుతున్నాను లేకపోతే యెవరైనా సీమన్సు కంపెనీలో యింటరెస్టు ఉన్నటువంటివారు ఒక మాట చెబితే అది బజారులో చెప్పుకుంటే న్యాయమా, అధ్యక్షా And I think the Minister did well ఎప్పుడైతే ఒక కంపెనీ ఫేవరు చేస్తున్నారు అని రిజెను యాలిగేషను వచ్చినప్పుడు దాని ఎంక్వయిరీ చేయించి అందరికీ టెండర్సుకు అవకాశం యిచ్చి 15 రోజులు టైము యిచ్చి పిలిచి ప్రభుత్వానికి లాభం వస్తే యెవరైనా సీమన్సు కంపెనీ భాగస్తుడో లాభం పొందుతున్న వాడో వచ్చి కిటుర్లు చెప్పేయగానే శాసనసభలో ఒక మంత్రిపైన యీ మాదిరి నిందవేస్తే ఎంత ప్రమాదకరమైన సంగతి అధ్యక్షా, రెండవ విషయంకూడా మీకు మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —చిన్న మనవి స్పెసిఫికేషన్సు మూడవ స్టేజిలో యివ్వమన్నారా? మొట్టమొదట ఫ్యాక్టరీసుకు కావలసినవి యెంతెంత కావాలని స్పెసిఫికేషన్సు యివ్వలేదా? సెకండు స్పెసిఫికేషన్సు యిచ్చామన్నారు చాలాసంతోషం ఎవరో పడితే వారికి స్పెసిఫికేషన్సు లేకుండా మూక ఉమ్మడిగా టెండర్సు పిలిచారా

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — స్పెసిఫికేషన్సు లేకుండా యెట్లా పిలుస్తాము? స్పెసిఫికేషన్సుతో పిలిచినారు మ్యగ్గురు కెండర్సు పెట్టినారు దానికి ఫేటు లెవెలు సబుకమిటి యేర్పాటు చేసుకున్నారు నెగోషియేటు చేయమన్నారు చేసిన తరువాత ఒక అభిప్రాయానికి వచ్చినారు ఫలానావారికి యిద్దామని అనుకుంటున్నారు ఇంత కంప్లయింటు వచ్చినది, ఒకరికి అన్ ఫెయిర్ ఎడ్వాంటేజ్ యిస్తున్నారు మొత్తం ఐటమ్సు రీకెండరు చేసే అవకాశం ఒక కంపెనీకి యిచ్చి కడమ కంపెనీస్ కొన్ని ఐటెమ్స్ చేంజి చేసే అవకాశం యిచ్చారు. అన్ ఫెయిరు ఎడ్వాంటేజ్ అన్నప్పుడు Call for fresh tenders, give fortnight's time and give clear specifications and invite fresh tenders–

శ్రీ ప్రగడ కోటయ్య — ఒక సబ్మిషన్ సర్, ముఖ్యమంత్రిగారు మాట్లాడడంలో వారు ఒకిడిని చాలా సీరియసుగా అంటూ వారు మాట్లాడేభాష చాలా సీరియసుగా మాట్లాడినారు ఒక విషయం స్పష్టపడింది నేను చెప్పింది యేమిటంటే మిల్కుకి యెలక్ట్రిక్ కలు యెక్విప్మెంటు కావాలని హయ్యస్టు స్టేటు లెవలు బాడీ దానిలో ఇండస్ట్రీస్ శక్రటరీ, చీఫ్ యింజనీరు, అనేకమంది పెద్దలు అందులో ఉన్నారు వారు తప్పుచేసి ఉంటారని నాలాంటివారు ఊహించడం చాలా పొరపాటు అది మంత్రిగారికి ప్రభుత్వానికి తట్టి ఉండవచ్చు ఎందుకంటే వారందరు కలిసి చీఫ్ ఇంజనీరు ఇచ్చినటువంటి స్పెసిఫికేషన్సు ప్రకారం ఎక్విప్మెంటుకోసము కెండర్సు పిలిచి ఒకతనిని అనుకున్నారు తరువాత యింతమంది ఉన్నటువంటి ఆఫీసర్సు అందరు పొరపాటు చేశారు అని ప్రభుత్వం అభిప్రాయపడుతూ ఉంటే నేను యేకీభవిస్తున్నాను. చేసేది యేముంది ముఖ్యమంత్రిగారు చెప్పినదానినిబట్టి కన్క్లూషను అది మామూలుగా వారు చేసిన చర్యకు లాభం వచ్చింది అంటే I am very happy about it

Sri K. Brahmananda Reddy —I hope the hon Member will regret having said something ఆర్టసిల్క్ అని ఒకటి ఉంది, ఈ ఆర్టసిల్క్ లేకపోయినా పరవా లేదేమో అధ్యక్ష మనకు రెండు లక్షల పైచిల్లర లూమ్సు ఉన్నాయి

Mr Speaker —The whole thing is artificial.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆర్టసిల్క్ యార్ను వచ్చేటటువంటిది 2 లక్షల పైచిల్లర సుమారు ఉంది దీనిలో 86 షేలు బ్లాకు లిస్టు చేశారు. అంటే వారు మిస్యూజు చేశారో యేమయినా అదరు డిఫికల్టీస్ ఉన్నాయో బ్లాకు లిస్టు అయిపోయినాయి. మాకు యింత వచ్చిందని స్టేటు ట్రేడింగు కార్పొరేషను వారు మీకు యెంత ఆర్టసిల్క్ యార్ను కావాలని యెంత ఎలాట్మెంటు కావాలని అంటే డైరెక్టరు ఆఫ్ హాండలూమ్సు చెప్పినారు మాకు ఎన్ని ఉన్నప్పటికి ఒరిజనలు 1,28,583 ఉన్నాయి. దాని బేసిసు పెన అలాట్ చేయాలని చెప్పినారు. డైరెక్టర్ ఆఫ్ హాండ్లూమ్సు ఎస్ టి సి వారికి వ్రాసినారు సర్, మళ్ళా సబు ఎలాట్మెంట్సు వచ్చినప్పుడూ ఆయను యింకా కొన్ని ఫీల్డు ఆఫీసర్సు యొక్క రికమెండేషన్సు పైన యింకా కొన్ని అసోసియేషన్సు గాని లూమ్సుగాని బ్లాకు లిస్టు చేయవలసిన అవసరముందని చెప్పినారు, ఇంకా కొన్ని, 86,000 కాకి, 47,796 లూమ్సు 32,033 కోఆపరేటివు ఫీల్డులో, 15,763 పవర్ లూమ్ది కోఆపరేటివు ఫీల్డులో

ఆంధ్రప్రదేశ్‌లో భూమి తనఖా బ్యాంకింగు వ్యవస్థ సమాఖ్య రూపంలో వున్నది తాలూకా స్థాయిలో ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు వున్నాయి. ఇవి రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు అనుబంధించబడినాయి

రాష్ట్రంలో 189 తాలూకాలు వుండగా వాటిలో 178 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు పనిచేస్తున్నాయి ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాలు అటవీ ప్రాంతాలతో కూడిన ఇతర తాలూకాలు కూడా ఇదివరకే ఈ భూమి తనఖా బ్యాంకుల క్రిందికి తేబడినాయి

భూమి తనఖా బ్యాంకులు ఏటా ఇచ్చే రుణాలు క్రమంగా పెరుగుతున్నాయి వాటి పెరుగుదల ఈ క్రింది విధంగా వున్నది

సంవత్సరం	పంపిణీ చేసిన రుణాలు (రూ లు లక్షలలో)
1960-61	62
1964-65	446
1966-67	1022

ఆ విధంగా 1966-67 లో పంపిణీ చేసిన రుణాలు 1964-65 లో పంపిణీ చేసిన రుణాలకు $2\frac{1}{4}$ రెట్లు పైగా పెరిగాయి 30-6-1967 తేదీనాటికి ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల నుండి రావలసిన రుణాల మొత్తం రూ 3,653 95 లక్షలు

(ఎ) పరపతి సౌకర్యం

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు లిమిటెడు రుణాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ 42 లక్షల స్వల్పకాలిక పరపతి సమకూరుస్తున్నది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదునుండి తీసుకొనదలచిన రూ. 250 లక్షల నగదు పరపతిని బ్యాంకు తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం వరుసగా రెండేళ్లపాటు హామీ ఇచ్చింది

ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార బ్యాంకు నుండి తీసుకొన్న రూ 60 లక్షల నగదు పరపతికి కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది

(బి) ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు జారీచేసిన డిబెంచర్లకు ప్రభుత్వ హామీ

బ్యాంకు రూ 50 కోట్ల గరిష్ట పరిమితి మేరకు జారీచేసిన డిబెంచర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చింది ఈ గరిష్ట పరిమితిని రూ 75 కోట్లకు పెంచే విషయం పరిశీలనలో వున్నది

(సి) దీర్ఘకాలిక తక్కావీ రుణాలు.

ఆపదలో ఇచ్చే తక్కావీ రుణాలు, ప్రత్యేక పనులకోసం ఇచ్చే రుణాలు మినహా దీర్ఘకాలిక రుణాలన్నిటిని భూమి తనఖా బ్యాంకులద్వారా ఇవ్వడానికి ప్రభుత్వం తక్కావీ రుణాలు ఇచ్చే పనిని భూమి తనఖా బ్యాంకులకు బదిలీ చేసింది. పంచాయితీ సమితిగాని దాని సంబంధించిన స్థాయి సంఘంగాని తక్కావీ రుణాల దరఖాస్తులను పరిష్కరించి భూమి తనఖా బ్యాంకులకు తుది సిఫార్సులు చేస్తాయి బ్యాంకులు రుణాలను మంజూరు చేసి పంపిణీ చేస్తాయి.

దీర్ఘకాలిక తక్కావీ రుణాలు మంజూరు చేయడానికి లభ్యమయ్యే పైకం మేరకు బ్యాంకు జారీచేసిన డిబెంచర్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నది ఈ కార్య నిమిత్తం బ్యాంకు తన మామూలు వనరులనుండి సమాన మొత్తాన్ని పంపిణీ చేయడానికి పూనుకున్నది

దీర్ఘకాలిక తక్కావీ పథకం క్రింద రుణాలు జారీచేసేందుకై బ్యాంకు డిబెంచర్లకు ప్రభుత్వం 1966-67 లో రూ 137 72 లక్షల మొత్తాన్ని ఇచ్చింది ఈ పైకంతోసహా రూ 10 22 కోట్ల మొత్తాన్ని అభివృద్ధి కార్యాల రుణాలకోసం బ్యాంకు పంపిణీ చేసింది

దీర్ఘకాలిక తక్కావీ రుణాలు జారీచేసే నిమిత్తం బ్యాంకు డిబెంచర్లలో పెట్టుబడికి ప్రభుత్వం 1967-68 లో రూ 119 84 లక్షల మొత్తాన్ని కేటాయించింది ఈ డిబెంచర్లకు కేంద్ర ప్రభుత్వం కూడా రూ 116.00 లక్షలు ఇవ్వడానికి సమ్మతించింది జరుగుతున్న సంవత్సరంలో కనీసం రూ 10 కోట్లు పంపిణీ చేయడానికి బ్యాంకు ఒక కార్యక్రమాన్ని రూపొందించింది రూ 10 కోట్లు పంపిణీ చేసే లక్ష్యాన్ని బ్యాంకు 1967-68 సంవత్సరం ముగిసేలోగా సాధించగలదని ఆశించబడుతున్నది బ్యాంకు డిబెంచర్లలో పెట్టుబడి పెట్టడానికి 1968-69 బడ్జెటు అంచనాలలో రూ 126 లక్షలు కేటాయించబడింది

(డి) ప్రత్యేక ఆయకట్టు అభివృద్ధి పథకాలు :

ఈ బ్యాంకు తన మామూలు రుణకార్యకలాపాలకు తోడు నాగార్జునసాగరు, కె సి కెనాలు, కడెం, తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టు ప్రాంతాలలో ఆయకట్టు అభివృద్ధికి ప్రత్యేక పథకాలను చేపట్టింది సాంద్ర నీటిపారుదల వ్యవసాయం నిమిత్తం ప్రాంత అభివృద్ధి పథకాలను కూడా ఈ బ్యాంకు చేపట్టుతున్నది ఇందు కోసం ఈ సంవత్సరం పెట్టుబడి వినియోగంలో 90% మేరకు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను నుండి రీఫైనాన్స్ సౌకర్యాలు లభ్యమౌతున్నాయి. అంచనా వినియోగం మొత్తాలు, ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తాలు, ఆ పైకాలతో అభివృద్ధి పరచిన భూమి విస్తీర్ణం వివరాలు ఈ దిగువ తెలుపబడ్డాయి

	పథకం పేరు	ఆర్థిక సహాయం (రూ లక్షలలో)	అభివృద్ధి పర్చ వలసిన భూమి (ఎకరాలలో)	పంపిణీ చేసిన మొత్తం (రూ లక్షలలో)	రుణాల క్రిందికి వచ్చిన భూమి (ఎకరాలలో)
1	నాగార్జునసాగరు	330 80	2 90 లక్షలు	450 73	1 61 లక్షలు
2	కడెం	65 00	0 25 ,,	65 21	0.22 ,,
3	కె. సి కెనాల్	135 00	0 50 ,,	138 22	0.43 ,,
4	తుంగభద్ర ఎగువ కాల్వ మొదటి దశ (మధ్య పెన్నారు)	50 00	0 21 ,,	51.00	0.15 ,,
5	డిటో రెండవదశ	71 00	0 235 ,,	0 48	0.00135 ,,

ఈ సందర్భంలో నాగార్జునసాగరు ప్రాజెక్టు క్రింద ఆయకట్టు అభివృద్ధికి సంబంధించిన ప్రగతి ప్రత్యేకంగా పేర్కొనదగ్గది ప్రాజెక్టు క్రింద 6.50 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించబడగా తొలి ఏడాదిలోనే సుమారు 4 లక్షల ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి నీటి సాగు పంటలు వేయడం జరిగింది ఘామి తనఖా బ్యాంకులు ఆయకట్టుదార్లకు సమకూర్చిన డబ్బుతోటి ఇందులో 1.40 లక్షల ఎకరాలు అభివృద్ధి చేయబడ్డాయి ఆయకట్టు అభివృద్ధికోసం ప్రాజెక్టు ప్రాంతంలో పనిచేస్తున్న ఐదు బ్యాంకులు రూ 450.73 లక్షలు అప్పులిచ్చాయి

1967 నవంబరులో ఈ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. శివరామన్ ఈ క్రింది విధంగా ప్రశంసించారు —

"ఆగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషనుయొక్క భూమి పునరుద్ధరణ కార్యక్రమం క్రింద విశేషమైన కృషి జరిగింది బ్యాంకు కడు శ్లాఘనీయంగా సేవచేస్తున్నది"

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టరూ, ఆగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను చైర్మనూ అయిన శ్రీ పి. ఎన్. దాబ్రి 1968 జనవరి మాసంలో ఆయకట్టు ప్రాంతంలో పర్యటించి పెక్కు గ్రామాలను, పొలాలను సందర్శించిన మీదట, ఆయకట్టు అభివృద్ధి విషయంలో సాధించిన ప్రగతిపట్ల ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ శాఖల మధ్యగల సంపూర్ణ సమన్వయంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు ఆగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను ఇదివరలో వెలిబుచ్చిన సందేహాలను దృష్టిలో వుంచుకొన్నప్పుడు, శ్రీ బి శివరామన్‌గారి ప్రశంసా వాక్యాలు, శ్రీ దాబ్రిగారి అభిప్రాయాలు ఆయకట్టు అభివృద్ధి విషయంలో మనం జరిపిన కృషినిగురించి సాధించిన సమన్వయాన్ని గురించి బహుదా విశదీకరిస్తాయి నాగార్జునసాగరు ప్రాజెక్టు విషయములో జరిగినట్లు నీరు విడుదలచేసిన మొదటి సంవత్సరంలోనే సుమారు 65 శాతం ఆయకట్టు అభివృద్ధి చెందడమనేది మన దేశంలోనేకాదు ప్రపంచంలోని ఏ ప్రాజెక్టు చరిత్రలోనూ లేదు ఆ విధంగా మనం నాగార్జునసాగరు ప్రాజెక్టు విషయంలో ఒక చరిత్రనే సృష్టించాము ఈ అఖండ విజయానికి కారణభూతులైన సహకార, వ్యవసాయ, పబ్లిక్‌వర్క్స్ (ప్రాజెక్టు విభాగం) రెవిన్యూశాఖల అధికార్లు, ప్రాథమిక భూమితనఖా బ్యాంకులు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు, ఆయకట్టుదార్లు ఎంతో అభినందనీయులు

(ఇ) ప్రాంత అభివృద్ధి పథకాలు

పైన తెల్పిన ఆయకట్టు అభివృద్ధి పథకాలకుతోడు ఇతరప్రాంత అభివృద్ధి పథకాలుకూడ చేపట్టబడినాయి రూ 37.00 లక్షల ఖర్చుయ్యే గన్నవరం, నూజివీడు తిరువూరు తాలూకాలలో నీటిపారుదల అభివృద్ధికోసం మూడు పథకాలను (బావులు త్రవ్వడం, ఆయిలు ఇంజన్లు, పంపుసెట్లు నెలకొల్పడం) ఆగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను మంజూరుచేసింది. రూ. 669.00 లక్షల వినియోగంతో ఇదివరకే రూపొందించబడిన మరో 16 పథకాలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ప్రతి

రెవిన్యూ డివిజనుకు కనీసం ఒక పథకం చొప్పొందించాలని సంబంధించబడింది ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించాలని కలెక్టర్లను కోరడం జరిగింది. మొత్తం 19 పథకాలతోసహా ఇంతవరకు 56 పథకాలు బ్యాంకులకు అందాయి

ప్రభుత్వం ఆమోదించిన లేదా అవసరమైన మంజూరునిమిత్తం అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషనుకు పంపిన ప్రాంత అభివృద్ధి పథకాలు (ఆయకట్టు అభివృద్ధి పథకాలు మినహా) ఈ దిగువ వివరించబడ్డాయి

జిల్లా పేరు		పథకం పేరు	ఆర్థిక వినియోగం (రూ లక్షలలో)	స్కీమోజనంపొందే ప్రాంతం (ఎకరాలలో)
విశాఖపట్నం	1	నెల్లిమర్ల	12 00	3,500
తూర్పుగోదావరి	2	పిఠాపురం	15 00	1,600
	3	శంకవరం	50 00	3,200
	4	అన్నవరం	42 00	3,800
పశ్చిమ గోదావరి	5	చింతలపూడి	28 00	2,500
కృష్ణా	6	గన్నవరం	7 00	1 000
	7	నూజివీడు	10 00	1,000
	8	తిరువూరు	20 00	2 000
	9	నూజివీడు	25 00	2,100
నెల్లూరు	10	కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట	30 00	4,500
కర్నూలు	11	బనగానపల్లి, నంద్యాల	25 00	1,500
మెదకు	12	సంగారెడ్డి	50 00	2,500
	13	మెదకు రామాయణపేట	50 00	2,500
కరీంనగరు	14	హుజూరాబాదు	30 00	2,000
	15	భీమదేవరపల్లి	30 00	1,800
వరంగల్లు	16	జనగాం	85 00	10,000
నల్గొండ	17	ఆలేరునది బేసిను	28 00	2,800
నిజామాబాదు	18	భీంగల్	65 00	7,000
	19	గాంధారిలోయ	48 00	3,500

అనేక ఆయకట్టు అభివృద్ధి పథకాలకోసం బ్యాంకు డిబెంచర్లలో పెట్టుబడి పెట్టడానికి 1968-69 బడ్జెటు అంచనాలలో రూ 73 లక్షల మొత్తం కేటాయించబడింది

పరపతి పాస్ బుక్కులు

ఇలాంటప్పుడు రైతులు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు పేరిట లేదా ప్రభుత్వం పేరిట తమ భూమిని కుదువపెట్టడంలో కాల్యవిధానపరంగా అనేక ఇబ్బందులకు గురి అవుతుండడంచేత షెడ్యూల్డ్ బ్యాంకులు ప్రత్యేక పథకాలద్వారా కల్పించబడ్డ పరపతి సౌకర్యాల ప్రయోజనాలను వారు పూర్తిగా వినియోగించుకోలేక పోయారు రైతులు సులభంగాను, సకాలంలోను పరపతి పొందడానికి వీలుగా పరపతి పాస్ బుక్కుల ప్రాతిపదికపై వారికి రుణాలు మంజూరు చేసే సూత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది ఈ పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి చట్టబద్ధమైన, పరిపాలనాపరమైన కొన్ని ఇబ్బందుల మూలంగా దాన్ని అమలు పర్చడానికి సాధ్యంకాలేదు అయినప్పటికి ప్రయోగాత్మక చర్యగా మొట్టమొదట రాష్ట్రంలోని ఆరు తాలూకాలలో పాస్‌బుక్కు పద్ధతిని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం తల పెట్టింది

సహకార వ్యవసాయ పథకం

ఆంధ్రప్రదేశ్‌లో సహకార వ్యవసాయ పథకం మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టబడింది ఆహారోత్పత్తిని అధికం చేయడంకోసం ఉమ్మడి లేక సమష్టి తరహా సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయాలని ఈ పథకం ఉద్దేశిస్తున్నది దీనికితోడు భూమిలేని వ్యవసాయ కూలీలకు, చిన్న తరహా వ్యవసాయదారులకు లాభదాయకమైన పని కల్పించడానికికూడా ఇది ఉద్దేశిస్తున్నది

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో సుమారు రూ 2 50 కోట్లు వినియోగంతో 1700 సహకార వ్యవసాయ సంఘాలు ప్రారంభించాలని సంకల్పించబడింది దీనిలో 75 శాతం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలదు 1967-68 లో 52 సంఘాలు రిజిష్టరయ్యాయి 31-12-1967 తేదీ నాటికి మొత్తం 466 సంఘాలున్నాయి కేంద్ర ప్రభుత్వం వారు తమ వాటా ద్రవ్యాన్ని విడుదల చేయడానికి ఇటీవలే సమ్మతించారు ఈ పైకం ఈ సంవత్సరంలో ఖర్చు చేయబడుతుంది రూ 7 80 లక్షల మేరకు కేటాయింపు జరిగినట్లు కలెక్టర్లకు తెలియజేయబడింది వారు ఈ మొత్తాన్ని సంఘాలకు పంపిణీ చేయగలరని ఆశించబడుతున్నది 1968-69 లో కూడా రూ 7 80 లక్షల వినియోగంతో 350 సంఘాలు ఏర్పాటు చేయడానికి సంకల్పించబడింది

తూర్పు గోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతానికి ప్రత్యేక పైలట్ పథకం

ఈ పథకం క్రింద, 13,500 ఎకరాల ప్రభుత్వ లంక, బంజరు భూములలో 135 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ప్రారంభించబడినాయి లంక భూములను 10 సంవత్సరాల వరకు ఈ సంఘాలకు కౌలుకివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది ఈ ప్రాంతంలో మరో 75 సంఘాలు ఏర్పాటు చేయడానికి ఉద్దేశించ బడింది

కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతానికి బృహత్ ప్రణాళిక

సుమారు 29,017 ఎకరాల విస్తీర్ణంగల ప్రభుత్వ లంక భూములు, బంజరు భూములలో 100 సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలను 3 సంవత్సరాల

దళవారీ కార్యక్రమంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఒక బృహత్ప్రణాళికను మంజూరు చేసింది ఈ భూమిలో 10,900 భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు నివాసం కల్పించడానికి, వారికి లాభదాయకమైన పని కల్పించడానికి ఈ బృహత్ప్రణాళిక ఉద్దేశించబడింది 31-12-67 వరకు 98 సంఘాలు రిజిస్టరయ్యాయి ఈ 98 సంఘాలలో 31 సంఘాలకు మాత్రం 1,550 ఎకరాల భూమి యివ్వబడింది లభ్యమైన భూమి ఇప్పుడు సర్వే చేయబడుతున్నది ఆ భూమి సంఘాలకు సాధ్యమైనంత త్వరలో ఇవ్వబడుతుంది

ప్రభుత్వ బంజరు భూములను సేద్యార్హం చేయడంకోసం
కేంద్ర ప్రతిపాదిత పథకం

భూములను సేద్యార్హం చేయడంకోసం, భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రత్యేకనివాసం కల్పించడం కోసం 250 ఎకరాలు, అంతకు పైబడి విస్తీర్ణంగల ప్రభుత్వ బంజరు భూమి బ్లాకుల్లో సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది ఇంతవరకు 44 సంఘాలు ప్రారంభించ బడినాయి, మరో 15 సంఘాలు ఏర్పాటు చేయడానికి తలపెట్ట బడింది

సేద్యార్హపు పనులకోసం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోని 13 సంఘాలకు 1967-68 లో రూ 3 60 లక్షలు మొత్తం ఇవ్వబడింది 1968-69 లో రూ. 3 లక్షలు కేటాయించ బడింది

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

ప్రస్తుతం రాష్ట్రంలో 10 సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయి అందులో 8 ఫ్యాక్టరీలు చక్కెర ఉత్పత్తి చేస్తున్నాయి భీమసింగి, జమీరాబాదులలోని మిగిలిన రెండు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకార చక్కెర ఫ్యాక్టరీలు వాటా మూలధనంలో భాగస్వామ్యం వహించడం ద్వారాను, బ్లాకు మూల ధనం, నిర్వహణ మూలధన అవసరాలకుగాను ఫ్యాక్టరీలు తీసుకొనే ఋణాలకు హామీలనివ్వడం ద్వారాను వాటికి సహాయం చేస్తున్నది ఇంతవరకు సహకార చక్కెర ఫ్యాక్టరీల వాటాలలో రాష్ట్ర ప్రభుత్వం రూ 1.15 లక్షల మొత్తాన్ని పెట్టుబడి పెట్టింది తిరిగి చెల్లింపుకు హామీ ఇచ్చిన ఋణాల మొత్తం రూ 391.16 లక్షలు 1964-65 వరకు ఈ ఫ్యాక్టరీలు క్రమాభివృద్ధి చెందుతూ వచ్చాయి కాని దురదృష్టవశాత్తు అప్పటినుండి తీవ్రమైన అనావృష్టి పరిస్థితుల ఫలితంగా చెరకు దిగుబడి, ప్రమాణాలకు సంబంధించి దెబ్బ తగలడం జరిగింది చెల్లింపు ధరలు అధికంగా వున్నందువల్ల చెల్లింపు ఉత్పత్తికి చెంకును మళ్ళించ బడుతున్నది. అందుచేత సహకార చక్కెర ఫ్యాక్టరీలు పూర్తి శక్తితో గానుగాడ డానికి కావలసిన చెరకును పొందలేక పోతున్నాయి. దీనివల్ల దిగుబడి తక్కువగా ఉంటున్నది ఆ దిగుబడి లాభసాటిగా లేదు ప్రస్తుత సంవత్సరంలో కూడ పరిస్థితులు మెరుగుగా లేవు

1966-67 గానుగఆడే కాలంలో 3 30 లక్షల టన్నుల చెరకును గాను గాడించి 2 86 లక్షల క్వింటాళ్ళ చక్కెరను ఉత్పత్తిగా చేయగా 15-2-1968 కి ఫ్యాక్టరీలు 3.40 లక్షల టన్నుల చెరకును గానుగాడించి 3 09 లక్షల క్వింటాళ్ల చక్కెరను ఉత్పత్తిచేశాయి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పాక్షిక కంట్రోలు తొలగింపు అనే కొత్త చక్కెర విధానం ప్రస్తుత సంపత్సరంలో ఈ పరిశ్రమలోని ప్రత్యేక అంశం ఈ విధానాన్ని అనుసరించి ప్రస్తుత సంవత్సరంలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తి నుండి 40 శాతం స్వేచ్ఛగా మార్కెట్లో అమ్ముకోవచ్చును దీన్ని చెరకు ఒక్కింటికి కనీసపు ధర రూ 53 60 ల నుండి రూ 73 70 ల వరకు పెంచబడింది కొత్త చక్కెర విధానంలోను, బహిరంగ మార్కెట్ చక్కెరకు ఎక్కువ ధర వచ్చే అవకాశాలుండడంవల్లను, సహకార చక్కెర ఫ్యాక్టరీలకు విడుదల చేసిన మెట్రిక్ టన్ను చెరకుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసపు ధర రూ 73 70 లకు బదులు మెట్రిక్ టన్ను చెరకుకు రూ 110 ల ధర చెల్లించవలసిందని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఆ ఫ్యాక్టరీలకు సలహా నిచ్చింది బెల్లం ధర అధికంగా ఉండడంవల్ల, పైన తెల్పిన ప్రోత్సాహకాలు కల్పించినప్పటికీ ఫ్యాక్టరీలకు చాలినంత చెరకు సరఫరా జరగకపోవచ్చు

ఫ్యాక్టరీలు విజయవంతంగా పని చేయడం అన్నది అవి సీజను అంతటా నిర్ణయింపబడిన శక్తితో గానుగాడడంపైన ఆధారపడి ఉంటుంది ఎక్కువ దిగుబడినిచ్చేటట్లు చెరకు నాణ్యతను పెంచడం, గానుగాడే కాలపరిమితిని పెంచే నిమిత్తం త్వరగా పడుటకు వచ్చే రకాలనూ ఆలస్యంగా పడుటకు వచ్చే రకాలనూ వేయడానికి సంబంధించిన చర్యలు తీసుకోబడినాయి ఫ్యాక్టరీలకు అనుబంధించిన వ్యవసాయ సిబ్బంది సలహాల నివ్వటం తెగుళ్ల నివారణ, లాండ్ మార్టిగేజి బ్యాంకు తదితర సంస్థల ద్వారా రైతులకు సాగు సౌకర్యాలు కలిగించడం విషయంలోకూడా తగు చర్యలు తీసుకోబడినాయి. ఫ్యాక్టరీల మేనేజింగు డైరక్టర్లుగా సీనియరు ఎగ్జిపాలనాధికార్లు నియమించబడ్డారు ఈ చర్యలవల్ల చెక్కెర ఫ్యాక్టరీల నిర్వహణ మెరుగు కాగలదని ఆశించబడుతున్నది

సహకార మార్కెటింగు

వ్యవసాయదారుల ఫలసాయానికి మంచి ప్రతి ఫలం చేకూర్చినట్లయితే వారికి నిజమైన ప్రయోజనం లభిస్తుంది ఈ రాష్ట్రంలోని సహకార మార్కెటింగు సంఘాలు మూడు విధాలుగా ఉన్నాయి. అవి తాలూకా లేక మండి స్థాయిలో ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు, జిల్లా స్థాయిలో జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య

సహకార మార్కెటింగు లక్ష్యాన్ని సాధించడానికిగాను పరపతిని మార్కెటింగుతో జోడించడానికి సంబంధించిన పథకమొకటి రాష్ట్రంలో అమలు జరుపబడుతున్నది ఈ పథకం సహకార మార్కెటింగు అభివృద్ధి కార్యక్రమంలో ఒక భాగంగా గుర్తించబడింది రాష్ట్రంలో 14,889 పరపతి సంఘాలలో 11,007 పరపతి సంఘాలు ఇదివరకే ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలకు అనుబంధించబడ్డాయి మిగిలిన పరపతిసంఘాలనుకూడా సహకార మార్కెటింగు సంఘాలకు అనుబంధించడానికి చర్య తీసుకోబడుతున్నది సహకార మార్కెటింగు సంఘాలు తమ సభ్యుల ఫలసాయాన్ని నేరుగా కొనుగోలుచేసి వారికి మిక్కిలి లాభదాయకంగా ఉండేటట్లు విక్రయించవలసిందిగా కోరడం జరుగుతున్నది. ఈకార్యం

నిమిత్తం ఈ సంఘాలు నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారత ఆహార సంస్థ, సహకార కేంద్ర బ్యాంకులు మొదలైన వాటి నుండి ఆర్థిక సహాయం పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయి గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని తేలిపాటి నేలలో ఎగుమతి చేయదగిన వర్జీనియా పొగాకును ఉత్పత్తి చేయటానికి కేంద్ర ప్రతిపాదిత పథకం ఒకటి 1966-67 లో మంజూరు చేయబడింది వ్యవసాయ శాఖ, పంచాయితీ సమితుల ద్వారా ఈ పథకం అమలు పర్చబడింది ఈ పథకాన్ని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు కూడా విస్తరింపచేసి సహకార సంఘాల ద్వారా ఈ పథకాన్ని అమలు జరిపడానికి 1967-68 లో నిర్ణయించబడింది ఒక్కొక్క బేరనుకు రూ 5,000 రేటు చొప్పున ఈ పథకం క్రింద బెరనుల నిర్మాణం నిమిత్తం పొగాకు ఉత్పత్తిదార్లకు రుణాలను సమకూర్చే పని గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదార్లకు, ఒంగోలులోని కమర్షియల్ సహకార సంస్థానికి అప్పగించబడింది అయితే ఉత్పత్తికి సంబంధించిన ఖర్చులకుగాను ఎకరా ఒక్కంటికి రూ 300 ల చొప్పున సహకార మార్కెటింగు సంఘాలు అందజేస్తాయి ఈ పథకం క్రిందకు వచ్చే పొగాకు ఉత్పత్తిదార్లకు బావుల త్రవ్వకం నిమిత్తం ఋణాలను ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు అంగీకరించింది

1966-67 లో సహకార మార్కెటింగు సంఘాలు రూ 668 18 లక్షల విలువ చేసే ఆహార ధాన్యాలతో లావాదేవీలు జరిపాయి సహకార సంఘాలకు 1967-68 సంవత్సరానికి రూ 10 00 కోట్లు లక్ష్యంగా నిర్ణయించబడింది ఆ లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆశించబడుతున్నది రసాయన ఎరువులు, విత్తనాలు వ్యవసాయపు పనులకు అవసరమైన ఇనుము, ఉక్కు, వ్యవసాయ పరికరాలు, సిమెంటు మొదలైనవాటి పంపిణీలో మార్కెటింగు సంఘాలు ప్రధాన పాత్ర వహిస్తూనే ఉన్నాయి

మేలురకం విత్తనాల ఉత్పత్తి, వాటిని రైతులకు పంపిణీచేసే కార్యక్రమాన్ని కూడ సహకార సంఘాలు చేపట్టాయి కృష్ణా, మహబూబునగరు, నిజామాబాదు జిల్లాలలో ఒక్కొక్కటి చొప్పున మూడు విత్తనాల ఉత్పత్తి, అమ్మకపు సహకార సంఘాల అభివృద్ధి కొరకు 1967-68 సంవత్సరంలో రూ 5 22 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది

సహకార మార్కెటింగు సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లోని తమ సభ్యులకు వాడకపు వస్తువుల పంపిణీని కూడా నిర్వహించడానికి ప్రోత్సహించడం జరిగింది.

సహకార మార్కెటింగు సంఘాలు తమ సభ్యుల ఫలసాయాన్ని సమర్థవంతంగా మార్కెటింగు చేయడానికి, పరపతిని మార్కెటింగుతో జోడించే పథకాన్ని విజయవంతంగా అమలుపర్చడానికి, సభ్యుల ఫలసాయాన్ని విక్రయించడానికి ముందుగా ప్రాసెస్ చేయడం అవసరం. సహకార మార్కెటింగ్ సంఘాలు తమ సభ్యుల ఫలసాయాన్ని ప్రాసెస్ చేయడానికిగాను వాటికి బియ్యపు మిల్లులు, వేరుశనగ డెకార్టికేటర్లు, ప్రత్తి, జిన్నులు, ఆముదపు విత్తనాలను గానుగాడించే యూనిట్లు మొదలైనటువంటి ప్రాసెసింగు ప్లాంటు ఎంతో అవసరం మామూలు ప్రణాళికా పథకాలు క్రింద సహకార సంఘాలకు 38 బియ్యపు మిల్లులు, 10 వేరుశెనగ డికార్టికేటర్లు, 13 సూనె ఎక్స్‌పెల్లర్లు, 3 ఒప్పు మిల్లులు,

10 యితర రకాల దూనిట్లను ఏర్పాటు చేయడానికి సహకార సంఘాలకు రూ 67,83 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది ఆధునికమైన బియ్యం మిల్లును నెలకొల్పడానికి ఒక్చిమ గోదావరి సహకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడ్‌కు రూ 30 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వబడింది ఇంతే కాకుండా ఒక టన్ను శక్తిగల 104 బియ్యం మిల్లులను స్థాపించడానికి రూ 15295 లక్షలు మొత్తం మంజూరు చేయబడింది వాటిలో 61 మిల్లులు ఇదివరకే పని ప్రారంభించాయి 29 స్థాపించబడ్డాయి అయితే వాటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసి ఉంది మిగిలిన 14 మిల్లుల స్థాపన చురుకుగా సాగుతున్నది

సహకార రంగంలో ప్రాసెసింగు అభివృద్ధి పరచేందుకు సహకార సంఘాల సభ్యుల పలసాయాన్ని, ప్రాసెస్ చేయబడిన ఉత్పత్తులను, రసాయనిక ఎరువులు మొదలైన వాటిని నిలవజేయడానికిగాను తగిన గిడ్డంగి సదుపాయాలు అవసరమని కూడా గుర్తించడం జరిగింది సహకార మార్కెటింగు అభివృద్ధికి సంబంధించిన పథకం క్రింద సహకార సంఘాలకు 1,093 గిడ్డంగులను మంజూరు జేయడం జరిగింది వాటి వివరాలు ఈ క్రింద ఇవ్వబడినాయి ఇంతేకాకుండా పండ్లు, కూరగాయలు నిలువ జేయడానికిగాను కేంద్ర సహాయ ప్రణాళికా పథకాల క్రింద ఒక్కొక్కటి రూ. 4 లక్షల ఖర్చుతో 500 టన్నుల శక్తిగల రెండు చలువ గిడ్డంగి ప్లాంట్లను హైదరాబాదులోను, కేంద్ర ప్రతిపాదిక పథకం క్రింద రూ 8 00 లక్షల ఖర్చుతో 1.000 టన్నుల శక్తిగల చలువ గిడ్డంగి ప్లాంటును విజయవాడలోను నెలకొల్పడానికి మంజూరు చేయబడింది ఈ సంఘాలు స్థలాల సేకరణ చేస్తున్నాయి.

సహకార మార్కెటింగు సంఘాలు తమ వ్యాపార కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవడాన్ని ప్రోత్సహించే నిమిత్తమూ, నిజమైన మార్కెటింగు కార్యక్రమాన్ని చేపట్టడానికి వీలుగా ధరల హెచ్చు తగ్గుల నిధికి సంబంధించిన పథకం ఒకటి 1964-65 నుండి ప్రవేశపెట్టబడింది సహకార సంఘాలు నేరుగా చేసే కొనుగోళ్ళ వ్యాపారంవల్ల వాటికి వచ్చిన నష్టాన్ని సంఘాలు తమ నికర లాభాలనుంచి ఇచ్చిన విరాళాలతోను, ప్రభుత్వ విరాళాలతోను ఏర్పాటు చేయబడిన ఈ నిధినుండే కొంత వరకు పూర్తి చేయడం జరుగుతుంది కాని దురదృష్టవశాత్తు ఎక్కువ సంఘాలు నేరుగా కొనుగోళ్లు జరిపి ఈ పథకపు ప్రయోజనాన్ని పొందడానికి ముందుకు రావడం లేదు. ఈ నిధికి 1968-69 బడ్జెటు అంచనాలలో రూ 5,000 లు కేటాయించబడింది జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, ఒక అపెక్సు మార్కెటింగు సంఘము కలుపుకొని సహకార మార్కెటింగు సంఘాలకు నిర్వహణ మూలధనాన్ని సమకూర్చడం కొసం ప్రభుత్వం వాటికి మ్యాచింగు పద్ధతిమీద వాటా మూలధన విరాళాన్ని ఇస్తూవున్నది ఇంతవరకు రూ 46.57 లక్షల మొత్తం విరాళంగా ఇవ్వబడింది. 1967-68 లో రూ. 6 75 లక్షల మొత్తం ఇవ్వబడుతుంది. ప్రాసెసింగు కార్యకలాపాలను చేపట్టే మార్కెటింగు సంఘాలకు ఇచ్చే రూ. 3 లక్షలకు అదనంగా ప్రాథమిక, జిల్లా, అపెక్సు మార్కెటింగు సంఘాలకు 1968-69 లో రూ. 7.00 లక్షలు ఇవ్వడానికి సంకల్పించబడింది.

పై వాటికి అదనంగా సహకార మార్కెటింగు సంఘాలకు నిధుల లభ్యతను బట్టి కార్యదర్శులు, మేనేజర్లు, సాంకేతికి సిబ్బంది మొదలైనవారి నియామకం కోసం

మేనేజీరియల్ సబ్సిడీవంటి అనేక ఇతర రూపాలలో సహాయం అందజేయబడుతున్నది.

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రూపొందించిన కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద రూ. 83,000 ల ఆర్థిక సహాయం లభించిన వెంటనే హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడ్‌వారు వ్యవసాయ పరికరాలను ఉత్పత్తిచేసే సమూనా వర్క్‌షాపును ఒకదాన్ని త్వరలో నెలకొల్పడానికి సంకల్పిస్తున్నారు.

కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్యచే కృష్ణా జిల్లాలోని విజయవాడవద్ద 25 నుండి 30 టన్నుల వరకు శక్తిగల బియ్యపు తవుడు నూనె ఫ్యాక్టరీ ఒకటి రూ. 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయబడుతుంది ఈ కార్యం నిమిత్తం అవసరమైన ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది

821 గిడ్డంగుల నిర్మాణం నిమిత్తం సహకార సంఘాలకు రెండో పంచవర్ష ప్రణాళిక ఆరంభంనుంచి ప్రణాళిక పథకాల క్రింద రూ 129 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. ఈ గిడ్డంగుల నిర్మాణం క్రింది విధంగా ఉన్నది :

(ఎ) సహాయం ఇవ్వబడిన గిడ్డంగులు	.	821
(బి) పూర్తిచేసిన గిడ్డంగులు	.	560
(సి) నిర్మాణంలో ఉన్న గిడ్డంగులు	.	151
(డి) ప్రారంభించని గిడ్డంగులు		57
(ఇ) మొత్తాలు జమకట్టివేయబడిన గిడ్డంగులు	..	53

1964-65, 1965-66 సంవత్సరాలలో ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమం క్రింద రూ. 37 00 లక్షల ఖర్చుతో 272 గిడ్డంగులు నిర్మించడానికి మంజూరు ఇవ్వబడింది వీటిలో 233 గిడ్డంగుల నిర్మాణం పూర్తిచేయబడింది 25 గిడ్డంగుల నిర్మాణం కొనసాగుతున్నది మిగిలిన గిడ్డంగుల నిర్మాణం ఇంకా ప్రారంభించ లేదు. ఈ గిడ్డంగులన్నిటి నిల్వ శక్తి సుమారు 2.00 లక్షల టన్నులు. గిడ్డంగుల నిర్మాణంకోసం 1968-69 బడ్జెటు అంచనాలలో రూ 8 00 లక్షలు కేటాయించ బడింది.

సహకార మార్కెటింగు అభివృద్ధికి సంబంధించిన పథకాల కొరకు 1968-69 లో రూ 25.50 లక్షల మొత్తం ప్రత్యేకించబడింది

పత్తి, బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సేకరణ

1966-67 పంట సంవత్సరంలో సహకార సంఘాలు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడు సమకూర్చిన నిధులు

నండి వడ్లు, బియ్యం ఇతర ఆహార ధాన్యాల సేకరణ కార్య క్రమాన్ని చేపట్టింది. వడ్లు, ఇతర ఆహార ధాన్యాలు దిగువ తెలిపిన పరిమాణాల్లో సేకరించ బడ్డాయి

	పరిమాణం టన్నులలో	విలువ లక్షల రూపాయలలో
వడ్లు	55.657	252 88
బియ్యం	16.001	122.57
పప్పుధాన్యాలు	695	7 76
జొన్న	432	1 99
మొక్క జొన్న	45.335	294 68

మొక్కజొన్న రాష్ట్రం బయటికి ఎగుమతి చేయబడింది ఇతర ఆహార ధాన్యాలు స్థానికంగా పరిష్కరింపబడినాయి జరుగుతున్న 1967–68 పంట సంవత్సరంలో బియ్యం మిల్లులు గల జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, ఇతర సహకార సంఘాలకు ఉత్పత్తిదారుల లెవీ పథకం క్రింద వడ్లు సేకరణ కార్యక్రమం అప్పగించడం జరిగింది భారత ఆహారసంస్థ ఏజెంట్లుగా బహిరంగ మార్కెటులో కొనుగోళ్ళు చేయడానికికూడ ఈ సంఘాలకు అనుమతి ఇవ్వబడింది వడ్ల ధర కడప్లోలు ధరకన్నా క్వింటాలు ఒక్కంటికి సుమారు రూ 5 ల నుండి రూ 7 ల వరకు ఎక్కువగా ఉన్నందువల్ల బహిరంగ మార్కెటులో పరిధాన్యం సేకరించడానికి యీ సంఘాలకు కష్టంగా ఉన్నది

వాడకిందార్ల సహకార స్టోర్లు

(ఎ) కేంద్ర స్టోర్లు —50,000 అంతకు పైగా జనాభావున్న అన్ని నగరాలు, పట్టణాలలో కేంద్ర సహకార స్టోర్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది పట్టణ ప్రజలకు అవసర వస్తువులన్నింటిని సరసమైన ధరలకు సమకూర్చడమే ఈ పథకపు ఉద్దేశం ఈ పథకం క్రింద మూడో పంచవర్ష ప్రణాళికాకాలంలో ఈ క్రింది పట్టణాలలో 17 కేంద్ర సహకార స్టోర్లు ఏర్పాటు చేయ బడ్డాయి

(1) హైదరాబాదు
(2) విశాఖపట్నం
(3) విజయవాడ
(4) కర్నూలు
(5) వరంగల్లు
(6) గుంటూరు
(7) అనంతపురం
(8) ప్రొద్దుటూరు
(9) ఆదోని
(10) రాజమండ్రి
(11) నిజామాబాదు
(12) నెల్లూరు
(13) కాకినాడ
(14) ఏలూరు
(15) విజయనగరం
(16) మచిలీపట్నం
(17) విజయపురి

ధరలను అదుపులో పెట్టడంలోను, కొరతగా ఉండే వస్తువులను అందజేయడంలోను యీ 17 స్టోర్లు ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి ఈ స్టోర్లన్నింటియొక్క నెలవారీ సగటు టర్నోవరు సుమారు రూ 45.77 లక్షలు

1966 లో మన దేశంలో రూపాయి మారకపు విలువ తగ్గింపు జరిగినమీదట కొరతగా ఉండే వస్తువుల ధరలను అదుపులోపెట్టే ఉద్దేశ్యంతోను, కొంతగా ఉండే సరకులను ప్రజలకు అందజేసేందుకు దేశమంతటా పెక్కు వాడకందార్ల స్టోర్లను నెలకొల్పి ఈ ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ క్రింది కార్యక్రమాలను త్వరితంగా అమలు జరపాలని వారు సూచించారు

(1) మూడో పంచవర్ష ప్రణాళికాకాలంలో కేంద్ర సహకార స్టోర్లు లేని జిల్లాలన్నింటిలో వాటిని ఏర్పాటు చేయడం

(2) అన్ని మెట్రోపాలిటన్ పట్టణాలలోను, 5 నుంచి 10 లక్షలవరకు జనాభాగల ఇతర పట్టణాలలోను 2 లక్షలు లేక అంతకెక్కువ జనాభాగల పట్టణాలలోను డిపార్టుమెంటల్ స్టోర్లు ఏర్పాటు చేయడం

పై కార్యక్రమం క్రింద 1966-67 లో ఈ క్రింది స్థలాలలో 8 సహకార కేంద్ర స్టోర్లు ఏర్పాటు చేయబడ్డాయి

1 కరీంనగర్, 2 శ్రీకాకుళం, 3 ఆదిలాబాదు, 4 సిద్దిపేట 5 ఖమ్మం, హైదరాబాదు (కొత్తస్టోరు), 7 మహబూబ్‌నగర్, 8 చిత్తూరు

రాష్ట్రంలో ప్రస్తుతం 25 సహకార కేంద్ర స్టోర్లు పని చేస్తున్నాయి ఈ స్టోర్లలో 68,539 మంది సభ్యులు ఉన్నారు వీటికి చెల్లించిన వాటా మూలధనం రూ 12 40 లక్షలు ఈ స్టోర్ల వాటా మూలధనం నిమిత్తం ప్రభుత్వం రూ 25 27 లక్షల విరాళమిచ్చింది

(బి) శాఖీయ స్టోర్లు -1966-67 లో హైదరాబాదులో ఒకటి, విశాఖపట్నంలో మరొకటి-రెండు శాఖీయ స్టోర్లు నెలకొల్పబడ్డాయి హైదరాబాదులోని శాఖీయస్టోరు (సూపర్ బజార్) 14-12-1966 వ తేదీన ప్రారంభించబడింది అది నాంపల్లి స్టేషను సమీపంలో అనువైన కేంద్ర స్థలంలో నెలకొల్పబడింది అది బాగా అభివృద్ధి చెందుతున్నది మొదటి అర్ధ సంవత్సరంలో అంటే 1967 జనవరినుండి 1967 జూన్ వరకు రూ 45 66 లక్షల అమ్మకాలు జరిగాయి తరువాత అర్ధ సంవత్సరంలో అంటే 1967 డిశంబరు ఆఖరు నాటికి అమ్మకాలు రూ 56 31 లక్షలకు పెరిగాయి. ఈ విధంగా మొత్తం అమ్మకాలు ఒక కోటి రూపాయలకు మించి ఉన్నాయి

భారీ అమ్మకాల పెరుగుదలతోపాటు, కూరగాయలు, నూనెలు, బట్టలు వంటి ఆవసర వస్తువుల అమ్మకాల్లో శాతంకూడా అధికంకావడం ప్రోత్సాహకరమైన విషయం సూపరు బజారులో సెల్ఫ్ సర్వీసు కౌంటరు ఒకటి ఇటీవలే ప్రారంభించబడింది. ఇందువల్ల అమ్మకపు సిబ్బందికయ్యే ఖర్చు తగ్గుతుంది సూపరు బజారు వినియోగదార్లకు ఈ క్రింది సౌకర్యాలను కల్పించదలచింది.

(i) ముద్రించిన వస్తువులను ముందుగానే పాలిథీన్ సంచులలో పెట్టి సెల్ఫ్ సర్వీసు కౌంటర్లలో లభ్యం చేయడం,

(ii) ముద్రపరిచి ముందుగా ప్యాకెట్లలో పెట్టిన కూరగాయలను అందజేయడం,

(iii) ఆహార మూలకాలను, నేతిని డబ్బాల్లోను, సీసాల్లోను అందజేయడం,

(iv) దర్జీ, డ్రైక్లీనింగు యూనిట్లను ఏర్పాటుచేయడం,

(v) ఖాదీ విభాగాన్ని ఏర్పాటుచేయడం

సూపర్ బజారు శాఖ ఒకటి సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయబడింది ఈ ఏడాది సికిందరాబాదులో ఒక సూపర్ బజారును నెలకొల్పాలని సంకల్పించబడింది

విశాఖపట్నంలో మూడు నెలల క్రిందట ఒక సూపర్ బజారు ప్రారంభించ బడింది దాని అమ్మకాలు కూడ ప్రోత్సాహజనకంగానే ఉన్నాయి సగటున దాని రోజువారీ అమ్మకాలు రూ 12 వేల నుంచి 25 వేలదాకా వున్నాయి

శాఖీయ స్టోర్ల పథకం త్వరలోనే (1) విజయవాడ, (2) వరంగల్లు (3) కర్నూలు, (4) గుంటూరు, (5) రాజమండ్రిలకు విస్తరింపజేయబడుతుంది తగిన వసతిని వెదకి పీలైనంత త్వరలో స్టోర్లను ప్రారంభించడానికి కృషి జరుగు తున్నది

వాడకందార్ల పరిశ్రమలు — ఈ క్రింది వాడకందార్ల పరిశ్రమలను నెలకొల్ప డానికిగాను భారత ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర కేంద్ర వాడకందార్ల సహకార స్టోర్ల సమాఖ్యకు ఆర్థిక సహాయాన్ని అందజేసింది

(i) కాగితం, స్టేషనరీల తయారీ,

(ii) సంచారాల పొడి తయారీ,

(iii) పప్పు ధాన్యాల ప్రాసెసింగు

ఈ పరిశ్రమలను నెలకొల్పడానికి పరిశ్రమ శాఖ ఖాళీ స్థలాన్ని చూపెట్టింది

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, రైల్వే ఉద్యో గులకు కూడ అలాంటి పథకాలనే రూపొందించింది పథకాల వివరాలు ఈ క్రింద తెలియజేయబడ్డాయి

(సి) ప్రభుత్వోద్యోగుల వాడకందార్ల సహకార స్టోర్లు — 1962–63 సహకార సంవత్సరం నుండి విజయవాడలో ఒకటి, హైదరాబాదు నగరంలో మూడు, 20 జిల్లా ప్రధాన కార్యస్థానాల్లో 20, మొత్తం 24 ప్రభుత్వోద్యోగుల వాడకందార్ల సహకార స్టోర్లు పనిచేస్తున్నాయి జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు, మున్సి పాలిటీల ఉద్యోగులుకూడా ఈ స్టోర్లలో సభ్యులుగా చేర్చుకోబడ్డారు ఈ స్టోర్లకు రూ 10.50 లక్షలు నిర్వహణ మూలధనం రుణంగా యివ్వబడింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ఈ స్టోర్లు తీసుకొన్న రూ 56 లక్షల నగదు పరపతి వసతి తిరిగి చెల్లింపుకు ప్రభుత్వం హామీకూడ యిచ్చింది

(డి) పారిశ్రామిక కార్మికులకు వాడకందార్ల సహకార స్టోర్లు.— ఈ పథకం క్రింద దేశంలో 396 మంది అంతకు ఎక్కువచుంది పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థ లన్నింటిలోను వాడకందార్ల సహకార స్టోర్లు నెలకొల్పబడ్డాయి ఇతర వాడకందార్ల

స్టోర్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న విధంగానే వాటాలు నిర్వహణ మూలధనం, మేనేజరియలు సబ్సిడీ మొదలైనవాటి రూపంలో యజమాని ఆర్థిక సహాయం చేయవలసి వుంటుంది ఇంతవరకు పారిశ్రామిక సంస్థల్లో 88 వాడకందార్ల సహకార స్టోర్లు ఏర్పాటు చేయబడ్డాయి ఇంకా 24 పారిశ్రామిక సంస్థల్లో అట్టి స్టోర్లను నెల కొల్పవలసి ఉంది

(ఇ) గ్రామీణ ప్రాంతాల్లో వాడకపు వస్తువుల పంపిణీ.—ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ప్రతిపాదించబడింది ఈ పథకపు లక్ష్యాల ననుసరించి దేశమంతటా ధరలను అరికట్టడంలో అంతర్భాగంగా గ్రామీణ ప్రాంతాలలో సహకార ప్రాతిపదికపై వాడకందార్ల కార్యక్రమం నిర్వహించబడవలసి ఉంది ప్రస్తుతం మార్కెటింగు సంఘాలు, గ్రామీణ పరపతి సంఘాలు వాడకపు వస్తువులను గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్నాయి మూడేళ్ల కాలంలో ఇందుకుగాను నియమించబడిన ఆదనపు సిబ్బందికి అయ్యే ఖర్చును భరించటానికి మార్కెటింగు సంఘాలకు రూ 5,000 లు సబ్సిడీ ఇవ్వబడుతున్నది. 1968-69 లో గ్రామీణసహకార సంఘాలకు కూడా మూడేళ్ళ కాలంలో రూ 1,200 మేరకు సబ్సిడీ ఇవ్వడానికి కేంద్రం ప్రతిపాదించింది సబ్సిడీ నివ్వడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో వాడకపు వస్తువులను పంపిణీ చేస్తున్న మార్కెటింగు సంఘాల వాటా మూలధనా న్ని రూ 2,000 నుండి రూ 50,000 మేరకు అధికం చేయడానికి కూడ ప్రతిపాదించబడింది

రసాయనిక ఎరువుల పంపిణీ

1967, అక్టోబరువరకు రాష్ట్రంలో రసాయనిక ఎరువుల పంపిణీ సహకార సంఘాలద్వారా జరిగింది ఉన్ని నిల్వలలో 30 శాతాన్ని ప్రయివేటు వర్తకానికి కేటాయించడానికి అక్టోబరులో నిర్ణయించబడింది అప్పటినుండి రాష్ట్రి కేటాయింపులో 70 శాతం మాత్రమే ప్రాథమిక మార్కెటింగు సంఘాలద్వారా రైతులకు పంపిణీ చేయడానికిగాను జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు కేటాయించబడుతున్నది సహకార సంఘాలు ఇదివరకు ఉన్న పరిమిట్ల ఎత్తలిని తీసివేసి ఎరువులను స్వేచ్ఛగా అమ్ముతుండాలనికూడ 1967 అక్టోబరులో నిర్ణయించబడింది

1966 అక్టోబరునుండి జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, పూర్వం అనుమతించబడిన 15 నెలలకు బదులు 4 నెలల గడువులోనే ఎరువుల ఖరీదును చెల్లించవలసి వున్నది సహకార సంఘాలు నాలుగు నెలలలోపల ఎరువులను అమ్మి వాటి ఖరీదును చెల్లించడం కష్టంగా ఉన్నందువల్ల రాష్ట్రప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతోను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతోను సంప్రదించి వరుసగా రూ. 5 00 కోట్లు, రూ 3 00 కోట్లు ఆర్థిక వసతిని సంపాదించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రూ 5 కోట్ల పరపతి సౌకర్యం 1967 ఆగస్టులో ఆంధ్ర ప్రదేశ సహకార బ్యాంకుకు మంజూరు చేయబడింది ఆ మొత్తం విజయవాడ, గుంటూరు కర్నూలు, కాకినాడ ఏలూరు, నిజామాబాదులలోని 6 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు మంజూరుచేయబడింది మిగిలిన 14 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలలోని ఎరువుల నిల్వల కుదువపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాష్ట్రి

ప్రభుత్వానికి రూ 3 కోట్లు పరపతిని 1967 నవంబరులో మంజూరుచేసింది ఆ జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు ఎరువులను అమ్మగా వచ్చిన మొత్తాలను, ప్రభుత్వం తీసుకున్న ఋణంక్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు జమకట్టాలని వాటిని కోరడం జరిగింది

జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు 31-12-1967 నాటికి రూ 13 62 కోట్ల విలువచేసే 2 52 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను పంపిణీ చేయడం జరిగింది ఈ ఏడాది కేటాయించిన నిల్వలు జిల్లా సహకార మార్కెటింగు సంఘాలన్నిటివద్ద వున్నాయి ఈ రాబీపంట కాలంలోను వచ్చే ఖరీఫు పంట కాలంలోను రైతులకు సరఫరా చేయడానికిగాను అవసరమైన రసాయనిక ఎరువుల రకాలు ఉన్నాయి

సమాజంలోని బడుగువర్గాల అభివృద్ధి

రిక్షా నడిపేవారు, రజకులు, టాక్సీడ్రైవర్లు మున్నగు బడుగువర్గాల సాంఘిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికిగాను సహకార సంఘాలు నెలకొల్పబడ్డాయి వాటికి ఋణం, సబ్సిడీ, వాటా మూలధన విరాళం మొదలయిన రూపంలో ఆర్థిక సహాయం చేయబడింది

(ఎ) రిక్షా నడిపేవారు —రిక్షా నడిపేవారి సహకార సంఘాలను 1962-63 లో మొట్టమొదటిసారిగా స్థాపించడం జరిగింది అప్పటినుండి 20 సంఘాలు నెలకొల్పబడ్డాయి. వాటికి రూ 8 31 లక్షల సహాయం చెయ్యబడింది

1967-68 లో ఆటోరిక్షా డ్రైవర్ల సహకార సంఘం ఒకదాన్ని విశాఖపట్నంలో స్థాపించడానికి ప్రతిపాదించబడింది ఒక ఆటోరిక్షా సహకార సంఘాన్నినెలకొల్పడానికి, ప్రస్తుతమున్న రిక్షా నడిపేవారి సహకార సంఘాలకు మేనేజీరియల్ సహాయ రూపంలో తోడ్పడడానికి 1968-69 బడ్జెటు అంచనాలలో రూ 1 20 మొత్తం కేటాయించబడింది

(బి) రజకులు —రజకుల సహకార సంఘాలను ఏర్పాటుచేసే పథకం మొదటిసారిగా 1964-65 లో ప్రవేశపెట్టబడింది ఇంతవరకూ 6 సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి వాటికి రూ 1 15 లక్షల ఆర్థిక సహాయం చేయబడింది రజకుల సహకార సంఘాలు రెండింటిని యేర్పాటు చేయడానికి, ప్రస్తుతంవున్న సంఘాలకు తోడ్పడడానికి 1968-69 లో రూ 0-70 లక్షల మొత్తం కేటాయించబడింది

(సి) టాక్సీ డ్రైవర్లు —టాక్సీడ్రైవర్ల సహకార సంఘాల నిర్మాణ పథకం మొదటిసారిగా 1964-65 లో చేబట్టబడింది ఆ సంవత్సరం రెండు సంఘాలు ఏర్పాటుచేయబడ్డాయి 1965-66 లో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది ఆ సంఘాలకు రూ. 5.95 లక్షల మొత్తం ఆర్థిక సహాయంగా ఇవ్వబడింది ఆ సంఘాలకు 1968-69 లో రూ 5,000 సబ్సిడీ ఇవ్వబడుతుంది.

(డి) ముద్రణాలయ కార్మికులు —1964-65 నుండి ఆంధ్రప్రదేశ్‌లో 7 సహకార ముద్రణాలయాలు నెలకొల్పబడ్డాయి ఈ సహకార ముద్రణాలయాలకు గ్రాంటు, ఋణం, వాటా మూలధన విరాళం నిమిత్తం 1968-69 లో రూ 66,000 మొత్తం కేటాయించబడింది.

(ఇ) బెస్తవారు :—విజయవాడ, హైదరాబాదులలోని రెండు అపెక్స్ బెస్తల సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బంది ఖర్చుకుగాను 1967-68లో రూ 10,000 మొత్తం మాత్రమే కేటాయించబడింది బెస్త సహకారసంఘాల ఏర్పాటునిమిత్తం 1968-69 లో రూ 0 08 లక్షల మొత్తం కేటాయించబడింది

(ఎఫ్) శ్రామికులు —సమాజంలోని బడుగు వర్గాలలో అధికభాగంగాపున్న శ్రామికుల ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరిచే నిమిత్తం శ్రామిక సహకార సంఘాల కార్యక్రమం రూపొందించబడింది ఈ కార్యక్రమంక్రింద వారిని సముచితమైన వేతనాలపై నియమించడంకోసం ఎన్నుటను కాంట్రాక్టు తీసుకోడం జరుగుతుంది ప్రభుత్వ పనుల నిర్వహణలో ప్రస్తులంఉన్న కాంట్రాక్టు పద్ధతిని తొలగించి శ్రామికులకు తగిన వేతనాలు లభింపచేయడం, కంట్రాక్టర్ల దోపిడినుండి వారిని కాపాడి ఇప్పుడు కాంట్రాక్టరులకు ఎచ్చేలాభాలు శ్రామికులకూ, ప్రభుత్వానికీ ముట్టేటట్లు చూడడం ఈ కార్యక్రమంయొక్క ఆశయం

అవసరమైన రాయితీలు, సౌకర్యాలు ఇచ్చినచో కంట్రాక్టర్లను వదిలించుకొని శ్రామికులచే పని ఏలా చెయించుకోవచ్చో ప్రదర్శన పూర్వకంగా తెలుపటానికి, గ్రామాలలో వయోజనులైపుండి పనిలేని, తగినంత పనిగాని లేకుండా వున్నవారికి పూర్తిపని కల్పించటానికిగాను శ్రామిక కాంట్రాక్టు సంఘాల ఇలోధికాభివృద్ధికోసం ప్రయోగాత్మకపు జిల్లాగా గుంటూరుజిల్లా ఎంపికచేయబడింది ఈ ఎథకం కట్టుదిట్టంగా అమలుజరిగేట్లు చూడడంకోసం గుంటూరుజిల్లాలోని ప్రాథమిక శ్రామిక కాంట్రాక్టు సంఘాల కార్యక్రమాలను సమన్వయం చేయటానికై మాచర్ల ప్రధాన కార్యాలయంగా శ్రామిక కాంట్రాక్టు సంఘాల సమాఖ్య ఒకటి ఏర్పాటు చేయబడింది. ఐదుగురు ఇంజనీరింగు సూపర్‌వైజర్లతోను, ఒక జూనియర్ ఇంజనీరుతోను కూడిన సాంకేతిక సిబ్బందియొక్క నియంత్రణ, పర్యవేక్షణంక్రింద ఈ ఎథకం అమలు జరుగుతుంది

ప్రణాళికలో ఒక్కొక్క ఏదాదికి 40 ప్రాథమిక శ్రామిక కాంట్రాక్టు సహకార సంఘాల చొప్పున, ఒక శ్రామిక సహకార సమాఖ్య చొప్పున నాల్గవ ప్రణాళికా కాలంలో మొత్తం 200 ప్రాథమిక సంఘాలను, 5 సమాఖ్యలను ఏర్పాటుచేయడానికి ఉద్దేశించబడింది ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక శ్రామిక కాంట్రాక్టు సంఘాలు 463 ఉన్నాయి, వీటి సభ్యత్వం 31,445 చెల్లించినవాటా మూలధనం రూ 5,61,296లు పోతే శ్రామిక కాంట్రాక్టు సహకార సంఘాల సమాఖ్యలు నాలుగు హైదరాబాదు, మాచర్ల, కర్నూలు, వరంగల్లులలో పనిచేస్తున్నాయి వీటిసభ్యత్వం 169 చెల్లించినవాటా మూలధనం రూ 1,20,032 లు 1968-69 లో 40 ప్రాథమిక సంఘాలను, ఒక జిల్లా సమాఖ్యను ఏర్పాటుచేయడానికి ఉద్దేశించబడింది అందుకోసం 1968-69 లో రూ 2 31 లక్షలు కేటాయించబడింది

(జి) గీతపనివారు — తెలంగాణా ప్రాంతంలోని గీతపనివారల సాంఘిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో కల్లుగీత పనివారల సహకారసంఘాలు నెలకొల్పబడ్డాయి పల్లికు వేలం పెట్టకుండానే నరాసరి బాడుగ చెల్లించే పద్ధతిమీద ఈ సంఘాలకు కల్లుషాపులు అప్పచెప్పబడ్డాయి గీతపనివారలు ఆ పరిశ్రమలో కంట్రాక్టర్ల దోపిడీకి గురికాకుండా వారికి సరిపడ వేతనాలు, రక్షణ కలిగేటట్లుచూసే

ఉద్దేశంతో క్రొత్త గీతకనివారల సహకార సంఘాలను ఏటేటా నెలకొల్పడంద్వారా మరింతమంది గీతకనివారలను సహకారరంగం క్రిందికి తేవటానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది ఈనాడు ఈ సంఘాలు మొత్తంమీద సుమారు 2,060 ఉన్నాయి బాడుగలు, డిపాజిట్లు వగైరాలను చెల్లించేపద్ధతికి సంబంధించి పెక్కు సదుపాయాలు ఈ సంఘాలకు కల్పించబడ్డాయి

సహకార విద్య, శిక్షణ

(ఎ) శాఖీయ అధికారేతర, ప్రయివేటు అభ్యర్థుల శిక్షణ —సహకారోద్యమ విజయానికి శిక్షణ, విద్య అత్యంత ఆవశ్యకము అధికారేతర సహకార తాబేదారీ సిబ్బందికి, ప్రయివేటు అభ్యర్థులకు ప్రాథమిక శిక్షణ ఇవ్వటానికి రాష్ట్రంలో రాజమండ్రి, విజయవాడ, అనంతపూరు, హైదరాబాదులలో నాలుగు సహకారశిక్షణ సంస్థలు ఉన్నాయి ఈ సంస్థలు ఏటేటా జులై ఒకటినుండి పదకొండు మాసాల కోర్సును నిర్వహిస్తున్నాయి ప్రత్యేకించి శాఖీయ సిబ్బందికి అంటే వేరుగా రిక్రూట్ అయిన జూనియరు ఇన్స్పెక్టర్లు సీనియరు ఇన్స్పెక్టర్లకు శిక్షణ ఇవ్వటానికై వేరేగా కేంద్ర సహకారసంస్థ అనే పేరుతో హైదరాబాదులో ఒక శిక్షణ సంస్థ వున్నది ఈ సంస్థలో ఒక ఏడాది శిక్షణకోర్సు ఇవ్వబడుతుంది 31-7-67 తేదివరకు ఈ సంస్థను సహకారశాఖే నిర్వహిస్తున్నది పిమ్మట ఈ సంస్థ 1-8-67 నుంచి హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారసంఘం లిమిటెడ్ వారి నియంత్రణ క్రిందికి తేబడింది అధికారేతర శిక్షణసంస్థలు నాలుగింటిలోను ప్రస్తుతం అధికారేతర సభ్యులు 751 మంది శిక్షణ పొందుతున్నారు అయితే అమలులోవున్న పొదుపు చర్యల దృష్ట్యా నేరుగా రిక్రూటు చేయడాన్ని ఆపడంతో 1967-68 లో శాఖీయ అభ్యర్థులకోసం హైదరాబాదులోని కేంద్ర సహకార సంస్థలో శిక్షణకోర్సు నిర్వహించబడలేదు ఈ ఐదు సంస్థలలోని బోధనా సిబ్బందికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం ఆయా పాలకవర్గాలకు తిరిగి చెల్లిస్తుంది బడ్జెటు అంచనాలో ఇందుకోసం రూ 5.70 లక్షలు కేటాయించబడింది

(బి) సభ్యులకు విద్యా పథకం —రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం సభ్యుల విద్యా పథకాన్ని అమలుపరుస్తోంది జిల్లాకు మూడు లెక్కన రాష్ట్రంలో 60 సంచారక యూనిట్లు వున్నాయి సహకార సంఘసభ్యులు, కార్య నిర్వాహకులు, స్థానికి నాయకులను విద్యావంతులను చేసేనిమిత్తం ఒక్కొక్క యూనిటు ఒక ఎడ్యుకేషనలు ఇన్స్ట్రక్టరు అధ్వర్యంక్రింద వుంటుంది సహకార రంగంలోకి ముఖ్యంగా వినియోగదార్ల సహకారసంఘాలలోకి ఎక్కువమంది స్త్రీలను తీసుకురావడంకోసం వారికి సహకార సిద్ధాంతాల విషయంలో శిక్షణ ఇవ్వటానికై 1967-68 లో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం లిమిటెడ్ వారి నియంత్రణక్రింద ప్రత్యేకంగా ఒక శిక్షణ విభాగం పనిచేస్తున్నది 1967 నవంబరు ఆఖరయ్యేసరికి ఈ పథకంక్రింద 27,640 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ పథకంక్రింది నియామకమైన సిబ్బందికి అయిన వ్యయంన్నంతా ప్రభుత్వమే భరిస్తుంది అయితే కేంద్రప్రభుత్వం ఆమోదితమైన పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి అయిన వ్యయంలో సబ్సిడీ ఇస్తుంది. రూ 3.10 లక్షల అంచనా ఖర్చుతో 1968-69 లో కూడా ఈ పథకం కొనసాగుతుంది.

(సి) రాష్ట్ర సహకార సంఘానికి సహాయం —హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం లిమిటెడ్‌కు గ్రాంటు ఇవ్వడంకోసం 1968-69 సంవత్సరపు బడ్జెటులో రూ 25,000 ల మొత్తం కేటాయించబడింది

ఆడిటు

ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల చట్టం 50 వ విభాగంక్రింద సహకారసంఘాలకు ఆడిటు చేయడమనేది చీఫ్ ఆడిటరుయొక్క చట్టబద్ధమైన విధి సహకార సంఘాల రిజిస్ట్రారుయొక్క సాధారణ పర్యవేక్షణ, నియంత్రణలక్రింద చీఫ్ ఆడిటరు పనిచేస్తారు ఆడిటు సిబ్బంది తోడ్పాటుతో ఆయన సంఘాల లెక్కలను ఎన్నంగా ఆడిటు చేస్తారు ఆ కారణంచేత పొరపాట్లు లేదా అక్రమాలుచేసే అవకాశం సంఘాలకు చాలా తక్కువగా వుంటుంది

పైన తెలిపిన వివరాలనుబట్టి రాష్ట్రంలో సహకారోద్యమం సర్వతోముఖంగా గణనీయమైన అభివృద్ధిని సాధించినదని విదితమవుతున్నది మొత్తానికి ఈ ఉద్యమానికి ఉజ్వలమైన భవిష్యత్తు వున్నది వ్యవసాయమే ప్రధానంగా, ఆర్థికవ్యవస్థకు గ్రామమే ప్రాతిపదికగావున్న మనలాంటి దేశంలో సహకార సూత్రాలపై ఏవో కొన్ని కార్యకలాపాలను నిర్వహిస్తే సరిపోదు మానవ జీవితంలోనే సమస్త రంగాలకు పరివ్యాప్తమై వుండేటట్టు సహకార ప్రాతిపదికపై సమాజవ్యవస్థను ఏర్పాటుచేయటానికిగాను ఒక పథకాన్ని రూపొందించడమే దీని ప్రధాన లక్ష్యంగా వుండాలి ప్రత్యేకించి గ్రామీణ ఆర్థికవ్యవస్థలో సమాజంలోని ప్రతివ్యక్తియొక్క ప్రాతిపదిక అవసరాలను తీర్చడంకోసం ఉత్పత్తి స్థాయిని పెంచటానికి, ఉద్యోగావకాశాలను విస్తృతపరచటానికి సహకారం అనేది ప్రధాన సాధనం. గ్రామస్థాయిలో, సహకారోద్యమం యొక్క ప్రధాన ఆశయం — యావత్తు గ్రామంయొక్క ఉమ్మడి శేయస్సు దృష్ట్యా భూములను ఇతర వనరులను, సదుపాయాలను అభివృద్ధిపరచడం

జైహింద్!

INDEX TO
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

Vol V—No 1

5th March 1968 (Tuesday), 15th Phalgun, 1889 S E

	PAGES
Oral Answers to Questions.	1
Point of information	
re Fire accident in Kakinda .	31
re Fifth Finance Commission	32
Business of the House ..	33
Calling attention to matters of urgent public importance	
re Death of Tota Kotaiah in Kanchikacherla, Krishna District ..	34
re Impending danger to seve al villages under Pochampad Project .	35
re Refusal of the management of Andhra Steel Corporation, Vizag, to take back the workers even after the lock-out being declared illegal	36
Papers laid on the Table	
Notification issued under Section 9 (2) of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963	39
Amendment to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 ..	40
Additions to First Schedule to the Industrial Disputes Act, 1947 ..	40
Annual Financial Statement (Budget) for 1968-69	
Voting of Demands for Grants	
Demand No XIII—Police—Rs 10,43,97,500 .	40
Demand No. XII—Jails—Rs. 95,25,000	

Vol V—No 2.

6th March, 1968 (Wednesday), 16th Phalgun, 1889 S.E

PAGES

Oral Answers to Questions . . 95

Short-notice questions and answers .. 184

Oral Answers to Questions

Supplementary Questions and Answers on L A Q. No. 1411 137

Written Answers to Questions 147

Privilege Motion

re Alleged incorrect information given by the Revenue Minister (Postponed) 151

Point fo information .

re . Telugu speeches in the Madras Assembly 151

re Kota area . . . 152

re Police firing in Pedacharla, Srikakulam District.. 152

Business of the House 152

Calling attention to a matter of urgent public importance

re Statement of the Chief Minister, Maharashtra regarding Nagarjunasagar Project 153

re Winding up of Indo-Japanese Demonstration Farm at Bapatla 156

re Alleged dismissal of some teachers by the management of St Gabriel Highe Secondary School, Khairatabad and the strike resorted to by the teachers. 158

Papers laid on the Table

Rules and Amendments to the rules issued under the Andhra Pradesh Gram Panchayats Act, 1964 160

Annual Financial Statement (Budget) for 1968-69.

Voting of Demands for Grants

Demand No XIII—Police—Rs. 10,43,97,500 .. 161

PAGES

Demand No XII–Jails–Rs 95,25,000 (Passed) 183

Demand No XLVI—Capital Outlay on Industrial and Economic Development including Andhra Pradesh State Road Transport Corporation Rs 8,29,71,000. 189

Demand No XIV-Commerce and Export Promotion Department, Weights and Measures etc, Rs 98,19,400 (Discussion not concluded) 188

Appendix 218

VOL—V NO 3

7th March, 1968 (Thursday) 17th Phalgun, 1889 S E

Oral Answers to Questions 301

Short-notice questions and answers . 349

Written Answers to Questions . 352

Unstareed Questions and Answers 359

Business of the House . . 383

Ruling from Chair

re Privilege motion given notice of by Sri Badri Vishal Pitti on the ground that the information in the Statment of Objects and Reasons and of the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1968 is incorrect 384

Calling attention to matters of urgent public importance

re Alleged false depiction of facts in the film "Sati Arundhati" . . . 385

Observing silence in memory of the three Rhodesian Patriots hanged by the Government of Ian Smith in Rhodesia 394

Calling attention to a matter of urgent public importance

re Temporary suspension of work on the Buggeru Anicut 395

	PAGES
usiness of the House ..	396
Annual Financial Statement (Budget) for 1968-69, Voting of Demands for Grants	
Demand No XXIV—Industries—Rs 1,38,65,800 ..	396
Demand No XLVI—Capital Outlay on Industrial Development including Andhra Pradesh State Road Transport Corporation—Rs 8,29,71,000 ..	396
Demand No XIV—Commerce and Export Promotion Department, Weights and Measures, etc Rs 98,19,400 (Discussion not concluded) .	396

Vol —V-No. 4

8th March, 1968 (*Friday*), 18 *Phalgun*, 1889 *S.E.*

Oral Answers to Questions	437
Short Notice Questions and Answers	469
Written Answers to Questions	472
Business of the House	472
Calling attention to matters of urgent public importance ;	
re Rehabilitation of released Emergency Commissioner Officers in the Statement Government services	473
re Deaths of two girijans and the injuries sustained by one girijan during police firing on 4-3-1968 in Elwipet, Srikakulam district ..	476
re Taking a way of bulls at Parkal taluk by Revenue Officials without issuing attachment notices .	482
re Destruction of about 300 huts belonging to fishermen of Dummulupeta of Kakinada Municipality to fire accident	484
Government Bill	
The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968. (Introduced)	486

PAGES

Annual Financial Statement (Budget) for the year 1968-69

Voting of Demands for Grants

Demand No XXIV—Industries (including handlooms) Rs 1,88,65,800

Demand No. XLVI—Capital Outlay on Industrial and Economic Development including Andhra Pradesh State Road Transport Corporation Rs. 8,29,71,000 487

Demand No XIV—Commerce and Export Promotion Department, Weights and Measures, etc, Rs 98,19,400 (Passed) .. 487

Motion re Sending relevant proceedings of the Assembly in regard to Clause 18 of the Andhra Pradesh Land Revenue Enhancement Act, 1967 (Adopted) 530

Annual Financial Statement (Budget) for the year 1968-69 Voting of Demands for Grants

Demand No XXIII—Corporation Rs 2,14,21,000 (Discussion not concluded) . . 530

GENERAL INDEX

A.

	PAGES
ACHUTA REDDY, SRI K	
Annual Financial Statement (Budget) for 1968-69	
Voting of Demands for Grants	
Demand No XIII Police Rs 10,43,97,500	
Demand No XII Jails Rs 95,25,000	40–42
AHMED HUSSAIN, SRI	
Q re Grants to Newspapers and News Agencies	5–6
Raw material for Narayanaguda and Kamareddy Distilleries	336
ANJINA REDDY, SRI K.	
Q Extension of Electricity to Villages in Hindupur taluk	359–360
Annual Financial Statement (Budget) for 1968-69	
Voting of Demands for Grants	
Demand No XXIII-Co-operative–Rs 2,14,21,000	530–580
Demand No IV-Industries—Rs. 1,38,65,800.	
Demand No XLV–Capital Outlay on Industrial and Economic Development including Andhra Pradesh State Road Transport Corporation Rs 8,29,71,000	
Demand No IV Commerce and Export Promotion Department, Weights and Measures etc, Rs 98,10,400	189–299 396–435 487–530
Demand No XIII Police Rs 10,43,97,500	40–98
Demand No. XII Jails Rs 95,25,000	161–183
APPALA NAIDU, SRI S R.A.S	
Q re Damage to anicut at Pendurthi on Meghadrigedda Reservoir on Meghadrigedda	455 454,455
Bills (Government)—	
The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968	486–487

BHAGAVANTHA RAO, SRI A

Calling attention to a matter of urgent public importance

re Alleged false depiction of facts in the Film entitled ' Sati Arundhati ' .. . 385–394

BOOTHARAJA RAO, SRI M —

Calling attention to a matter of urgent public importance

re Alleged false depiction of facts in the films entitled ' Sati Arundhati ' . 385–394

BRAHMANANDA REDDY, SRI K

Annual Financial Statement (Budget) for 1968-69.

Voting of Demands for Grants—

Demand No XXIV—Industries

Demand No XLVI Capital Outlay on Industrial and Economic Development including Andhra Pradesh State Road Transport Corporation

Demand No XXV Commerce and Export Promotion Department, Weights and Measures, etc 509–526

Demand No XIII Police 53–55

Demand No XII Jails 167–178

BUSINESS OF THE HOUSE 383, 384, 472, 473

Calling attention to a matter of urgent public importance

re Alleged False Depiction of facts in the films entitled 'Sati Arundhati' 385–894

Death of Tota Kotiah in Kanchikacherla village, Krishna district 34–35

